

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 233 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, నవంబర్, 26, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


అదానీ వ్యవహారంపై రాజ్యసభలో గందరగోళం..

## చర్చకు పట్టుపట్టిన విపక్షాలు..



**న్యూఢిల్లీ,నవంబర్,25:** పార్లమెంట్సమావేశాలు గందరగోళానికి దారి తీశాయి. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారంపై రాజ్యసభలో ఎంపీ మల్లికార్జున ఖర్గే ప్రస్తావించారు. అదానీ అవినీతి అంశంపై చర్చించాలని ఆయన పట్టుపట్టారు. దీంతో రాజ్యసభలో గందరగోళ పరిసితులు ఏర్పడ్డాయి. అదానీ అవినీతి అంశం దేశాన్ని ప్రభావితం చేస్తోందని ఖర్గే అన్నారు. అదానీకి ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుగా నిలుస్తున్నారని ఖర్గేఆరోపించారు. దీంతో అదానీపై అంశంపై విపక్షాలు సైతం చర్చకు పట్టుపట్టాయి. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలో విపక్ష పార్టీల నేతలు నినాదాలు చేశారు. దీంతో రాజ్యసభ సమావేశాలను ఛైర్మన్ ఎల్లుండికి వాయిదా వేశారు. మరోవైపులోక్సభ సమావేశాలను సైతం స్పీకర్ఎల్లుండికి వాయిదా వేశారు. కాగా, డిసెంబర్ 20వతేదీ వరకూ పార్లమెంట్ శీతాకాల సమావే శాలు జరగనున్నాయి. భారతీయ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ అమెరికాలో రూ. 21 బిలియన్లకు పైగా లంచం, మోసానికి ప్లాన్ చేసినట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా(యూఎస్) డిపార్ట్ మెంట్ఆఫ్జస్టిస్ గౌతమ్అదానీ,ఆయన మేన ల్లుడుసాగర్ అదానీ, మరో ఏడుగురు సీనియ ర్బిజినెస్ఎగ్జిక్యూటివ్లపై ఛార్జ్ షీట్ దాఖలుచేసింది. అధికారులకురూ. 21 బిలియన్లకు పైగాలంచం ఇస్తానని అదానీ వాగ్దానం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

అదానీ డబ్బు తెలంగాణకు వద్దు..

# వంద కోట్ల విరాళం రిజెక్ట్

- నిరాకరిస్తూ లేఖ పంపామన్న రేవంత్
- స్కిల్ వర్సిటీకి ఎన్నో ప్రైవేటు సంస్థలు సాయం చేస్తున్నాయి
- కేసులు మాఫీ, పైరవీల కోసం ఢిల్లీకి వెళ్లడం లేదు
- స్పీకర్ ఓం బిర్లా కూతరు పెళ్లికి వెళ్తున్నాం...



**హైదరాబాద్,నవంబర్,25,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేయనున్నస్కిల్స్యూనివర్సిటీకీ అదానీ సంస్థలు సీసీఎస్ కింద ఇచ్చిన 100 కోట్ల విరాళం తీసుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈమేరకు అదానీ సంస్థలకు లేఖ రాసినట్టు చెప్పారు. జూబ్లిహిల్స్లోని సీఎం నివాసంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. స్కిల్ వర్సిటీకి అన్ని సంస్థలు విరాళాలు ఇచ్చాయని, అలాగే అదానీ సంస్థ కూడా ఇచ్చిందని రేవంత్ చెప్పారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందని, ఇది అవాస్తవమని సీఎం రేవంత్ రెడ్డిఅన్నారు. చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు.
అదానీ అంశంపై దేశవ్యాప్తంగా దుమారం రేగు తోందన్నారు. అయితే అదానీ వ్యవహారంతో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. తాముకేసులు మాఫీ,పైర వీల కోసంఢిల్లీకివెళ్లడం లేదని చెప్పారు. కాగా, స్పీకర్ఓం బిర్లాకూతురుపెళ్లికి ఢిల్లీవెళ్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలోనే అదానీకి అనేక ప్రాజెక్టులు కట్టబెట్టారని విమర్శలు చేశారు. తాను ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతానని,కేసుల మాఫీకోసం కాళ్లు పట్టుకోవ డానికి వెళ్లడం లేదని సీఎం రేవంత్ అన్నారు. తమఢిల్లీ పర్యటనపైకొందరు అవాకులు, చివాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కేంద్రం వద్ద ఎన్నో ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని గుర్తు చేశారు.
కేంద్రమంత్రులను, ప్రధాని మోదీని కలవడానికి వెళుతున్నామని చెప్పారు. లోక్సభ స్పీకర్ కుమార్తె పెళ్లికార్యక్రమంలోపాల్గొనడానికి వెళుతున్నట్టు చెప్పారు. పెట్టుబడులపై బీఆర్ఎస్ విధానం ప్రకటించాలన్నారు. అదానీకి వంగివంగినమస్కారాలుపెట్టింది మాజీ సీఎం కేసీఆర్ కాదాఅని ప్రశ్నించారు.

అడిగిన ప్రశ్నలకు మాత్రమే

## సమాధానం చెప్పాలి

- కాళేశ్వరం కమిషన్ చైర్మన్ అసహనం



**హైదరాబాద్,నవంబర్,25,తెలంగాణ పత్రిక :** కాళేశ్వరం కమిషన్ విచారణ మళ్లీ ప్రారంభం అయింది. డిజైన్ మార్పులు, నిర్మాణంలో ప్రత్యక్ష సాక్షులైన ఇంజినీర్లతో పాటు.. పలువురు ఐఏఎస్లను కమిషన్ విచారించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమం లోనే విచారణలో భాగంగా ఇవాళ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద పనిచేసిన పలువురు డీఈలు, ఏఈలు కమిషన్ ఎదుట హాజరయ్యారు. నిర్మాణం, పనుల వివరాలపై కమిషన్ ఆరా తీసింది. మేడిగడ్డ బ్లాక్ -7 తో పాటు 3 బ్యారేజీలవర్క్ ప్లేస్ మెంట్ల రిజిస్టర్లను కమిషన్ స్వాధీనం చేసుకుంది. ఫీల్డ్లో జరిగిన పనులకు సంబంధించి రిజిస్టర్లలో ఇంజినీర్ల సంతకాలను కమిషన్ తీసుకుంది. కుంగిన పిల్లర్లకు సంబంధించిన బ్లాక్ -7 రిజిస్టర్లపై సంతకాలు తీసుకుంది. కాళేశ్వరం ప్రాజె క్టు నిర్మాణంలో క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు మిస్ అయినట్లు కమిషన్ గుర్తించింది. తొలిడ్యామేజీ 2020లోనే జరిగినట్లు గుర్తించి లేఖలు రాసినట్లు కమిషన్కు ఇంజినీర్లు చెప్పారు.ముందే అనుకొన వచ్చి.. అసందర్భంగా సమా ధానాలు చెప్పొద్దని కమిషన్ తెలిపింది.

ఈ పార్లమెంట్ సమావేశాలు

## ఎంతో కీలకం..



సమావేశాల్లో భాగంగా నిర్మాణాత్మక చర్చలు జరగాలి: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,నవంబర్ 25:** శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెం ట్లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మో దీ కోరారు. "ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగుపె డుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించు కుందాం" అని మోదీ మీడియాతో మాట్లాడారు.

ప్రజలు అధికారమిచ్చింది

## అల్లర్లు సృష్టించేందుకేనా..?

సంభాల్ జరిగిన హింసాత్మక ఘటనపై రాహుల్



**లఖ్నవూ,నవంబర్ 25:** ఉత్తరప్రదేశ్లోని సంభాల్లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే నిర్వహిస్తుండగా హింస చెలరేగింది. ఈ ఘర్షణలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై లోక్సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. అధికారంలో ఉన్న భాజపాపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సుప్రీంకోర్టు జోక్యం చేసు కోవాలి.. "సంభాల్లో జరిగిన హింసాత్మక ఘటనపై విచారణ వ్యక్తం చేస్తున్నా. భాజపా ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రజలు అధికారం ఇచ్చింది చీలికలు సృష్టించడానికేనా..? దేశ ప్రయోజనాలను మరిచి.. మతాలు, వర్గాల మధ్య ఆ పార్టీ చిచ్చుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి చూపడం ఆందోళనకరం. దయచేసి ఈవిషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొన్నారు. "అన్నిపార్టీల సలహాలు తీసుకోకుండా పాలనా యంత్రాంగం చర్యలు తీసుకుం టోంది. ఇది ప్రస్తుత పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. ప్రజల మరణాలకు దారితీసింది.

దర్శకుడు రాంగోపాల్వర్మ

## అరెస్ట్కు రంగం సిద్ధం



**హైదరాబాద్,నవంబర్,25,తెలంగాణ పత్రిక :** వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్వర్మ (ఆర్జీవీ) అరెస్ట్కు రంగం సిద్ధమైంది. హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని ఆయన ఇంటికి ఏపీలోని ఒంగోలు పోలీసులు చేరుకున్నారు. ఇవాళ ఒంగోలు రూరల్ పీఎస్లో విచారణకు ఆర్జీవీ వెళ్లాల్సి ఉంది. ఆయన హాజరుకాకపోవడంతో అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా సామాజిక మాధ్యమం వేదికగా రాంగోపాల్ వర్మ పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రజల కోసం

## పనిచేయని సీఎం

- లగచర్లకు సీఎం వెళ్లి ఉంటే ఉరికించి కొట్టేవారు..
- మహబూబాబాద్ ధర్నాలో కేటీఆర్



**మహబూబాబాద్,నవంబర్ ,25,తెలంగాణ పత్రిక :** లగచర్లలోఉండే బీసీ,ఎస్సీ,ఎస్టీ రైతులు ఈ ము ఖ్యమంత్రిమీద తిరగబడ్డారని బిఆర్ఎస్ వర్కిం ంగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. వారి భూము లను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9నెలలపాటుధర్నా చేసి నిరసన తెలిపారని అ న్నారు. 9నెలలుగా సొంత నియోజకవర్గం లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ము ఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు.. గిరిజన,దళిత,పేద రైతులకు మద్దతుగా మహ బూబాబాద్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవా రం నాడు నిర్వ హించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..ఈముఖ్యమంత్రికి ఎక్కే విమానం దిగే విమానంఅన్న ట్లుగా 28సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవం త్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నా రని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డిపోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవా రని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీలాంటి వ్యక్తినేనల్ల చట్టాలనుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు.

## ఏడాదిలోనే.. ఎంతో అభివృద్ధి చేశాం..



- ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం...
- హుస్నాబాద్ను అన్ని రంగాల్లో ముందుంచుతా
- ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు
- 2024 హుస్నాబాద్ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్


2లో..






# ఏడాదిలోనే.. ఎంతో అభివృద్ధి చేశాం..









మొదటి పేజీ తరువాయి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైసింగ్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సాంస్కృతిక కార్యక్రమాలను సోమవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 80 మంది కళాకారులతో అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది క్రితం రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందనీ.. హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా, మంత్రిగా అయ్యాననీ గుర్తు చేశారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికి ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందనీ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే ఇంత అభివృద్ధి జరిగిందనీ.. వచ్చే 4 సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో ముందించుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. తనని గెలిపించిన ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ప్రజలు ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు.

మీ ఎమ్మెల్యేగా,మంత్రిగా ప్రజల పక్షాన అండగా ఉంటున్నానని హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతానని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుందని.. ఇంటికి వచ్చి గతంలో ఇచ్చినగ్యారంటీ కార్డ్స్, హామీలు అన్ని అమలు చేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని.. రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు పడుతున్నాయని తెలిపారు.

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ పూర్తిఅయ్యిందనీ, రూ.2 లక్షల పైనఉన్న వారి రుణమాఫీ కూడాఅవుతుందని తెలిపారు. గత 10 ఏళ్లలో గురుకుల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, తమ ప్రభుత్వంలో 40 శాతం డైట్-కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు.

కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు కడతమన్నారు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని బీఆర్ఎస్ పాలనను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో ఇప్పుడు కాలువల నిర్మాణం కోసం రూ.430 కోట్లు కేటాయించి భూసేకరణ చేయటం జరుగుతుందని తెలిపారు.

**హుస్నాబాద్ ను అభివృద్ధి చేస్తా...**

హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలోనేహుస్నాబాద్ పట్టణంలో 150పడకల ఆసుపత్రికి శంఖు స్థాపన జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నుండి కరీంనగర్ హుస్నాబాద్ జనగాం వెళ్ళే రోడ్ల విస్తరణ జరుగుతుందని ,ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికిసెట్విన్ కేంద్రాన్ని తెచ్చామని గుర్తు చేశారు.

టామ్ కాం కంపెనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తమన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500 కే గ్యాస్,10లక్షల ఆరోగ్య శ్రీ, అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందనీ అందరూ సమాచారం ఇవ్వాలని మంత్రి కోరారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ తెలంగాణ పోరాటస్పూర్తి, త్యాగాలు, మన భాష, మనసంస్కృతి తెలంగాణ పండగలు చాటి చెప్పే విధంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి నీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 3 లక్షల 25 వేల కుటుంబాలకు 3 లక్షల 15 వేల కుటుంబాలు సర్వే పూర్తి అయ్యిందన్నారు

**ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు...**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సాంస్కృతిక కార్యక్రమంలో కళాకారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నాటికల రూపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలు సంక్షేమము, అభివృద్ధి చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హుస్నాబాద్ లో జరిగింది. సభకు హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో కళాబృందాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. వంతడ్పుల నాగరాజుబృందంహుస్నాబాద్‌లో చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు గత 11నెలలుగా రాష్ట్రంలో నిరుద్యోగులకు 50వేల ఉద్యోగాల భర్తీ, గద్దర్ కు జ్ఞాపకార్థంగా గద్దర్ అవార్డ్స్, రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు జరుగుతుందని, సన్న ధాన్యానికిరూ.500 బోనస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే గ్యాస్,10లక్షల ఆరోగ్యశ్రీ, యువ వికాసం తదితర పథకాలను పాటల రూపంలో వివరించారు.

# హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**- హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం..**

**-ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్..**



**హుజూరాబాద్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)**హుజూరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గూడూరి రాజేశ్వరి స్వామి రెడ్డి, వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రకాశ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జి వొడితల ప్రణవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు.

**- నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన హుజూరాబాద్ మార్కెట్ కమిటీ కి శుభాకాంక్షలు..**

ప్రతిదీ రాజకీయంగా ఆలోచిస్తే ప్రజాస్వామ్యం మనుగడకే ప్రమాదం ఉంటుంది..చరిత్ర లో రైతుల గురించి ఏమైనా నిర్ణయం తీసుకున్నారంటే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఇపుడు కూడా కాంగ్రెస్



ప్రభుత్వమే..మొన్నటి వరకు పంట అంత కాళేశ్వరం వల్లే అన్నారు..కాళేశ్వరం లేకున్నా ఎల్లంపల్లి నుండి పొదుపుగా నీరు వాడుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా రాని పంట ఇపుడు వచ్చింది. ప్రకృతి సహకరించింది..రైతుల ధాన్య తీసుకొని రైస్ మిల్లర్లు 20 వేల కోట్లు ప్రభుత్వ సొమ్ము వారి దగ్గర ఉంది..20 వేల కోట్లు బకాయిలు చెల్లించాలని చెప్పాం..జీరో బ్యాలెన్స్ ఉన్న వారు రైస్ మిల్లర్ల దగ్గరకు ధాన్యం పోతుంది..డీఫాల్టర్ లు ఉన్నారు.. ఇంకా ఎవరైనా ఉంటే ప్రభుత్వం తో మాట్లాడి బకాయిలు చెల్లించాలి..కల్లల వద్దకు వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు..సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం..రాష్ట్రంలో ఎవరికైనా రాకపోతే చెప్పండి.గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ కావడానికి ఎన్ని దఫాలు పట్టింది..మాట మీద నిలబడి 2 లక్షల రైతుల రుణమాఫీ చేశాం..ఎవరికైనా రుణమాఫీ కాకపోతే వ్యవసాయ అధికారుల కుటుంబ నిర్ధారణ జరుగుతుందిప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది..వీలైనంత తొందరలో వారికి 2 లక్షల లోపు ఉన్న వారి రుణమాఫీ పూర్తవుతుంది..2 లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..పైన ఉన్న డబ్బులు చెల్లించాలని వెంటనే 2 లక్షలు మీ ఖాతాలో జమ చేస్తామని మీ గ్రామాల్లో చెప్పండి.రైతు భరోసా కూడా ఇస్తాం..మంత్రి వర్గ సబ్ కమిటీ జిల్లాల్లో పర్యటనలు చేసింది..ప్రజల అభిప్రాయాలు సేకరించింది..ప్రభుత్వం రైతు భరోసా పై ఒక నిర్ణయం తీసుకుంది..త్వరలోనే రైతు భరోసా కూడా ఇస్తాం.టీఆర్ఎస్ ను బి ఆర్ ఎస్ గా మార్చి మహారాష్ట్ర కి వందల కార్లలో పోయి కనీసం పోటీ కూడా చేయకపోతిరి..కాంగ్రెస్ ఓడిపోయింది అంటున్నారు..కాంగ్రెస్ ఓడిపోయింది అని సంతుషమా.మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ గెలిచింది అని సంతోష పడుతున్నారా...? కాంగ్రెస్ ఓడిందని సంతోష పడుతున్నారా...? బి ఆర్ ఎస్ నేతలు స్పష్టం చేయాలి.డిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాగ వ్యవహరిస్తున్నారు..పార్లమెంటు ఎన్నికల్లో వారికి అండగా అందుకే ఒక్క సీటు కూడా సాధించలేకపోయారు..ఇప్పటి వరకు ఆర్టీసీ లో 110 కోట్ల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు..3720 కోట్ల విలువైన ప్రయాణం చేశారు..10 లక్షల ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం..ఎవరికైనా రాకపోతే అధికారులకు పిర్యాదు చేయండి..నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశాం.. నీరు పేదలకు మొదటి దశలో వస్తాయి..10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవు..త్వరలోనే రేషన్ కార్డులు వస్తాయి.కుల గణన సర్వే జరుగుతుంది..దేశంలోనే పెద్ద మార్పుకు స్వీకారం చేయబోతుంది..రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరేంతో వారికంత న్యాయం జరుగుతుంది.దేశానికి కుల గణన సర్వే దిక్సూచిగా మారుతుంది.ఇంకా ఎవరైనా సర్వే లో సమాచారం ఇవ్వకపోతే ఇవ్వండి.ప్రజా పాలన లో మంత్రులు ఎమ్మెల్యేలను ప్రజలు స్వేచ్ఛగా కలవగలుగుతున్నారు..ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చూస్తే గల్లా ఖాళీ ఉంది..ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి..11 నెలల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం..10 ఏళ్లలో బీజేపీ అమలు చేసిన హామీలు గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఏం



చేసిందో చూడండి..రేవంత్ రెడ్డి ప్రభుత్వం విప్ ఆధి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి శ్రీనివాస్ ,మేడిపల్లి సత్యం తో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి కి సిఎం తో శంఖు స్థాపన చేసుకున్నాం అని అన్నారు.ముంపు ప్రాంతాల కోసం అనేక ఉద్యమాలు చేశాం..అత్తారిల్లు ముంపు ప్రాంతాలను న్యాయం చేస్తామని మరిచారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంపు ప్రాంతాల వారికి 4960 ఇళ్లు మంజూరు చేశారు..వేములవాడ ఆలయానికి నిత్యాన్నదాన సత్రం కోసం 35.25 కోట్లు మంజూరు చేసుకున్నాం..అన్నదానం చేయాలనుకునే వారు సహకరించండి..అవాస్తవాలు ప్రచారం చేయవద్దు..రైతులకు ఎక్కడైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి..రైతు బిడ్డను రైతులకు సంబందించి అన్ని రకాల అవగాహన ఉన్నాయి..మీ సమస్య పరిష్కారం చేస్తం ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాకు తెలవకుండానే కరెంట్ పోతుండే .. కరెంట్ సమస్య అని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేశారు..కావాలనే చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటే కరెంట్ సెట్ ఐపోయింది..కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డవారికి న్యాయం జరుగుతుంది.పని చేసిన వారికి గుర్తింపు వస్తుంది..

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):-** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలంలోని చెరువు ఎఫ్ టి సి, బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన జూల రాజన్న తాను ధరణి పోర్టల్ లో చేసుకున్న దరఖాస్తును త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ ఇందారం ఓపెన్ కాస్టులో ముంపునకు గురైన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మల్లేశం తమ గ్రామానికి మిషన్ భగీరథ నీటి కొరకు పైప్ లైన్లు, నల్ల కనెక్షన్లు ఇచ్చారని, నీటిని అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం గుల్లాపహాడ్ గ్రామానికి చెందిన కుంరం విజయలక్ష్మి తాను 2018లో ముత్యంపల్లి అంగన్వాడి కేంద్రం-1 కొరకు జరిగిన నియామకాలలో ఎంపిక అయ్యానని, ఈ విషయమై విచారణ జరిపి తనకు నియామక పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మొహమ్మద్ యూసఫ్ హుస్సేన్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మినీ డిస్నీల్యాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఆదిల్ పేట్ గ్రామానికి చెందిన గురుండ్ల గంగుబాయి తాను పత్తి పంటను సాగు చేయగా ఆన్ లైన్ లో వరి పంట అని నమోదు కావడంతో తాను పత్తిని విక్రయించలేకపోతున్నానని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం





వెంచపల్లి గ్రామానికి చెందిన వేల్పుల లింగక్క తనకు గ్రామ శివారులో భూమి ఉందని తనకు పంట రుణం, రైతుబంధు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలో గర్మిళ్ల ప్రాంతానికి చెందిన బైరి భానుమతి తనకు గల భూమికి సంబంధించి నూతన పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు పట్టణంలోని వీధి కుమ్మరి బొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసా బేగం ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా తమ ఇల్లు మొత్తం కూలిపోయి ఇంటిలోని విలువైన సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయిందని, తమకు నష్టపరిహారంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం క్రింద ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళ కోలాటం నేర్చుకోవడం అభినందనీయం

**- మహిళా కళాకారులకు కోలాట సామాగ్రి అందజేసిన డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్**



**తెలంగాణ పత్రిక సూర్యాపేట పత్రిక నవంబర్ 25 :** గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న కోలాట కళలు మహిళలు నేర్చుకోవడం అభినందనీయమని డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని బక్క హేమ్లా తండా గ్రామపంచాయతీ ఆవాసం మాన్సింగ్ తండా కు చెందిన మహిళలకు తన సొంత ఖర్చులతో కోలాట కళ ను నేర్పించారు. శ్రీ ఆంజనేయ సొసైటి సభ్యులతో కలసి మహిళలకు కోలాట సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న కళలను నేటితరం నేర్చుకుని భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోజంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమై సాయంత్రం గ్రామంలో కోలాటం నృత్యాలు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. గ్రామాల్లో జరిగే పండుగలకు కోలాట నృత్యాతోనే కోలా హలో సంతరించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు పి బాలు, కార్యదర్శి పి నాగు, సభ్యులు దామోదర్ నాయక్, బల్సింగ్, నరేష్, నాగు, శ్రీకాంత్, జలెందర్, రమేష్, మోహన్, కోలాట బృందం సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

## || సంపాదకీయం ||

## పశ్చిమాసియాను యుద్ధంలోకి లాగుతున్న ఇజ్రాయిల్

ఇజ్రాయిల్ ఘర్షణను పెంచుతూ పోయి, పశ్చిమాసియాను ఒక విస్తృత యుద్ధంలోకి లాగుతోంది. ఇజ్రాయిల్ ఒక సంవత్సర కాలంగా, గాజాలో మానవ హననాన్ని సాగిస్తోంది. లెబనాన్ లోకి ఇజ్రాయిల్ ప్రవేశించిన తరువాత, ఇరాన్‌పై మిస్సైల్ దాడికి తెగబడింది. తరువాత ఈ యుద్ధం ఇంకేమాత్రమూ గాజాకు పరిమితమై లేదు. ఇరాన్ అణు స్థావరాలపై దాడి చేస్తామని ఇజ్రాయిల్ బెదిరిస్తున్నదంటే, అమెరికా ఇస్తున్న పూర్తి మద్దతుతోనే. ఇప్పుడీ యుద్ధం ఒక నూతన దశలోకి ప్రవేశించింది. యెమెన్, సిరియా, ఇరాక్‌లు ఈ విస్తృతమైన యుద్ధంలోకి లాగబడ్డాయి. దీని ప్రభావం, ఆ ప్రాంతాన్ని దాటి ప్రపంచమంతటా పడుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ జంటగా యుద్ధాన్ని పెంచుతూ తగ్గిస్తూ, చెలగాటమాడుతున్నాయి. కానీ ఒక విషయం మరచిపోకూడదు. మొదటి ప్రపంచ యుద్ధం రావాలని, ఆనాడు ఏ పెద్ద దేశమూ అనుకోలేదు. తాము ఒక మెట్టు ఎక్కి బెదిరిస్తే, మిగిలిన వాళ్ళు ఒక మెట్టు దిగుతారని అనుకున్నారు. అమెరికన్ తాత్వికుడు జార్జ్ శాంతాయన చెప్పినట్టు 'గతాన్ని మరిచిపోయిన వాళ్ళు, మళ్లీ ఆ గతాన్ని పునరావృతం కానిస్తారు.' అయితే ఈసారి మాత్రం ఏ యుద్ధమైనా అణ్వాయుధాలతోనే ముగుస్తుంది. ఇరాన్‌లో ఉన్న న్యూక్లియర్ వ్యవస్థలను, ఇజ్రాయిల్ నాశనం చేయటానికి అమెరికా సహకరిస్తే, ప్రపంచ యుద్ధం ప్రారంభమైనట్టు అనుకోవాల్సి వస్తుంది. రష్యా, చైనాలు పశ్చిమాసియాలో మరో నయా వలసను అంగీకరించడం కష్టం కాబట్టి, ఈ పరిస్థితి తప్పదు. ఇజ్రాయిల్ దాడి గాజాలోని, పౌర సదుపాయ వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేసింది. 42,000 మందిని చంపింది. భవనాలను కూల్చింది. 19 లక్షల ప్రజలను–అంటే పది మందిలో తొమ్మిది మందిని–నిర్వాసితులను చేసింది. పాలస్తీనా గతకాలపు విధ్వంసం (నక్బా) సందర్భంగా, శరణార్థులుగా వచ్చిన వాళ్లే గాజాలో ఎక్కువ. గాజా ప్రజలపై ఆ యుద్ధం కొనసాగుతూనే ఉంది. అయితే ఆ యుద్ధం లెబనాన్ లోకి ప్రవేశించిన తర్వాత, ఇరాన్ లాగబడ్డ తర్వాత, గాజాపై దృష్టి కొంచెం తగ్గింది. యుద్ధం ఒక విస్తృత దృశ్యం. దాన్ని అర్థం చేసుకునే ముందు, కొన్ని అంశాలను మనం గుర్తుపెట్టుకోవాలి. సిరియాలో ఉండే ఇరాన్ ఎంబసీపై బాంబులు వేసి, ముఖ్యులైన మిలటరీ, దౌత్య ప్రముఖులను చంపింది. సిరియాపై దాడి చేసిందీ ఇజ్రాయిలే. ఓస్లో ఒప్పందం పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా వాగ్దానం చేస్తే, దాన్ని తుంగలో తొక్కి, అత్యధిక భాగాన్ని ఆక్రమించిందీ ఇజ్రాయిలే. అయితే గాజా యుద్ధాన్ని, ఇజ్రాయిల్ ఎందుకని లెబనాన్ లోకి విస్తరించింది? పేజర్, వాకీటాకీ పేలుళ్లు, హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రుల్లా హత్య, లెబనాన్ దురాక్రమణ–ఇవేవీ తెలివైన సైనిక చర్యలుగా అనిపించవు. గాజా అనే చిన్న ముక్కలో ఉన్న, హమాస్‌ను మట్టుబెట్టాలనే సైనిక లక్ష్యాన్ని కూడా, ఒక సంవత్సరం అయినా, ఇజ్రాయిల్ సాధించలేకపోయింది. అమెరికా, నాటోలకున్న వ్యూహాత్మక లక్ష్యాలతో, ఇజ్రాయిల్‌కు వున్న మరో రెండు లక్ష్యాలను అనుసంధానించి చూస్తే తప్ప, ఇజ్రాయిల్ చర్యలు అర్థం కావు. పశ్చిమాసియాపై అమెరికా నియంత్రణ బలహీనపడటం (పాశ్చాత్య దేశాలు, అట్లాంటిక్ దేశాలు దీన్నే మధ్య ప్రాచ్యం అంటారు), ఇరాన్ బలపడటం, ఇరాక్ దురాక్రమణ తర్వాత అక్కడి ప్రజల నుండి దూరం కావడం, సిరియా పాలకుల్ని తొలగించ లేకపోవడం–ఇవన్నీ అమెరికా దృష్టిలో వైఫల్యాలు. అవసరమైతే సైన్యాన్ని ఉపయోగించి అయినా, పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా ప్రయోజనాలను కాపాడాలనే కార్టర్ సిద్ధాంతానికి ముప్పు ఏర్పడినట్లు అమెరికా భావిస్తున్నది. గల్ఫ్ చమురును అమెరికా తన సొంత చమురు నిల్వల వ్యూహాత్మక పొడిగింపుగా భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. అలాగే ఇజ్రాయిల్‌ను కూడా, తమకు మిలిటరీ పొడిగింపుగా అమెరికా, నాటో, పాశ్చాత్య దేశాలు భావిస్తున్నాయి. అందుకే ఇజ్రాయిల్‌కు ఈ దేశాలన్నీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నాయి. ఇరాన్‌తో శత్రుత్వం కొనసాగుతూ వస్తుందన్నా, ఇరాక్, సిరియా, లిబియా దేశాల ప్రభుత్వాలను కూల్చాలనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నా దానికి కారణం ఇవే. హమాస్ రాజకీయ విభాగపు అధినేత ఇస్మాయిల్ హనియే హత్యతో, గాజాలో జరుగుతున్న యుద్ధం, ఇరాన్‌కు లెబనాన్‌కూ విస్తరించింది. హనియే ఖతార్‌లో ఉండేవాడు. కానీ ఇరాన్ కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొనడానికి, టెహ్రాన్ వచ్చి హత్యకు గురయ్యాడు. దానికి ప్రతిగా ఇజ్రాయిల్‌పై పరిమిత మిస్సైల్ దాడి చేసినా, ఇరాన్ ఆ సమాచారం అమెరికాకు, దాని మిత్రదేశాలకు ముందే ఇచ్చింది. అయితే, నస్రుల్లా హత్యకు ప్రతీకారంగా ఇరాన్ జరిపిన దాడి చాలా తీవ్రమైనది. మూడు స్థాయిలలో ఉన్న ఇజ్రాయిల్ రక్షణ ఛత్రాన్ని (మిస్సైల్ దాడిని తట్టుకోగలిగిన ఛత్రం) అది ఛేదించగలిగింది. 'మిలిటరీ వాచ్' పత్రిక కథనం ప్రకారం, ఇజ్రాయిల్ విమాన స్థావరాలలో ఉండే వాయుసేనకు (ఎఫ్ 35, ఎఫ్ 15) తీవ్రమైన నష్టమే జరిగింది. టెల్‌అవీవ్‌లో ఉండే ఇజ్రాయిల్ వేగు సంస్థ మొసాద్ కేంద్ర కార్యాలయం నేల మట్టమైందని కూడా ఆ వెబ్‌సైట్ ప్రకటించింది. ఈ కథనం వాస్తవమైతే, ఇజ్రాయిల్ గొప్పలు చెప్పుకొనే మూడంచెల రక్షణ వ్యవస్థ డొల్లతనం వెల్లడవుతున్నది. ప్రపంచమంతా ఒక పద్ధతి ప్రకారమే నడవాలని ప్రకటించుకునే, ఈ పాశ్చాత్య దేశాల, నాయకులు–ముఖ్యంగా మాజీ వలసాధిపత్య దేశాలు–ఇరాన్ అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘించిందని, దాని పర్యవసానాలు తప్పవని రంకెలు వేస్తున్నాయి. ఇజ్రాయిల్ నస్రుల్లాను హత్య చేసినప్పుడు, పేజర్లు వాకీటాకీలు పేల్చి హిజ్బుల్లా సభ్యుల, పౌరుల ప్రాణాలు తీసినప్పుడు, ఆమోద ప్రాయంగా వీరే తలలాడించారు. అటువంటి రహస్య పేలుడు పనిముట్లను వాడటాన్ని అంతర్జాతీయ చట్టాలు నిషేధించాయి. లెబనాన్‌లో జరిగిన ఈ పేలుళ్లను, ఒక విధమైన టెర్రరిజం అని ఒక మాజీ సిఐఏ డైరెక్టర్ లియో పానెట్టా అన్నాడు. సప్లై చెయిన్ల ద్వారా ఉగ్రవాద చర్యలు జరిగితే, ఇక తర్వాత తరువాత ఏం జరుగుతుందో? అని ప్రజలు భయభ్రాంతులవుతారని ఆయన అన్నాడు. హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ (మధ్య ప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా) లామాఫఖీ వ్యాఖ్యానిస్తూ" మానవ హక్కుల చట్టాలు, సంప్రదాయాలూ బూబీ ట్రాప్స్ వాడకాన్ని నిషేధిస్తున్నాయి. ఎందుకంటే, లెబనాన్‌లో లాగా, అవి అమాయకులైన పౌరుల ప్రాణాలకు ముప్పు తెస్తాయి కాబట్టి" అన్నాడు. బీరుట్‌లో బహుళ అంతస్తుల భవనాన్ని, అమెరికాలో తయారైన బాంబులు, ఎయిర్ క్రాఫ్టల సహాయంతో కూల్చి, నస్రుల్లాను, ఇతర పౌరులను చంపారు. నస్రుల్లా ఎన్నికలలో పాల్గొంటున్న ఒక రాజకీయ పక్ష నాయకుడని, వైద్యశాలలు, విద్యాలయాలు లాంటి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని తెలిసిందే. కానీ దీనిపై అమెరికా నోరు విప్పడం లేదు. అమెరికాలో తయారైన ఎఫ్ 15 విమానాలు మోసుకొచ్చిన 2 వేల పౌండ్ల బాంబులు, 80 వేల కేజీల పేలుడు పదార్థాలతో భూగర్భ బంకర్లను, భవనాలను పేల్చివేశారు. స్వేచ్ఛా ప్రపంచపు నాయకుడిగా చెప్పుకునే అమెరికా దీనికి ఏ విధంగా ప్రతిస్పందించింది? ఇజ్రాయిల్‌ను అభినందించడం ద్వారా. ఇక అమెరికన్ మీడియా, అధికార ప్రతినిధులూ ఒకవైపు అమెరికా అధ్యక్షుడి ఆమోద ప్రకటనలతో, తమ ఆమోదాన్ని కలిపి ప్రసారం చేస్తున్నారు.

# మండల స్థాయి సమస్యలు మండలాల్లోనే పరిష్కారం అవ్వాలి...

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 25):** అధికారులు శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలి... కలెక్టర్, ప్రజావాణి కి హాజరయ్యే సందర్భంగా సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలి.. కలెక్టర్,తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి పాల్గొన్న జిల్లా కలెక్టర్,మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు, మండలాల్లోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లాడ మండలానికి సంబంధించి కలెక్టరేట్ కు గత ప్రజావాణి లో 19 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 10 దరఖాస్తులు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవని తెలిపారు. దరఖాస్తుల గురించి కలెక్టర్, ఇంచార్జ్ తహసీల్దార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో సర్వే ప్రక్రియ పురోగతి పై ఆరా తీశారు. సర్వే తుది దశలో ఉన్నట్లు, డాటా నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. డాటా నమోదు నాణ్యత తో చేయాలని, సంబంధిత ఎన్యుమరేటర్లను డాటా నమోదులో భాగస్వామ్యం చేయసలని ఆయన అన్నారు. నెలాఖరుకు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరా, ఇతర సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా శుద్ధీకరణ, నీటి ట్యా%శీ%కులకు మెష్ షెడ్యూల్ ప్రకారం తనిఖీలు చేయాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన చేయాలని, పరిశుభ్రత, సౌకర్యాల పరిశీలన చేయాలని కలెక్టర్ అన్నారు. అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని అన్నారు. స్టోర్స్ లో సరుకుల భద్రత, నాణ్యత పై తనిఖీలు చేయాలన్నారు. చలికాలం వంట చేసేప్పుడు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని, తాజా కూరగాయలు, తాజా భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి, సరిపోను ఉన్నది, వాటి పరిస్థితి తనిఖీ చేయాలన్నారు. సమాచారం లేకుండా గైర్హాజరు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. మిడ్ డే మీల్స్, హాస్టళ్ల కు సరఫరా బియ్యం నాణ్యత తనిఖీ చేయాలని, నాణ్యతా లోపాలు ఉంటే తిరస్కరించేలా సంబంధిత అధికారులకు అవగాహన చేయాలన్నారు. కోడిగ్రుడ్ల సైజు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతాపరంగా లేని గ్రుడ్లను తిరస్కరించాలని ఆయన తెలిపారు. మండలంలో పశు సంపద, వ్యాక్సినేషన్, చికిత్సల విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాల దిగుబడి పెరిగేలా



రైతులకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో గ్రౌండ్ చేసిన యూనిట్లు, వాటి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటుచేసుకోవాలని ఆయన అన్నారు. ఒక శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలని, బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఇంచార్జ్ తహసీల్దార్ వనజ, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర

**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 25:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రం, అనంతారం, పెద్దలింగాపూర్ గ్రామాల్లో లో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణి%శీ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శీ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, , పూదూరు సంజీవ్,



అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):** మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్‌లో ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంక్ 50వ శాఖను జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంక్ శాఖ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి చేయూత అందించాలని, 2000 సంవత్సరంలో స్థాపించబడిన గాయత్రి బ్యాంకు మల్టీస్టేట్ బ్యాంక్‌గా 2939.45 కోట్ల రూపాయల వ్యాపారాన్ని సాధించి 50 శాఖలతో ముందుకు సాగుతుందని, ఆర్థిక క్రమశిక్షణతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ 24 సంవత్సరాల కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 శాఖలతో, 7 లక్షల 39 వేల మంది వినియోగదారులను కలిగి ఉండి అన్ని విధాలుగా అభివృద్ధిని సాధించిందని అన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎఇపిఎస్, యుపిఐ, ఎటిఎమ్ సేవలు, ఆర్‌టిజిఎస్ వంటి సాంకేతిక సేవలతో పాటుగా నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు అవసరమైన ఫోటో, జిరాక్స్‌లను బ్యాంకు యందే ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. సామాన్య, మధ్య తరగతి, వర్తక, వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమే బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యమని, అధునాతన డిజిటల్ సేవలను అందిస్తున్నామని, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాదభీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బింగి తిరుపతి, బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 25):** ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ లులి ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కూచిపూడి సన తన ఇల్లు వరదల్లో కొట్టుకొని పోయిందని, తన పేరు సెకండ్ లిస్టులో సీరియల్ నెంబర్ 81 లో ఉన్నదని, తనకు ఇంతవరకు ఎటువంటి సహాయం రాలేదని, తనకు సాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయి గూడెంకు చెందిన కట్ల రమాదేవి తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ కాన్పు జరిగిందని, బాబుకు బర్త్ సర్టిఫికెట్ జారీ చేయడం లేదని, దీని గురించి చాలా రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నామని బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారి, ఖమ్మంకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వేంనూరు మండలం కొత్త చౌడవరం గ్రామానికి చెందిన జి.శ్రీను తనకు దివ్యాంగుల



కోటాలో చిన్న ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన కొర్లపాటి ధనమ్మ తనకు ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేర చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల యోగా ఇన్ స్ట్రక్టర్ గా కస్తూరి శ్రీలేఖ నియామకం





**కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 25.** కోరుట్ల యోగ ఇన్ స్ట్రక్టర్ గా పట్టణానికి చెందిన కస్తూరి శ్రీలేఖ ను నియమించినట్లు ఆయుష్ విభాగం అధికారులు వినిత, రెహ్మాద్ అలీ, శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలేఖ కు అపాయింట్ మెంట్ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఐలాపూర్ ఆయుష్ ఆరోగ్య కేంద్రంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఐలాపూర్ పరిసర ప్రాంత ప్రజలు ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోగలరని కోరారు. యోగ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు ఐలాపూర్ ఆయుష్ విభాగం ఆరోగ్య కేంద్రంలో సంప్రదించవచ్చని సూచించారు.

# కాంగ్రెసు కండువా కప్పుకున్న మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు

గంగాధర టౌన్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలంలోని మధురానగర్ మాజీ సర్పంచ్ వేముల లావణ్య అంజి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడెం మల్లారెడ్డి, గంగాధర వేణు, తూము రవి లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు . వారికి ఎమ్మెల్యే సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారుని, నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తమని అన్నారు. అలాగే నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్



వేముల భాస్కర్, జాగిరపు శ్రీనివాసరెడ్డి, అట్లా శేఖర్ రెడ్డి,తోట సంధ్య, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్, నాయకులు దాతు అంజి, పెంచాల చందు, పెరుక గవాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి 95 ఫిర్యాదులు



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 25** సమీకృత నిజామాబాద్ జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గొడ్డలి బలమైనదే కానీ దానితో వెంట్రుకలను కత్తిరించలేము





తెలంగాణ పత్రిక నవంబర్ 25 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో :బ్లేడు పదునైనదే కాని దానితో చెట్లను నరకలేము అందరిలోనూ సామర్థ్యం ఉంటుంది కానీ ఒకేరకమైన సామర్థ్యం ఉండదు అందరం బాగుండాలి అందులో మీరు మీ కుటుంబసభ్యులు అందరు బాగుండాలి. మనిషి జీవితం చూడడానికి బాగనే కనిపిస్తుంది మనతో పాటు తోడుగా చాలా మంది ఉన్నట్లు అనిపిస్తుంది కానీ నిజానికి అక్కడ నీ రెక్కలు అడినంత కాలమే నీ తోడైనా మనతో ఉండేది.

జర్నలిజం ద్వారా ఒక్కరిలో నువ్వు తెచ్చే మార్పు ప్రపంచం ప్రగతి వైపు దూత వెబ్ సిరీస్ లో ఒక సిన్సియర్ జర్నలిస్ట్ స్పీచ్,అవినీతి రాజకీయ నాయకులను, మరియు వాళ్ల బినామీలను అవినీతి ప్రభుత్వ అధికారులను వాళ్ల బినామీలను ఏరిపారేసే నిజమైన నిఖార్సయిన నిష్పక్షపాత నీతి నిజాయితీ గల చదువుకున్న మేధావులు యువయువతి యువకులు వాలంటరీగా దేశం కోసం సామాన్య ప్రజల కోసం, ఈ వేదిక నుండి సీసీ కెమెరా వలె సైనికుడు వలె దమ్ము ధైర్యం గల అవినీతిపరులను వేటాడే మూడో నేత్రం లా పనిచేసే జర్నలిజం వాలంటరీగా భావిత రాల భవిష్యత్తు కోసం ముందుకు రావాలి, ఉప్పలపు లింగం రాజ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో

# అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



సిద్దిపేట, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 9800 మందికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల ద్వారా ఆర్థిక సహాయం అందించామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో 104 మంది లబ్దిదా రులకు రూ.25 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజారోగ్యం నిర్వీర్యం అయ్యిందని వాపోయారు. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనే మాట ప్రజల్లో మళ్ళీ మొదలయిందని చెప్పారు. రాష్ట్రం రాక ముందటి పరిస్థితులను ప్రభుత్వ ఆసుపత్రిల్లో చూడాల్సి వస్తోంద న్నారు.ప్రభుత్వ ఆసుపత్రిల్లో మందులు, కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు ఇవ్వడం బంద్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాన్ని నిర్వీర్యం చేస్తున్నదని వాపోయారు. సిద్దిపేట ఆసుపత్రికి రూ.24 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేస్తే దాన్ని రద్దు చేసి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారని ఆరోపించారు. సిద్దిపేట ప్రజల ప్రాణాల కాపాడటంలో తాను మంజూరు చేసిన వసతులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కోసం మంజూరు చేసిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులు అర్ధంతరంగా ఆపారని చెప్పారు. క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం మంజూరు చేసిన కీమోథెరపీ, రేడియో థెరపీ అనుమతులు రద్దు చేశారని విమర్శించారు. రెండువందల కోట్ల రూపాయల రహదారి పనులను రద్దు చేసి మంత్రి సీతక్క ములుగుకు తరలించారని ఆరోపించారు. సిద్దిపేట నియోజకవర్గానికి మంజూరు అయిన నిధులను రద్దు చేస్తున్నారని వాపోయారు.వెటర్నరీ కళాశాల రద్దు చేశారని చెప్పారు. కెసిఆర్, తాను సిద్దిపేట జిల్లాకు గోదావరి జలాలు, రైలు సౌకర్యం వంటివి ఏర్పాటు చేసి సిద్దిపేటను అగ్రగామిగా నిలుపామని తెలిపారు. గోదావరి జలాలతో సిద్దిపేటలో కరువు లేకుండా చేసినట్లు చెప్పారు. అన్ని రంగాల్లో సిద్దిపేట అభివృద్ధి చెందిందని తెలిపారు. సిద్దిపేట అభివృద్ధిని కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సిద్దిపేట అభివృద్ధికి మోకాళ్ళు అడ్డు పెట్టడమే కాంగ్రెస్ పార్టీ నైజమని అని ఎద్దేవా చేశారు. ఆనాడు ప్రతిపక్షం లో ఉన్నపుడు కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని చూసి, కండ్లలో నిప్పులు పోసుకున్నారని, నేడు నిధుల మంజూరును అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులకు రెట్టింపు పనులు చేసి, ప్రజల ప్రేమ పొందాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్నా.. రద్దు చేసిన పనులు మంజూరు చేయకున్నా.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు అన్నారు. అసెంబ్లీలో నిలదీస్తా, అవసరం అయితే కోర్టుకు వెళ్తామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం, ప్రజల కోసం ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమేనని ప్రకటించారు.

# సర్వే చేయించుకొని వారికి మరో అవకాశం

## మండల పరిషత్ అధికారి రవిచంద్రకుమార్ రెడ్డి పిలుపు

తెలంగాణ పత్రిక, నవంబర్ 25,రంగారెడ్డి జిల్లా:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ఇప్పటివరకు మండల ప్రజలం దరూ సహకరించారని,ఇప్పటివరకు 97 శాతం పూర్తయిందని ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు.సమగ్ర సర్వేకు సబంధించిన వివరాల గురించి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ,,, మండలంలో సమగ్ర సర్వేకు ప్రజలు బాగా సహకరించారని, ఇప్పటివరకు 13572 కుటుం బాలను గుర్తించామని,మొత్తంగా 90 శాతం పూర్తయిందని వెల్లడించారు.ఇంకా మిగిలిన కుటుంబాలకు మరో అవకాశం ఇచ్చామని, 26 వరకు మరి అవకాశం ఉందని,సర్వేలో అందరూ పాల్గొని పూర్తి చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గాను, ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది, కావున ఈ రెండు రోజుల్లో మిగిలిన కుటుంబాలు సర్వే చేయించుకోవాలని సూచించారు.అలాగే ఇండ్లకు తాళం వేసి ఉన్నవారు, వేరే గ్రామాలకు వెళ్ళిన వారు వెంటనే సమాచారం తెలుసుకొని సర్వే పూర్తి చేయించుకోవాలని కోరారు.సర్వే విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే ఎన్యుమరేటర్ మీ గురువాయులకు రాకపోయినా, సర్వేలో ఏవైనా



సందేహాలు ఉంటే,,9160 3893 09, 812520 9849.హెల్ప్ లైన్ నెంబర్లు సంప్రదించగలరని మండల స్టాటిస్టికల్ అధికారి,మరియు పంచాయతీ అభివృద్ధి అధికారి రవిచంద్రకుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు...

# కుటుంబ నియంత్రణ అవగాహన కార్యక్రమం



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 25:రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. డాక్టర్ రజిత, డాక్టర్ అంజలి వ్యా సక్టమి అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవం21. 11.2024 నుండి24.12.2024 వరకు కుటుంబ నియంత్రణ గురించి భార్యాభర్తలు మాట్లాడుకోవడం ఈరోజు నుండే ప్రారంభించండి అనే నినాదంతో కుటుంబ నియంత్రణ అవగాహన కల్పించనైనది. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో శాశ్వత పద్ధతిలో పురుషులకు కోత కుట్టులేని వ్యాసక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్, సులువైనది, సురక్షితమైనదిగా, భర్తగా మీ బాధ్యత. కేవలం ఐదు నిమిషాల్లో ఈ ఆపరేషన్ చేయబడుతుంది. అపోహలు వీడండి ఈ ఆపరేషన్ వలన మగవారికి శరీర పట్టుత్వానికి గాని దాంపత్య జీవితానికి గాని ఏలాంటి ఆటంకం రాదు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వేములవాడ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సూపర్నెంట్ డాక్టర్ పెంచలయ్య డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ రజిత, డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డాక్టర్ రాజగోపాల్ రావు , ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ రేణుక , డాక్టర్ కృష్ణవేణి డాక్టర్ గీతాంజలి, డాక్టర్ స్రవంతి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ వేణుమాధవ్ డెమో రాజకుమార్, బాలయ్య, సంజీవ ,ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# వర్మీ కంపోస్ట్ తయారీ విధానం

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 25 తంగళ్ళపల్లి మండలం రాళ్ల పేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన రాళ్లపేట గ్రామంలో సోమవారం రోజున నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు వర్మి కంపోస్ట్ తయారీ విధానం వర్మీ వాష్ తయారీ మరియు దానిని ఎలా కాపాడుకోవాలో పంటపై దాని ఉపయోగం మొదలగు విషయాల గురించి రాళ్లపేట రైతులకు వివరించారు. అనంతరం రైతులకు వర్మి వాష్ బాటిల్స్ ను అందించారు విద్యార్థులకు మట్టి పరీక్ష చేయు విధానం దానికోసం రైతుల పొలాల్లో మట్టిని ఎలా సేకరించాలి అనేది రైతులకు నేరుగా పద్ధతి ప్రదర్శన ద్వారా తెలియజేశారు తర్వాత గ్రామంలో రైతుల పొలాల నుండి మట్టిని మట్టి పరీక్ష చేసేందుకు సేకరించారు.ఈ కార్యక్రమంలో నాలుగవ సంవత్సరం చదివే అగ్రికల్చరల్ ఎక్సపెరియోన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రాంలోని మట్టి విభాగం మరియు వెర్మికంపోస్ట్ యూనిట్ విద్యార్థులు, విద్యార్థినిలు అలాగే కళాశాలలోని



సహా ఆచార్యులు మరియు దత్తత గ్రామ కమిటీ సభ్యులు డాక్టర్ సతీష్, డాక్టర్ మాధవి, డాక్టర్ సంపత్, రాళ్లపేట మాజీ సర్పంచ్ పరుశరాము, రైతులు దశరథ్, హనుమంతు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (నవంబర్ 25) వైరా మండలం పరిధిలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమ దిశగా నడుస్తుంది ఈనాడు రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే క్వింటాకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తోంది రైతు ఎప్పుడు కన్నీరు పెట్టకూడదని ఆలోచించి ఆనాడు రాహుల్ గాంధీఏదైతే హామీ ఇచ్చారు ఆ హామీని తూచ తప్పకుండా ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గఉపమ ఁఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క నాయకత్వంలో రైతు పక్షాన పనిచేస్తు న్నామని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాను అదేవిధంగా ఈరోజు ఎన్నడూ లేని విధంగా ఒక్క వైరా నియోజకవర్గంలోనే ఇప్పటికి 7 నుంచి 8 సార్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది అదేవిధంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి వారి ప్రయాణాన్ని సుఖవంతం చేయడమే కాకుండా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా రవాణా వ్యవస్థ ఉండదని ఇంకో విషయం ఏంటంటే ఈనాడు రైతులు కరెంటు బిల్లు కట్టకుండా మోటర్లు రన్ చేసుకుంటున్నారు దానికి కావలసిన కరెంటుని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అదేవిధంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ని అందించి అదే విధంగా 500 రూపాయల గ్యాస్ సిలిండర్లు కూడా సబ్సిడీలో అందించడం జరుగుతుంది.. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని ఈ సభ ముఖంగా తెలియజేసుకుంటూ ఈ



కార్యక్రమానికి విచ్చేసిన లబ్ధిదారులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్న... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, దొడ్డ పుల్లయ్య, యడ్లపల్లి వీరయ్య చౌదరి, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, మల్లు రామకృష్ణ,మట్టూరి కృష్ణారావు, పొట్టపల్లి శ్రీను, మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, చింతనిప్పు మాధవరావు, కట్ల సంతోష్, జవ్వాజి నాగరాజు, మట్టూరి నాగేశ్వరరావు, శీలం నాగిరెడ్డి, సేలం సురేందర్ రెడ్డి, గాంధీ, తోటకూర నాగేశ్వరరావు, నర్వనేని గోపాలరావు,సత్తెనపల్లి నరసింహారావు, అధికారులు వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి ఏడి కరుణ శ్రీ, ఏవో మంజు ఖాన్, తదితరులు పాల్గొన్నారు..

# మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు, రిమాండ్ కి తరలింపు

## సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 25 మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేసి వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... తేదీ 10 -11- 2024 రోజున తంగళ్ళపల్లి మండలం మండేపల్లి కెసిఆర్ నగర్ చెందిన మహ్మద్ సిరాజ్ తండ్రి అఫ్జల్, 45 సంవత్సరాలు అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో తన ఆటోలో గొల్లపల్లిలోని దర్గాకు వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి తన అత్తగారి ఇల్లు అయిన చంద్రంపేటకు వెల్లుతుండగా అదే రోజు సాయంత్రం 5.30 గంటలకు కొత్తచెరువు వద్ద ఆటోలో ఏదో శబ్దం వస్తుందని ఆటోను రోడ్డు పక్కన ఆపి చెక్ చేస్తుండగా సిరిసిల్ల నుండి వేములవాడ వైపు కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఉంటున్న రాజస్తాన్ చెందిన కైలాష్ రామ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఆటో పక్కన నిలబడి ఉన్న సిరాజు ని ఢీకొట్టగా సిరాజ్ కు త్రివగాయలు కాగా తేదీ 18-11-2024 రోజున కరీంనగర్ లోని ఆస్పత్రిలో ఉదయం చనిపోగా సిరాజ్ భార్యా అఫ్రిన్ ఫిర్దోజ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందిని సి.ఐ తెలిపారు.ఎవరైనా మద్యం తాగి వాహనాలను నడిపి ఇతరుల మరణాలకు కారణమైనట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బడతాయి కావున ఎవ్వరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని డిఎస్పీ తెలిపారు.

# దుమాలలో ఘనంగా మందిర ప్రతిష్ట

# కోలాటం మధ్య బిషప్‌కు ఘన స్వాగతం

## - క్రైస్తవులు నీతి మార్గంలో నడవాలి- బిషప్ రూబెన్ మార్క్

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 25:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో దక్షన్ ఇండియా సంఘము కరీంనగర్ అధ్యక్ష మండలం, సిరిసిల్ల పాస్టరెట్ పరిధిలోని సెయింట్ థామస్ చర్చ్ ప్రారంభోత్సవం గ్రామంలో అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ బిషప్ కే రూబెన్ మార్క్, ప్రిస్కిల్లా పరిమళ రూబెన్ హాజరయ్యారు. మందిర ప్రతిష్టకు బిషప్ రావడంతో గ్రామ ప్రజలు కోలాటం మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిషప్ రూబేన్ మార్కు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ లేని విధంగా దుమాల గ్రామంలో అతి పెద్ద మందిరాన్ని నిర్మించుకోవడం గర్వకారణమని ఈ మందిరాన్ని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరుపుతూ ఏసుక్రీస్తు చేసిన బోధనలు, మార్గాన్ని ప్రతి ఒక్కరికి చాటి చెప్పే విధంగా ఉండాలని బిషప్ రూబెన్ మార్క్ క్రైస్తవులకు సూచించారు. గతంలో ఈ చర్చ్ బడి - గుడిగా ఉండేదని ఈ గుడిలోనే చాలామంది విద్యాబుద్ధులు నేర్చుకున్నారని అలాంటి స్థలంలో ప్రార్థన మందిరం దాతల సహకారంతో నిర్మించుకోవడం ప్రజలందరికీ ఆశీర్వాదకరమని అలాంటి మందిరాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో మందిరానికి వచ్చి ప్రార్థనలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలువురు సిఎస్ఐ పాస్టర్లు, దుమాల పాస్టర్ మణిరత్నం తో పాటు సంఘ పెద్దలు బైరి రత్న కుమారి, గుంటి సూర్యరావు, రామిండ్ల భూషణం, రామిండ్ల జార్జ్, రామిండ్ల దేవదానం, ప్రసాద్, సుమారు 1000 మంది క్రైస్తవులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,




# ప్రభుత్వ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

## - ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక): జిల్లా వ్యాప్తంగా వున్న ప్రభుత్వ గురుకుల, కెజిబివి, సంక్షేమ హస్టళ్ళ, ఎస్ యం హెచ్ తదితర హస్టళ్ళలో సమస్యలను పరిష్కరించాలని సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో రెవెన్యూ అడిషినల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీతదితర పేద వర్గాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్న హాస్టళ్లలో సమస్యలు తిష్టవేసయన్నారు.హాస్టళ్లలో, విద్యాలయాలలో కనీస సదుపాయాలు కరువై నరకయాతన పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపొవడంతో టీచర్లు, వార్డెన్లు, ప్రవెట్ కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యాంగా మారడంతో పిల్లలు తమ సమస్యల పరిష్కారానికి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితికి నెట్టబడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. .వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్, పాముకాటుకు గురవుతున్న పిల్లలు వరస సంఘటనలు చూస్తే అర్థమవుతుందన్నారు.కిటికిలకు దొమతెరలు లేక, బాత్ రూంలకు డోర్లు సరిగ్గా లేక, ప్రహరి గొడలు లేక పందులు, కుక్కలు, పాములు స్వైర విహారం చేస్తున్న పరిస్థితి గజ్వేల్ ఎస్టీ హస్టల్



లో నెలకొందన్నారు.ఇకనైన ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్షను విడనాడి ప్రభుత్వ హస్టళ్ళలో వసతులను మెరుగుపరిచి నాణ్యమైన విద్యాబోధన చెయాలన్నారు. ఇక అహరంలో నాణ్యత కరువైందని.. పురుగుల అన్నం, కుళ్ళిపొయిన కూరగాయాలు ఆహర పదార్థాలను అందజెస్తున్నట్లు వరస సంఘటనలు చూస్తుంటే రుజువైనదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కొరారు.

# మైనర్ బాలికను వేధించిన(పోక్సో) కేసులో ఆరుగురు నిందితులకు ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1000/-రూపాయల జరిమానా

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 25:మైనర్ బాలికను వేధించిన (పోక్సో) కేసులో ఆరుగురు నిందితులకు ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1000/-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల జిల్లా జడ్జి ( ఇన్చార్జి పోక్సో కోర్టు) ఎన్. ప్రేమలత గారు సోమావారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.వివరాల మేరకు 2018 సంవత్సరం ఏప్రిల్ 12 వ తేదీన వేములవాడకి చెందిన బాలికను ఆమె ఇంటి దగ్గరలో వుండే దొమ్మటి ఆనంద్, గొల్లపల్లి శశి, పబ్బ రాజేష్, గౌరవెని నాగరాజు, సయ్యద్ సోహెల్, బొమ్మడి గణేష్ లు తనను లైంగిక%శీ%గా వేధిస్తున్నారని వేములవాడ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా, అప్పటి పట్టణ సి.ఐవెంకటస్వామి ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పి.పి.పెంట శ్రీనివాస్ వాదించగా, %జమీ% ఎస్.ఐ రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్లు నరేందర్, మహేందర్ లు కోర్టులో 8 మంది సాక్షులను ప్రవేశపెట్టాగా, కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిరిసిల్ల జిల్లా జడ్జి ( ఇన్చార్జి పోక్సో కోర్టు) ఎన్. ప్రేమలత ఆరుగురు నిందుతులకు ఒక సంవత్సరం జైలు శిక్ష,ఒక్కక్కరికి 1000/- రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారుఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులలో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ పెంట శ్రీనివాస్,,ఎస్.ఐ రవీంద్రనాయుడు, కోర్ట్ కానిస్టేబుల్ లు నరేందర్, మహేందర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## విత్తనం క్రయవిక్రయాల్లో జాగ్రత్త లు అవసరం

**-మండల వ్యవసాయశాఖ అధికారి షాహిక్ మున్నా**



పెబ్బేరు నవంబర్25 ( తెలంగాణ పత్రిక):విత్తనం.. క్రయవిక్రయాల్లో జాగ్రత్త అవసరమని మండల వ్యవసాయశాఖ అధికారి షాహిక్ మున్నా విత్తనాలు అమ్మే డీలర్లకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఉన్న మన గ్రోమోర్ సెంటర్, మల్లికార్జున పర్టిలైజర్స్, మహేష్ ట్రేడర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్ నందిని ట్రేడర్స్ తదితర విత్తన విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయశాఖ అధికారి షాహిక్ మున్నా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు బుక్కులను, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్ వాటి లెక్కలను గమనించారు. ఈ సందర్భంగా విత్తనాలు అమ్మే డీలర్లకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. చలి ఉన్నందున రైతులకు రెండు రోజుల విత్తనము ఎండిన తర్వాత విత్తనం నాన పెట్టవలెనని రైతులకు ముందు జాగ్రత్తలు అని చెప్పి విత్తనములను ఇవ్వవలసిందిగా తెలిపారు.

## మాల మహానాడు మండల అధ్యక్షుడిగా జి మోహన్



తెలంగాణ పత్రిక నవంబర్ 25రాయికోడ్ మండల కేంద్రంలో సోమవారం మండల మాల మహానాడు కమిటీని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్, జహీరా బాద్ డివిజన్ యువజన అధ్యక్షులు దిలీప్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన కు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులుగా జి మోహన్, ఉపాధ్యక్షులుగా నాగేష్, అనిల్, విట్టల్, కె నగేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా దుర్గా రామ్ ఎన్నికయ్యారు. ఉప కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారిగా సంగమేశ్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా సుల్తాయ, నర్సింలు ఎన్నికయ్యారు. సలహాదారులుగా విట్టల్, శ్యామ్, మారుతి, శ్రీనివాస్, చంద్రయ్య, రవి, మోహన్, దశరథ్ ,చరన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాజా మాజీ సర్పంచులు కృష్ణ, బీ శంకర్ , బీ ప్రవీణ్ కుమార్ మాజీ ఎంపిటిసిలు అంబేద్కర్ సంఘాల నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీకాంతమ్మకు నివాళు లర్పించిన జర్నలిస్టులు



నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి): నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరబోయిన శ్రీనివాస్ తల్లి మేదరబోయిన లక్ష్మీకాంత గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన తోటి జర్నలిస్టులు లక్ష్మీకాంత మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తమ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఆకారపు మోహన్, కోశాధికారి జెల్ల నరేష్, కమిటీ సభ్యులు జునూరి నరేష్, సుమంత్, నాగరాజు, శ్రీకాంత్, ఏకాంబరం తదితరులు నివాళులర్పించారు.

## ఫోన్ ప్యాలెస్ ను ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)హబ్సిగూడ డివిజన్ లో వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లో బాబా ఖలీం పిలుపు మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఫోన్ ప్యాలెస్ నీ ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జాంగిర్ , సురేష్, బబ్బి, బాబులు, నరేష్, శాండ్ పాషా మరి కాలనీవాసులు పాల్గొన్నారు.



## చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ( విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన) ని ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక): చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయి ర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటదని ఇట్లాంటి సైన్స్ ఫెయిర్ల ద్వారా పిల్లలు సొంతంగా ఆలోచించే అవకాశం కలుగుతుందని తెలుపుతూ మునుముందు విద్యార్థులు సైంటిస్టులుగా ఎదిగే అవకాశం ఉంటుందని కొనియాడారు ఎన్జీవో అగస్త్య వారు పిల్లలకి ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయుటకు తోడ్పడిన వారిని కార్పొరేటర్ గీత ప్రవీణ్ వారిని ఎంతో అభినందించారు కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అంజిరెడ్డి మరియు వారి ఉపాధ్యాయులు, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మాస శేఖర్, మహమ్మద్ , చే



ర్యాల శ్రీనివాస్, అశోక్ చారి ,ఎండీ షఫీ,శ్యామ్, ఎన్జీవో అగస్త్య మెంబర్స్ వికాస్, మొదలగు వారు పాల్గొన్నారు

# 2025అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన ఐ.సి.ఏ గ్లోబల్ సహకార సమ్మేళనం

### - వివరాలు వెల్లడించిన రెండు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్..



చిగురుమామిడి,నవంబర్25 (తెలంగాణ పత్రిక):దేశ రాజధాని న్యూఢిల్లీలో భారత మండపంలో ఘనంగా జరిగిన గ్లోబల్ సహకార సమ్మేళనంను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించినట్లు రెండు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి దేశంలో సహకార రంగ విస్తరణకి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు,అనేక సంస్కరణల ద్వారా సహకార వ్యవస్థ ఆర్థిక బలోపేతం కానున్నదని చెప్పారు.సహకారం ద్వారా సమృద్ధి అనే నినాదంలో భాగముగా డిజిటల్ బ్యాంకింగ్, డిపాజిట్ ఇన్సూరెన్స్ వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు,కంప్యూటరీకరణ ద్వారా సహకార వ్యవస్థలో పారదర్శకత వస్తుందని,2లక్షల గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘముల ఏర్పాటు కి కృషి చేస్తున్నామని అన్నారు. వ్యవస్థ నిర్వహణలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా నిర్ణయాలు ఉంటాయాని అన్నారు.సహకార వ్యవస్థ భారత దేశంలో అన్ని రంగాలకు విస్తరించి ఉన్నదని,అదే విధంగా స్టార్టప్స్ ఏర్పాటు ద్వారా విన్నుతమైన వ్యాపార విధానములకు అవకాశలు మెరుగుపడతాయ నన్నారు.దీనికి సంభందించిన చర్చలు జరగాలని ప్రధాన మంత్రి అభిప్రాయం వ్యక్తం చేసినట్టు చెప్పారు.ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రకటన, భారత ప్రభుత్వం తరపున స్టాంప్ ని విడుదల చేసారన్నారు.ఈ సమ్మేళనంలో కేంద్ర హొమ్,సహకార మంత్రి అమిత్ షా, భూటాన్ ప్రధాన మంత్రి, ఫిజి డిప్యూ టీ ప్రధాన మంత్రి,100దేశాల ప్రతినిధులు పాల్గొనట్లు రెండు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మందమర్రి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):- ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిస్టర్లు, ఆహార సామాగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని, వంట చేసే సమయంలో వంట చేసే వారు చేతికి, తలకు క్లౌస్లు ధరించాలని, భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు. వార్షిక పరీక్షల లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు బయట నుండి ఆహారం తీసుకురాకుండా పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆర్ఓ ప్లాంట్ ద్వారా శుద్ధమైన నీటిని అందించాలని తెలిపారు. అనంతరం తహాశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు, ధరణి పోర్టల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివిధ భూ సమస్యలపై ధరణి పోర్టల్లో వచ్చిన దరఖాస్తులను రికార్డులను సరి చూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధృవపత్రాల కొరకు మీ-సేవ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా నిబంధనలకు లోబడి జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బొక్కలగుట్టలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల సౌకార్యర్థం కనీస సౌకర్యాలు కల్పించాలని, నిబంధనల ప్రకారం తేమ శాతం, తాలు, మట్టిగడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశిల్దార్ సతీష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.. మంత్రి శ్రీధర్ బాబుకు వినతి..

జగిత్యాల జిల్లా నవంబర్ 25(తెలంగాణ ప్రతిక):మెట్‌పల్లి పట్టణంలోని ముస్లిం మైనారిటీ కి సంబంధించిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అద్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కోరారు. హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. మెట్‌పల్లి పట్టణంలోని పేద ముస్లిం మైనారిటి షాదిఖానా 2005 కాంగ్రెస్ హయంలో మంజూరు అయినది కానీ ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదని సగం పని జరిగి అసంపూర్ణంగా ఉన్నదని కాంట్రాక్టర్ కు బిల్లు రాకపోవ డంతో నిర్మాణ పనులు జరగడం లేవని ఉర్దూ మీడియం హైస్కూల్ నిర్మాణం మధ్యలో నిలిచి పోయిందని ఉర్దూ మీడియం కు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉండడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడని. పెండింగ్ బిల్లులను మంజూరు చేసి ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధికి సహకరించాలనివినతిపత్రంలో కోరినట్లు పాషా తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన రాకేష్, గిరి, మహబూబ్, కాంగ్రెస్ పార్టీ కత్తర్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ వారి వేధింపులు బైకు నిప్పంటించిన యువకుడు



వెల్దుర్తి నవంబర్ 25 తెలంగాణ పత్రిక: ప్రైవేట్ ఫైనాన్స్ లో తీసుకున్న ద్విచక్ర వాహనం ఈఎంఐ కోసం ఫైనాన్స్ ప్రతి నిధులు ఇంటికి రావడంతో మనోవేదనకు గురైన యువకుడు తన బైక్కు నిప్పంటించి దగ్ధం చేసిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేటలో జరిగింది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన ఓ యువకుడు ప్రైవేట్ ఫైనాన్స్లో ఈఎంఐ పద్ధతిలో బైక్ కొనుగోలు చేశాడు. ఈఎంఐలు మొత్తం చెల్లించగా, ఇంకా ఐదు నుంచి ఆరు వేల బకాయి ఉంది. ఈ బకాయి కోసం ఫైనాన్స్ ప్రతినిధులు శనివారం ఇంటికి రాగా, మనోవేదనకు గురైన యువకుడు వారి ముందే బైక్కు నిప్పంటించడం తో అది పూర్తిగా కాలిపోయింది. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా, ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## తాళం పగల గొట్టి ఇంట్లో దొంగతనం

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 25: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంనికి చెందిన రాయవేని సురేందర్, తండ్రి శ్రీరాములు, వయసు 36 సంవత్సరాలు కులం ముదిరాజ్ అను అతను పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వడం జరిగింది తేదీ 24/11/2024/రోజున తన తల్లి నెల దినకర్మ ఉండడం వల్ల బొప్పాపూర్ లోని తన ఇంటికి తాళం వేసి ఉదయం 11 గంటలకు రాజన్నపేట గ్రామానికి వెళ్లడం జరిగింది ఆ తర్వాత అక్కడ తన తల్లి దినకర్మ ముగించుకొని 25/11/2024/రోజు 10 గంటలకు తిరిగి బొప్పాపూర్ గ్రామంలోని తన ఇంటికి వచ్చేసరికి ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉండడంతో లోపలికి వెళ్ళి చూసేసరికి తన కూతుర్ల కాళ్ల పట్టగొలుసులు వెండివి మరియు తన అత్తమ్మ ఆయన అంబటి లక్ష్మి,వి కలిపి ఇంట్లో మొత్తం 15 తులాల వెండి పట్టగొలుసులు బీరువాలో దాచిన నగదు సుమారు 80000 రూపాయలు దొంగలించినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రమాకాంత్, తెలపడం జరిగింది.

## సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సతీష్ కుమార్



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 25-11-2024తెలంగాణ సాస్కృతిక సారథి నూతన చైర్ పర్సన్ గా నియమితులైన గుమ్మడి వెన్నెల (గద్దర్ కూతురు) సోమవారం హైదరాబాద్ లోని సాంస్కృతిక సారథి భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన ఉద్యమ కళాకారుడు మల్యాల సతీష్ కుమార్ కార్యక్రమానికి వెళ్లి చైర్ పర్సన్ వెన్నెల కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగం, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న కళాకారులు ఆనాడు ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన నిరుద్యోగ, నిరు పేద కళాకారులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా వారిని ప్రభుత్వం ఆదుకొని వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, అందుకు నూతన చైర్ పర్సన్ కూడా కృషి చేయాలని కోరారు. అలాగే త్వరలో మళ్లీ జగిత్యాల జిల్లాకు చెందిన కలాకారులతో చైర్ పర్సన్ ను కలుస్తామని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## హలో బహుజన చలో రాజక్కపేట అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

దుబ్బాక ప్రతినిధి,నవంబర్25(తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 26న ఆవిష్కరణ జరుగుతుందని అంబేద్కర్ విగ్రహదాత,రాజక్కపేట మాజీ సర్పంచ్ బిట్ల వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పోలీస్ కమిషనర్ అనురాధ, అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీఎస్టీ బీసీ సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విసిలెన్స్ కమిటీ మెంబర్ గుర్రాల శ్రీనివాస్,కంజుమర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కుంభాల రవి పాల్గొన్నారు.

# దోమల నివారణకు తక్షణ చర్యలు

## - నల్ల చెరువులో రూ.85 లక్షలతో పనులు
## - గుర్రపు డెక్క తొలగింపు, డ్రోన్‌తో ద్రావణాల పిచికారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ నల్ల చెరువులో దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు పలు రకాల పనులను చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్ లోని నల్ల చెరువులో రూ. 85 లక్షలతో చేపట్టిన పనులను సోమవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. నల్ల చెరువులో గుర్రపు డెక్క సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీంతో దోమల సమస్య పెరిగిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి గుర్రపు డెక్కను తొలగించే పనులను చేపట్టామన్నారు. ఇదే కాకుండా దోమల నివారణకు డ్రోన్ తో పలు రకాల ద్రావణాలను పిచికారి చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో మందముల పరమేశ్వర్ రెడ్డి ,రఘుపతి రెడ్డి ,బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ,ఆకారపు అరుణ్,తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, కంచమిది శ్రీనివాస్, భూత్కూర్ రాజు,పీరంబీ,అలుగుల అనీల్ కుమార్, అల్వాలా



భాస్కర్, అన్వార్ పాషా,నాగూర్ బాషా, నాగారం వెంకటేష్, బాకారం అరుణ్, రఘు గుప్తా, ఫకీర్, బాకారం మల్లికార్జున్, మండల నాగరాజు, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, కన్నమైన నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సాంస్కృతిక సారధి చైర్పర్సన్ డా. వెన్నెలకు అభినందనలు
## సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



దుబ్బాక ప్రతినిధి,నవంబర్25(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్పర్సన్‌గా ప్రజా యుద్ధ నౌక గద్దర్ కూతురు డాక్టర్ జి. వి వెన్నెల నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ వెన్నెల నివాసంలో కలిసి ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి శుభ అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారుడిగా జీవితాంతం ప్రజల కోసమే పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరుస్తూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జనం కోసమే జీవించిన ప్రజా యుద్ధనౌక గద్దరన్న కూతురు డాక్టర్ జి. వి వెన్నెల కు సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ పదవి ఇవ్వడం ద్వారా యావత్ తెలంగాణ కళాకారులందరికి దక్కిన గుర్తింపుగా పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప కళాకారుడు గద్దర్. ఆయన కూతురుకి ఈ పదవి దక్కడం గర్వకారణం అన్నారు. కలలకు పుట్టినిల్లు తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను యావత్ ప్రపంచానికి తెలియజేసేదే కళాకారులు. అలాంటి కళాకారుల శాఖ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ గా డాక్టర్ జి.వి వెన్నెలక్క నియమితులు కావడం మహిళా లోకానికి గర్వకారణం అన్నారు. కళాకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తూ కళాకారుల చేత తెలంగాణ చరిత్రను మరింత ముందుకు తీసుకెళ్లడానికి వెన్నెలక్క కృషి చేయాలని ఆశిస్తూ ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇంతియాజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : బంగారు దీపక్

మేడిపల్లి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేనప్పుడు దళితులకు ఎలా రక్షణ ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలను, దళితులను రక్షించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే దుండగులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని లేని యెడల పెద్ద ఎత్తున అందోళన చేస్తావ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్, మేడిపల్లి ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మకిలి సురేష్, బహుజన వేదిక మాజీ అధ్యక్షుడు



చిట్యాల అన్వేష్, వినయ్, రాకేష్, సురేష్, రాకేష్, నాగేందర్, డప్పు వినయ్, మకిలి నర్సయ్య, కొత్తూరి సుధీర్, జేమ్స్, దోమల అనిల్, మకిలి సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):- జిల్లాలోని నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ లో ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంక్ 50వ శాఖను జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంక్ శాఖ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి చేయూత అందించాలని, 2000 సంవత్సరంలో స్థాపించబడిన గాయత్రి బ్యాంకు మల్టీస్టేట్ బ్యాంక్గా 2939.45 కోట్ల రూపాయల వ్యాపారాన్ని సాధించి 50 శాఖలతో ముందుకు సాగుతుందని, ఆర్థిక క్రమశిక్షణతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ, 24 సంవత్సరాల కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 శాఖలతో, 7 లక్షల 39 వేల మంది వినియోగదారులను కలిగి ఉండి అన్ని విధాలుగా అభివృద్ధిని సాధించిందని అన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ, బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎఇపిఎస్, యుపిఐ, ఎటిఎమ్. సేవలు, ఆర్ టి జి ఎస్ వంటి సాంకేతిక సేవలతో పాటుగా నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు అవసరమైన ఫోటో, జిరాక్స్ లను బ్యాంకు యందే ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ, సామాన్య, మధ్య తరగతి, వర్తక, వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమే బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యమని, అధునాతన డిజిటల్ సేవలను గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బింగి తిరుపతి, బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.





### ఘనంగా ముదిరాజుల కుల దైవం

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

## - పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు





కుకునూరుపల్లి, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ పాలనలో ముదిరాజులు పూర్తిగా నీరాదరణకు గురయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లి విగ్రహాప్రతిష్టపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముద్దాపూర్ పెద్దమ్మ గుడి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో పది లక్షల రూపాయలు కేటాయించడంతో పాటు, కమ్యూనిటీ భవనానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించడం జరిగిందన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముదిరాజులకు సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. ముదిరాజులకు గంగపుత్రులతో సమానంగా చెరువులలో చేప పిల్లలను పెంచుకోవడానికి అవకాశం కలిపించడంతో పాటు, వారికి ద్విచక్ర వాహనాలను ఇవ్వడం జరిగిందన్నారు. సంవత్సర కాలంలో ముదిరాజుల కు చేప పిల్లలను కూడా కేటాయించకపోవడం సిగ్గు చేటని పేర్కొన్నారు. గతంలో ఎలాగైతే ముదిరాజులను కాపాడుకున్నామో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని ఆయన తెలిపారు. గతంలో కేసీఆర్ రైతులకు 24గంటల కరెంటు ఇచ్చి, రైతుబంధు ఇచ్చి రైతుల విలువ పెంచడమే కాకుండా, భూముల ధరలు కూడా పెరిగిపోయాయని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో రైతు లు నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా కుదేలైందన్నారు.

అంతకుముందు ముదిరాజు బంధువులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎన్ఆర్ఈజీఎస్ మాజీ సభ్యులు కోల సద్గుణ రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, బిఆర్ఎస్ నాయకులు నూనెకుమార్, ర్యాగల దుర్గయ్య, భగవంతం, మాజీ సర్పంచ్ లు మహిపాల్, కిరణ్ చారి, కనకయ్య, మాజీ ఎంపీటీసీ భూమా గౌడ్, నాయకులు నర్సింలు గౌడ్, మల్లం ఐలయ్య, గౌటి సంపత్, ముద్దాపూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రిప్పల స్వామి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిధుల మంజూరు పట్ల హర్షం

## - రూ. 70 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేసిన మంత్రులు
## - దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్

దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):జిల్లాలోని అక్బర్ పేట-భూంపల్లి మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 70 లక్షలు మంజూరు చేసినందుకు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరు వెంకటస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా విజయోత్సవ సంబరాల్లో భాగంగా నిధులు మంజూరు చేసినందుకు వారికి రుణపడి ఉన్నామన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ శానిటేషన్ మరియు అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. బొంపల్లి గ్రామానికి రూ. 20, తాళ్లపల్లి కి రూ. 20, ఖాజీపూర్ కు రూ. 10, బేగంపేటకు రూ. 5, వీరారెడ్డి పిల్లికి రూ. 5 లక్షల చొప్పున సీసీ రోడ్లు, డ్రైనే జీ మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా తాళ్లపల్లి గ్రామానికి అంగన్వాడి భవనం




నిర్మాణానికి రూ. 8 లక్షలు, చిట్టాపూర్ స్కూల్ శానిటేషన్ పనులకు రూ. 2 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో బేగంపేట తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, ఉద్ధమారి సతీష్ పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలి..

## - ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి..

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో స్థానిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో విద్యారంగంలో మండలానికి ఒక మోడల్ స్కూల్ ని తన సొంత డబ్బులతో నిర్మిస్తామని చెప్పి గెలిచి సంవత్సరం దగ్గర పడుతున్న కానీ విద్యారంగానికి ఇచ్చిన హామీలను మర్చిపోయారని అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయడానికి అనేక రకాల సౌకర్యాలు ఉన్న ప్రజా ప్రతినిది ఎమ్మెల్యే చొరవ చూపకపోవడం తమ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే తమ మేనిఫెస్టోలో చెప్పిన 150 కోట్లా తో ఇచ్చిన హామీలను అమలు చేసి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. భవిష్యత్ కార్యాచరణ కొరకు ఈ నేల 27 తేదీన బుదవారం



స్థానిక జిల్లా కేంద్రంలో కామారెడ్డి ఎడ్యుకేషన్ అభివృద్ధికై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగుతుందనీ అని తెలుపుతున్నామన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు హాజరై కామారెడ్డి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదం అరుణ్ కుమార్, భారతీయ విద్యార్థి మోర్చా బివిఎం రాష్ట్ర కార్యదర్శి వియం. విఠల్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబల లక్ష్మణ్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, జీవీఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో

# కరాటే మాస్టర్ విజయ్‌కి సన్మానం

## -మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నలవాల విజయ్
## -విద్యార్థులకు విద్యుత్ తో పాటు, యుద్ధ విద్యలు అవసరమే



పెబ్బేరు,నవంబరు 25 (తెలంగాణ పత్రిక) పెబ్బేరు పట్టణం కేంద్ర కేంద్రంలో ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగాసోమవారం రోజు, కుంగ్ ఫు కరాటే మాస్టర్ నలవాల విజయ్ కి, బీసీ,పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జై గౌడ జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు యుద్ధ విద్యలు నేర్పిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని యువత చెడు మార్గంలో పోకుండా ఇలాంటి కలలు యుద్ధ విద్యలు నేర్చుకొని భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్, వీరాస్వామి, సీనియర్ పాత్రికేయులు పొర్ల రవీందర్ గౌడ్, గోరటి రమేష్, పెద్దిగారి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో చివరి సోమవారం ఆకాశదీపాలంకరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ నందు స్వయంగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక మాస చివరి సోమవారాన్ని అశేష భక్తజనంతో జరుపుకున్నారు, పూజల అనంతరము అంగరంగ వైభవంగా ఆకాశదీపాలంకరణ పూజా కాలభైరవ స్వామికి పూజలు అనంతరం ఆలయ అర్చకులు రామకృష్ణారావు, కన్నయ్య పంతులు ఆధ్వర్యంలో భక్తులకు మీ వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో అశేష భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 25:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు వివరాలు అందే నాగలక్ష్మికు 11వేల రూపాయలు,పడకంటి సంధ్యకు19,500 లు, దాసరపు రేణుకకు16,000 లు, బేతిరాజు 31,500 లు, కొండ ఝాన్సీకి 26,500 లు, సి ఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు కాగా అట్టి చెక్కుల ను గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కొండ రమేష్ గౌడ్, ల్యాగల శ్రీనివాస్ రెడ్డి, పాశం దేవారెడ్డి,ఎండి జబ్బర్,పాటి దేవయ్య, నాయకులు కొండ ఆంజనేయులు, ఎండి. సద్దాం, దొంత మనోహర్, రాగం దాసు, పెంజర్ల చిన్న మల్లయ్య, పిట్ల శ్రీశైలం, కొండ సాయి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో అక్రమ మైనింగ్ ను అరికట్టాలి

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**



(తెలంగాణ పత్రిక )నవంబర్ 25 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని లక్డారం రాళ్ళకత్వ మాధారం గ్రామాలు అక్రమ మైనింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పర్యావరణానికి తీవ్ర ముప్పు కలుగుతుందని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి గంగాపురం కిషన్ రెడ్డిదృష్టికి తీసుకెళ్ళడం జరిగింది ఆ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఆ గ్రామలను కాపాడాలని మెట్టుశ్రీధర్ కోరారు

## బుగ్గలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



బెల్లంపల్లి, నవంబర్ 25 తెలంగాణ పత్రిక బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర ఆలయంలో చివరి కార్తీక సోమవారం సందర్భంగా ఉదయం, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, బుగ్గ టెంపుల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ, బెల్లంపల్లి ప్రజలు చల్లగా ఉండాలని,మన ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని, బెల్లంపల్లికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న మన ఎమ్మెల్యే అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మాసాడి శ్రీదేవి, కౌన్సిల్ సభ్యులు సరిత, శ్రీలత, లావణ్య, కమిటీ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## కార్తీక మాసం చివరి సోమవారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో లక్ష బిల్వాచన పూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలో గల హెచ్ బి కాలనీ ఫేస్-2 ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు కాశీవిశ్వ నాథునికి లక్ష బిల్వాచన పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉల్లెమ్ బాలరాజు, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఆశోక్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# డబల్ బెడ్ రూమ్ హౌస్ పీఎస్ఆర్ కాలనీ నుండి అగ్రికల్చర్ ఫీల్డ్ వరకు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

### తెలంగాణ రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు







బాన్సువాడ ఆర్ సి నవంబర్ 25 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, భూమిపూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు బాన్సువాడ గ్రామీణ మండలం నాగారం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ హౌస్ పీఎస్ఆర్ కాలనీ నుండి అగ్రికల్చర్ ఫీల్డ్ వరకు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు గ్రామ శివారులో 40 లక్షల రూపాయలతో నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించి ప్రభుత్వ నిధులతో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇంటి కలను నెరవేర్చినందుకు పోచారం ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు అనంతరం బీర్కూర్ మండలం బరంగ్ఎడ్గి గ్రామంలో బైపాస్ రోడ్డు నుంచి కోటి డెబ్బై (1.70) లక్షల రూపాయలతో బరంగ్ఎడ్గి వరకు సీసీ రోడ్డు నిర్మా ణానికి భూమిపూజ చేశారు.పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి,పోచారం సురేందర్ రెడ్డి,బాన్సువాడ,బీర్కూర్ మండల ప్రజాప్ర తినిధులు,నాయకులు,కార్యకర్తలు, అధికారులు.పోచారం మాట్లాడుతూ కొల్లూరు గ్రామంలో నియోజక వర్గంలో 120 జనరల్ ఫంక్షన్ హాళ్లు నిర్మించాం ఇప్పటి వరకు అన్ని కలుపుకుని కొల్లూరు గ్రామానికి 3.50 కోట్ల నిధులు మంజూరు చేశాను కొల్లూరు,నాగారం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండడానికి 40 లక్షల రూపాయలతో జనరల్ ఫంక్షన్ హాల్ నిర్మించాం ఫంక్షన్ హాల్ మీ అందరిది,దీనిని పరిశుభ్రంగా ఉంచుకోవాలసిన బాధ్యత కూడా మీ అందరిది.ఈ ఫంక్షన్



హాల్ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఇరు గ్రామాల నాయకులకు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాము.ఈ కొల్లూరు శివారులో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆర్టీవో కార్యాలయం నిర్మాణం మరియు స్టేట్ వెర్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 10 వేల మెట్రిక్ టన్నుల గిడ్డంగి నిర్మాణం బరంగ్ ఎడ్గి గ్రామంలో మన గ్రామ అవసరాల కోసం మీరు ఏం అడిగిన ఆనాటి నుండి ఈనాటి వరకు వీలైనంతవరకు మీరు కోరిన ప్రతిది మంజూరు చేశాను,అది గుడులు,బడులు,రోడ్లు,బ్రిడ్జీలు,డబుల్ బెడ్ రూం ఇండ్లు,డ్రైనేజీలు, జనరల్ ఫంక్షన్ హాల్ లు ఇలా ప్రతిది మంజూరు చేశాను ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పంచాయితీ రాజ్ విభాగంలో ఉన్నటువంటి రోడ్లకు నిధులు కేటాయించారు,అందులోనుండే ఈ కోటి డెబ్బై లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసుకున్నాం మన గ్రామం చాలా పెద్దది,గత ప్రభుత్వంలో 109 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశాము ఇంకా గ్రామంలో సొంత ఇల్లు లేని నిరుపేదలు ఉండచ్చు,వారి కోసం ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తాము.ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంటులోకి జమ చేయడం జరుగుతుంది దళితులకు,గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 6 లక్షల రూపాయలు మంజూరు అవుతాయి అవి తిరిగి కట్టవలసిన అవసరం లేదు పూర్తిగా 100 శాతం సబ్సిడీ నాయకులు,అధికారులు సమన్వయంతో పనిచేసి ఇంకా ఎంత మంది సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారు ఉంటే పేర్లు ఇవ్వండి మంజూరు చేస్తాము మన గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యింది, బోనస్ 500 రూపాయలు కూడా రైతుల ఎకౌంటు లోకి వస్తున్నాయి,సకాలంలో నాట్లు వేసుకున్నాము ఎటువంటి నష్టం లేకుండా పంటను అమ్ముకున్నాం, యాసంగి పంటకు కూడా నిజాంసాగర్ లో నీళ్ళు ఉండడం వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు.

## బీసీల శక్తి ఎంటో తొందర్లోనే చూపిస్తాం-బర్క కృష్ణ

రంగారెడ్డి నవంబర్ 25(తెలంగాణ పత్రిక):బీసీలు ఇక మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైందని,ఇందుకు పార్టీలకతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్.సోమవారం నందిగామ మండల కేంద్రంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు మేక్కొండ నరేష్ ఆధ్వక్షతన బీసీ సేన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నందిగామ కృష్ణ ఆధ్వర్యంలో నందిగామ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.నందిగామ మండల కమిటీ అధ్యక్షుడిగా ఆంజనేయులు ఉపాధ్యక్షులుగా రాఘవేందర్ చారి నియమించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మరియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతు,,, బీసీ లు రోజు రోజుకి పూర్తిగా వెనుకబడి పోతున్నారని బీసీ లు ఇప్పటికైనా మేల్కోవాలని,దేశం అంతటా బీసీ లు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బీసీ లు మౌనం వీడాల్సిన సమయం ఆసన్న మైందని వారు అన్నారు బీసీ లకు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు అన్ని రంగాలలో 50 % రిజర్వేషన్లు కేటాయించాలని వారు అన్నారు.బీసీ లు ఐక్యం అయ్యి తిరగబడితే ఏ పార్టీలు తట్టుకోలేవని,బీసీ లను చిన్న చూపు చూడొద్దని వారు హెచ్చరించారు బీసీల శక్తి ఎంటో తొందరలోనే చూపిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు సతీష్ చందర్, శివ కుమార్ చారి,మల్లేష్ యాదవ్,బాలకృష్ణ,రాము,రాము చారి,అరవింద్, శ్రీను,మల్లేష్,రాకేష్,రాజశేఖర్, రామకృష్ణ,ప్రవీణ్,శంకర్, రాఘవేందర్,మని చారి,శ్రీకాంత్ నరేష్ గౌడ్,కుమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు...



## ప్రారంభానికి ముస్తాబు అయిన పంచాయితీ కార్యాలయం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) అన్నపురెడ్డిపల్లి మండల నర్సాపురం (రాజాపురం) గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఎంతో సుందరంగా నిర్మాణం చేయడం జరిగింది.గత ఎన్నో సంవత్సరాల నుండి పాత భవనం స్థానంలో కొత్త పంచాయతీ భవనంలో రావడంతో గ్రామ ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం అధికారికంగా ప్రారంభించ డానికి స్థానిక నాయకులు సర్వం సిద్ధం చేయడంతో రానున్న పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు తొలిసారిగా పంచాయతీ కార్యాలయంలో కూర్చునెందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నూతన పంచాయతీ కార్యాలయం రంగురంగుల తోరణాలతో ఎంతో ఆకర్షణీయంగా ప్రధాన రహదారి ప్రక్కనే కనపడటంతో పలువురు ప్రభుత్వ కార్యాలయాలు అంటే ఎంత సుందరంగా వుంటాయి అని చర్చించుకుంటున్నారు.

## అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం ఉంటూ ప్రజావాణి తో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠీ

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 25:ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధామ్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని చెప్పారు.మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్నలోపం లేకుండా చూసుకోవాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా తాను కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఆహారాన్ని తనిఖీ చేయడం జరిగిందని, అన్ని పాఠశాలలో సంక్షేమ వచక గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్యాగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె అధికారులకు అభినందనలు తెలియజేశారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ



ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, టీఎస్ ఐపాస్ కమిటీకి పరిశ్రమల ఏర్పాటుకై వచ్చిన దరఖాస్తులను సమీక్షించి కమిటీ ద్వారా అనుమతులు ఇచ్చారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండలాల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని చెప్పారు.

ఈ సోమవారం( 52) మం ది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు.డిఆర్ఓ అమరేందర్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## కెటిఆర్ ధర్నాకు బిఆర్ఎస్ నాయకులు



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 25: జిల్లా కేంద్రం మానుకోటలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ తలపెట్టిన మహా ధర్నాకు మండలంలోని చిన్ననాగారం కు చెందిన ఆ పార్టీ నాయకులు సోమవారం తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచి గాయపు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ..లగచర్లలో ఫార్మసీ కంపెనీకి భూములు బలవంతంగా తీసుకోవడం సరైనది కాదన్నారు. ధర్నాకు వెళ్లిన వారిలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెల సుధాకర్ గౌడ్, నాయకులు విజయ్ యాదవ్,కొండయ్య గౌడ్,యాకూబ్,సందీప్ గౌడ్,వినయ్ గౌడ్, యాదగిరి,నరేష్,యాకన్న తదితరులు ఉన్నారు.

## రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. రెడ్డి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ముత్యం రెడ్డి సహా కోశాధికారి రాజిరెడ్డి తదితరులను ఎమ్మెల్యే అభినందించారు.



## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నే విక్రయించండి మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 25( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలం పరిధిలోని తాళ్లపూసపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు.అన్నదాతలు పండించిన పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి బండారు



వేంకన్న, నరేటి కొమురయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దస్రు నాయక్,మండల పార్టీ నాయకులు,డైరెక్టర్లు,జిల్లా నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి ఛైర్మన్ గుమ్మడి వెన్నెలను కలిసి శుభాకాంక్షలు సతీష్ కుమార్



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ సాస్కృతిక సారథి నూతన ఛైర్ పర్సన్ గా నియమితులైన గుమ్మడి వెన్నెల (గద్దర్ కూతురు) సోమవారం హైదరాబాద్ లోని సాంస్కృతిక సారథి భవన్లో ప్రమాణ స్వీకారం చేశారు.జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన ఉద్యమ కళాకారుడు మల్యాల సతీష్ కుమార్ కార్యక్రమానికి వెళ్లి చైర్ పర్సన్ వెన్నెలకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం, ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్న కళాకారులు ఆనాడు ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన నిరుద్యోగ, నిరుపేద కళాకారులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా వారిని ప్రభుత్వం ఆదుకొని వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, అందుకు నూతన చైర్ పర్సన్ కూడా కృషి చేయాలని కోరారు. అలాగే త్వరలో మళ్లీ జగిత్యాల జిల్లాకు చెందిన కళకారులతో చైర్ పర్సన్ ను కలుస్తామని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





వీర్నపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 25 రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం సహాయనిది చెక్కుల పంపిణి చేశారు .మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెద్దానపల్లి చంద్ర మౌళిముదిరాజ్, జోగుల కాంతయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశారాజ్ కుమార్ చారి, మండేపల్లి రవి ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియఇంచార్జి , పార్లపెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవంపై కళాకారుల ప్రదర్శన



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 25( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం లోని తాళ్ల పూస పల్లి,గాంధీనగర్,కల్వల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వం చేపట్టినప్రజాపాలన విజయోత్సవ లో భాగంగా తెలంగాణ సాం స్కృతిక సారథి కళాకా రులు మెరుగు రవీందర్ గౌడ్,కళాబృందం పాల్గొని పథకాలు మీద ఆట పాట మాట ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, యుగేందర్,నరేష్,యకుశవాలి, కీర్తి,రోజా,రాజలక్ష్మి,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు అర్వపల్లి లో ఘన స్వాగతం

తుంగతుర్తి : నవంబర్ 25. ( తెలంగాణపత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజ కవర్గ ఇన్చార్జి షేక్ జానీ. సోమవారం రోజున మహబుబాబాద్ లో జరుగనున్న ధర్నాకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. కేటీఆర్ కి జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి చౌరస్తాలో మాజీ మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్. మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అడ్డగించి ఘన స్వాగతం పలికారు.





# చలి చల్లగా...!ముదురు తాంది...?

# అప్రమత్తంగా ఉండకుంటే అనారోగ్యం తప్పదు

### - పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ మోహన్ నాయక్ (శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్,కేసముద్ర)- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి- పెరుగుతున్న న్యుమోనియా,అస్తమా కేసులు

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 25( తెలంగాణ పత్రిక):రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో చల్లటి వాతావరణంతో జలుబు,దగ్గు గొంతునొప్పి,ఫ్లూ జ్వరం,ఆయాసం,స్వైన్ఫ్లూ కేసులు పెరుగుతున్నాయనీ, అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్),అలర్జీ,న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉందనీ,శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ మోహన్ నాయక్ శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ కేసముద్రం హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు మరియు ముఖ్యంగా చిన్నపిల్లలకు, రోగ నిరోధక శక్తి తక్కువ గల వారికి పలు సూచనలు చేశారు.

తేమ శాతం

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారు తోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి,శరీరంలో తేమ శాతం తగ్గడం తో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబా రిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని,ఇన్ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

దగ్గు, ఆయాసం

వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు,ఆయాసం,గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు,అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటు న్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా,అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

అస్తమా ఉంటే అవస్థే

అస్తమా, న్యుమోనియా,సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా,ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, వంటి సమస్యలు వస్తే అస్తమా,న్యుమోని యా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉంటుంది.

నీరు వేడిచేసి తాగాలి.

శ్వాసకోశ,ముక్కు గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు,ఐస్క్రీమ్లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రచేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి,ఈఎన్టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు,అస్తమా,గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం



మానివేయాలి. స్మోకింగ్,విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె,ఊపిరితిత్తులు,కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగవద్దని సందర్భంగా తెలియజేశారు.

## శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పాముల కలకలం.



శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 25,తెలంగాణ పత్రిక.. బ్యాంకాక్ నుండి హైదరాబాద్ కి వచ్చిన ఇద్దరు మహిళల దగ్గర పాములు ఉండడంతోశంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. విషపూరితమైన పాములను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాముల విక్రయాలు జరుగుతున్నాయ లేక ఎందుకు ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు అని అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. బ్యాంకాక్ ఎయిర్పోర్టులో అధికారులు చెక్ చేయకుండ ఎలా పంపారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# బంజపల్లి గ్రామం లోని మోటార్వడ్డ లొద్ది లోని వాగు పైన బ్రిడ్జి నిర్మాణం చేయాల

### - బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరిలల్ నాయక్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25:మాచారెడ్డి మండలంలోని బంజపల్లి గ్రామం లోని మోటార్వడ్డ లొద్ది లోని వాగు పైన బ్రిడ్జి నిర్మాణం చేయాలనీ కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరిలల్ నాయక్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజపల్లి గ్రామం మోటర్ పడ్డ లొద్ది లో ఉన్న వాగు వర్షం పడిన ప్రతిసారి ఈ వాగు లో నుండి నీరు ప్రవహించడంతో ప్రజలు ఈ వాగు నువ్వు దాటలేకపోతున్నారని, 20 సంవత్సరాల క్రితం మాలోత్ పరింగ్య అనే వ్యక్తికి పాము కరవగా ఆస్పత్రికి తీసుకువెళ్దామంటే అప్పుడు వర్షాలు పడి వాగు దాటలేక చనిపోవడం జరిగిందన్నారు. ఒక సంవత్సరం క్రితం బాదావత్ చందర్ అనే వ్యక్తికి పాము కాటు వేయడం వల్ల జె సి పి సహాయంతో ట్రాక్టర్ మీద వాగును దాటించి హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరిగిందన్నారు. వాగు అవతల ఉన్న ప్రజలకు ప్రతి అవసరాలకు వాగు దాటడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గంప




గోవర్ధన్ చెప్పిన పట్టించుకోలేదనీ, ఇంతకు ముందు ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ రామ్ మోహన్ కు ఇవ్వడం జరిగిందనీ, అయినా స్పందించలేదన్నారు. కావున ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరుకుంటున్నాం అన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ జిల్లా కోశాధికారి కడమంచి సిద్ధిరాములు, కామారెడ్డి మండల అధ్యక్షుడు దుబ్బాక నవీన్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్ 34 దరఖాస్తులు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

తెలంగాణ పత్రిక నవంబర్ 25 ఉమ్మడి జిల్లా మెదక్ బ్యూరో సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు .ప్రతీ సోమవారం వచ్చే వినతులను ... ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు . క్షేత్ర స్థాయిలో అర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం



జరిగిందని ధరణి- 16 ,పెన్షన్ -3, ఉపాధి కోసం- 2 ఇతర సమస్యలు - 13 దరఖాస్తులు వచ్చాయని ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి: మెదక్ ఆర్డిఓ రమాదేవి



(తెలంగాణ పత్రిక) నవంబర్ 25 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ప్రతి సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలకు పరిష్కారాలు చేసుకోవాలని తెలిపారు. ఆర్డిఓ కార్యాలయంలోని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈరోజు ఆర్డీవో కార్యాలయంలో తొమ్మిది దరఖాస్తులు వచ్చాయన్నారు.

# హత్య చేసి బంగారం గొలుసు దొంగతనం చేసిన నేరాస్తులు అరెస్టు

### - కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25: బిక్నూర్ మండలం కంచర్ల గ్రామ శివారులో గల తమ వ్యవసాయ భూమిలో ఈనెల 20 న పనిచేస్తున్న బల్లెముల సుగుణ ( 56 )ను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఆమె మెడలో నుండి మూడు తులాల బంగారు గొలుసును దొంగలించినట్లు మృతురాలి కుమారుడు బాలేముల రాజు ఫిర్యాదు మేరకు బిక్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి నాగేశ్వరరావు మాట్లాడుతూ దర్యాప్తులో భాగంగా కంచర్ల గ్రామంలోని సిసి ఫుటేజ్ లను సంఘటన జరిగిన సమయానికి అటు ఇటుగా పరిశీలించి దాని ఆధారంగానే నిందితులను గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన దండగుల నవీన్, అల్లెపు ప్రసాద్, అల్లెపు సాలవలను సోమవారం అరెస్టు చేసి వారి నుండి దొంగలించిన సొత్తు మూడు తులాల బంగారం పుస్తెలతాడును, హత్యకు ఉపయోగించిన రాడును, బైకును, ఇతర సాక్షాలను వారి నుంచి సేకరించడం జరిగిందఎన్నారు. ఈ నలుగురు నిందితులు కూడా కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండలం యాడవరం గ్రామానికి చెందిన వారన్నారు. గతంలో




వీరిపై ఇదే విధమైన కేసులు సిరిసిల్ల, సిద్దిపేట్ హుస్నాబాద్ పలు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదయి ఉన్నాయన్నారు. ఈ కేసుతో సంబంధమున్న నలుగురు వ్యక్తులు పాత నేరస్తులేనని ఒక్కొక్కరిపై 24, 14, 8 వరకు కేసులు ఉన్నాయన్నారు. ఇందులో ప్రధాన నిందితుడైన దండుగుల నవీన్ పైన ఇప్పటివరకు ఐదు హత్య కేసులు, 9 దొంగతనం కేసులు మొత్తంగా 14 కేసులు ఉన్నాయని, రెండవ నిందితుడైన అల్లెపు మల్లయ్య పై 24 కేసులు ఉన్నాయన్నారు. ఆల్లెపు మల్లయ్య భార్య సాలవ్వ ఇద్దరిపై కలిసి ఎనిమిది కేసుల వరకు ఉన్నాయన్నారు. నిందితులు పథకం ప్రకారం మహిళను హత్య చేసి ఆమె మెడలో నుండి బంగారం పుస్తెలతాడును దొంగతనం చేసిన నేరంలో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ హత్య, దొంగతనం కేసును ఛేదించిన భిక్నూర్ సీఐ ఎం సంపత్ కుమార్, కామారెడ్డి సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, సిసిఎస్ సిబ్బంది, బిక్నూర్ ఎస్సై సాయికుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ సైదయ్య, రాజా గౌడ్, గడ్డం నరేష్ కుమార్, శ్రవణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ ఈ కేసులో వీరిని అభినందించడం జరిగిందని ఆయన తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో చంటి రాహుల్ కిరణ్



సంగారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక నవంబర్ 25 త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బి ఆర్ ఎస్ పార్టీ చంటి రాహుల్ కిరణ్ కి టికెట్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆయన ఒప్పుకుంటే మాత్రం తప్పకుండా అధిష్టానం అతనికి టికెట్ ఇచ్చే అవకాశం ఉంది . ప్రజల్లో ఉద్యమ నాయకుడిగా రాహుల్ కిరణ్ కు మంచి గుర్తింపు ఉండటంతో అతనికి ఈ టికెట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. చంటి రాహుల్ కిరణ్ ఆందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ కు సొంత తమ్ముడు. అన్నకు తగిన తమ్ముడిలా తెలంగాణ ఉద్యమంలో జెండా పట్టి జై తెలంగాణ అంటూ ఊరు రా తిరిగిన నాయకుడు రాహుల్ కిరణ్. తనకు పదవులు కాదు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యం అనుకున్నారు. అలా అన్నా అంటూ సాయం కోసం తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి అండగా నిలిచారు. ఆర్థిక స్తోమత లేక బహుజన బిడ్డలు చదువుకు దూరం అవుతున్నారని తెలుసుకొని నేనున్నాను అంటూ చదువుల ఖర్చులు భరించారు. ఎంతోమంది దళితుల్ని గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదినా ఘనత రాహుల్ కిరణ్ సొంతం. సామాన్య కుటుంబం నుంచి ఎదిగొచ్చినా చంటి రాహుల్ కిరణ్ ఇప్పుడు చట్టసభల్లో పోటీ కి సిద్ధమయ్యారు. తన ప్రాంత ప్రజల సమస్యలను చట్టసభలో వినిపించేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. స్థానికంగా యువత సైతం రాహుల్ కిరణ్ చట్టసభల్లోకి వెళ్తే తన బాధ్యత, గళం బలంగా విప్పుతారని విశ్వసిస్తున్నారు. అయితే పార్టీలకు అతీతంగా రాహుల్ కిరణ్ కి అభిమానులు ఉండడం ఇక్కడ ఆయనకు బాగా కలిసి వచ్చే అంశంతో పాటు యువతను మంచి ఫాలోయింగ్ ఉన్న లీడర్ చంటి రాహుల్ కిరణ్. బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం చంటి రాహుల్ కిరణ్ కె అవకాశం ఇవ్వాలని యూత్ అందరూ కోరుతున్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి పది రోజుల జైలు శిక్ష

జగిత్యాల,నవంబర్ 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మద్యం సేవించి వాహనా నడిపిన కేసులో ఒకరికి పది రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ శ్రీ గంప కరుణాకర్ తీర్పునిచ్చారు. ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం విద్యనగర్,జగిత్యాల కి చెందిన నజీర్ ఉస్మాన్ షేఖ్ అనే వ్యక్తి మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో కేసునమోదుచేసిసంబంధితకోర్టుపదిరోజులజైలుశిక్ష విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి తప్పకుండా ట్రాఫిక్ లని .

# రాజ్యాంగ రూపకల్పన ప్రాముఖ్యతను ప్రభుత్వాలు విస్తృతంగా ప్రచారం చేయాలి



## -సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(తెలంగాణపత్రిక):భారత రాజ్యాంగ రూపకల్పన ప్రాముఖ్యతను ప్రభుత్వాలు విస్తృతంగా ప్రచారం చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో సంఘం నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోనవంబర్26నభారతరాజ్యాంగఆమోదదినోత్సవంపురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూప కల్పనకు 299 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయగా, అందులో 15 మంది మహిళలకు చోటు దక్కడం విశేషం అన్నారు. దేశంలో స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమన్యాయం, ప్రజాస్వామ్యం పరిడవిల్లడానికి రెండేళ్ల 11 నెలల 18 రోజులపాటు శ్రమించిన అనంతరం అఖండ భారత్ కు లిఖిత రాజ్యాంగాన్ని అందించారన్నారు. 1949 నవంబర్ 26న అప్పటి రాజ్యాంగ పరిషత్ దీనికి ఆమోదం తెలిపిందన్నారు. నేటి కాలం యువతకు రాజ్యాంగ దినోత్సవం అనేది ఉందని అసలేంత మందికి తెలుసు? అని అన్నారు. అందరికీ జనవరి 26న గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్న రోజు మాత్రమే తెలుసని, నవంబర్ 26 ప్రత్యేకత, దాని వెనుక గల ప్రాముఖ్యత చాలా తక్కువ మందికి తెలుసు అని అన్నారు. అటువంటి వారికి ప్రాముఖ్యతను తెలియజేయడానికి ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అడ్వకేట్ మారపాక మల్లేష్, ఆడెపు సురేందర్, నడిపెల్లి సునీల్ రావు, హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ..



క్రమశిక్షణ,మెరుగైన విద్య బోధన అందించడంలో సరస్వతి విద్యా మందిర్ పాఠశాలల యజమాన్యం ముందంజలో ఉంది అంటూ కొనియాడిన.మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్.

పేద విద్యార్థినీ ,విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో మా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపిన, ట్రస్ట్ సెక్రటరీ, రవికుమార్ యాదవ్.రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రతి సంవత్సరం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఆ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్, ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్, ఆధ్వర్యంలో చేపడతారన్న విషయం మనందరికీ తెలిసిందే,ఈ కార్యక్రమంలో భాగంగా చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ యాజమాన్యం చేతుల మీదుగా ఉచిత బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల కంటే ఈ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చాలా ప్రతిభావంతులు పాఠశాల యజమాన్యం కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారు పై చదువులకు వెళ్లే విధంగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడానికి మెరుగైన విద్యా బోధన చేస్తున్నారని పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు.ఇదేవిధంగా ఈ పాఠశాలకు భవిష్యత్తులో మా ట్రస్టు యొక్క పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేద విద్యార్థుల అభివృద్ధి మాధ్యమని తెలిపారు.విద్యార్థులంతా మంచి విద్యాబోధన అభ్యసించి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ప్రజా సేవ చేసే రాజకీయ నాయకులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని రవి కుమార్ యాదవ్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నరేంద్ర ప్రసాద్, నవతారెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్, రాజు శెట్టి, రామచందర్, వెంకటస్వామి రెడ్డి ,రమణయ్య, శ్రీనివాస్ యాదవ్, సీతారామరాజు , రాజేష్ సత్యనారాయణ రాజు,క్రాంతి, ప్రభాకర్,మొదలగు వారు పాల్గొన్నారు..

# 75 యేండ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)



డెబ్బై అయిదు యేండ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా జిల్లా సంబంధిత అధికారులకు సర్క్యులర్ జారి చేయాలని,75 ఏళ్ళ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ఉత్సవంల జరపాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచురాజేందర్‌రాష్ట్రప్రభుత్వాన్ని,జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.సోమవారం రోజున జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి డిబిఎఫ్ ఆద్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది అణగారిన వర్గాలను బానిసత్వం,దోపిడీ,పీడన,అవిద్యనుండిభారతరాజ్యాంగంవిముక్తికల్పించిందన్నారు.భారతరాజ్యాంగంపైప్రతిఒక్కరూఅవగాహనపెంపొందించుకోవాలని75 ఏళ్ళ సందర్భంగా లోకసభ, రాజ్యసభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ, శాసన మండలి సభల సంయుక్త సమావేశాలు నిర్వహించి భారత రాజ్యాంగ స్పూర్తి పై చర్చించాలన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజిలు, సంక్షేమ హస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల లో అందరూ రాజ్యాంగ పిఠిక ప్రతిజ్ఞ చేసేలా అధికారికంగా నిర్వహించి, పండగ లా జరిపి బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమ వారసత్వాన్ని కొనియాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా మహిళ నాయకురాలు బొౌతు రాధ, అడేపు రమ,పెద్ద రమాదేవి, దళిత నిరుపేదల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగారపు ప్రేమ్ కుమార్, రాజు, కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి



## -జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల,నవంబర్ 25(తెలంగాణ పత్రిక జిల్లాప్రతినిధి)ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్సంబంధితఅధికారులనుఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత (రెవెన్యూ ) అదనపు కలెక్టర్ (ఏసిఎల్బి) గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబందిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీ దారునికి తెలియజేయాలని అన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, 0వాటిని వెంటనేసంబంధితఅధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, రెవెన్యూ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి , జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవో లు, మధు సుధన్,ఎన్. శ్రీనివాస్,జివాకర్ , కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు,డిఆర్డిఏ రఘు వరణ్ వివిధ సంబందిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

## -బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల,నవంబర్ 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ఇద్దరు యువకులతో కలిసి రెచ్చిపోయిన యువతి

## -సీసీ కెమెరాలో అంతా రికార్డ్



జగిత్యాల పట్టణం నవంబర్25( తెలంగాణ పత్రిక)యువతితో కలిసి ఇద్దరు యువకులు స్వీట్ షాప్ యజమానిపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. స్వీట్ హౌస్‌కు వచ్చి ఫుల్‌గా తిని ఆపై డబ్బులు అడిగిన యజమానిపైనే దాడికి పాల్పడిన సంఘటనా జగిత్యాల పట్టణంలో జరిగింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల సెంటర్లో ఉన్న బాలాజీ స్వీట్ హౌస్‌కు ఇద్దరు యువకులతో కలిసి ఓ యువతి వచ్చింది. ఆ సమయంలో వాళ్లు మద్యం సేవించి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే స్వీట్ హౌస్‌కు వచ్చిన ఆ ముగ్గురు స్వీట్స్ ఆర్డర్ చేసి కావాల్సినన్ని తిన్నారు. ఆ తర్వాత డబ్బులు ఇవ్వకుండా వెళుతుండటంతో షాపు యజమాని వారిని బిల్లు చెల్లించాలని అడిగాడు. దీంతో ఆగ్రహించిన యువతి స్వీట్ హౌస్ ఓనర్‌తో వాగ్వాదానికి దిగింది. ఇదే సమయంలో ఆమెతో వచ్చిన యువకుడు షాప్ యజమాని కాలర్ పట్టుకుని కడుపులో పిడుగుద్దులు గుద్దాడు. మరో యువకుడు వచ్చి తలపై దాడి చేశాడు. ఇలా ఇద్దరు కలిసి ఇష్టానుసారంగా కొట్టారు.ఈ దృశ్యాలను చూసిన మిగతా కస్టమర్లు వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినా మద్యం మత్తులో ఉన్న వాళ్లు దాడిని కొనసాగించారు. దెబ్బలు తట్టుకోలేని స్వీట్ హౌస్ ఓనర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ముగ్గురు అక్కడి నుంచి పరారీ అయ్యారు. సంఘటన స్థలానికి వచ్చిన పట్టణ పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆ వీడియోల ఆధారంగా యువతీ, యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# భూములపై హక్కులు కల్పించి పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలి



హన్మకొండజిల్లాప్రతినిధి:నవంబర్25(తెలంగాణపత్రిక)జిల్లా హసన్పర్తి మండలం భీమారం గ్రామం కత్తి గుట్ట కి సంభందించిన సమస్యల పై హసన్పర్తి తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మూడున్నర దశాబ్దాల క్రితం ఆగస్టు 21, 1985 వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భీమారం గ్రామం లోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుమారు 82 కుటుంబాలకు కత్తి గుట్ట ప్రాంతంలోని సర్వే నంబర్ 340, 354, 340/66 లో గల 70 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని అర్హులైన పేద కుటుంబాలకు 0.15 గుంటల చొప్పున ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ పుస్తకాలు మరియు శాశ్వత యాజమాన్య పత్రాలు, పహనీ లో పేర్లు నమోదు చేశారు. ఇట్టి భూమిలో వర్షాకాలం పంటలు పండిస్తూ, మరి కొందరు తమ ఆడపడుచులకు పసుపు కుంకుమల కింద భూమినీ రాసి ఇచ్చారు. 2014 లో తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్ లో తెలంగాణ పాసు బుక్కు కోసం మండలంలో పలుమార్లు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ ప్రాంతం మీదుగా ఓ ఆర్ ఆర్ రోడ్డు మంజూరు అవడంతో అప్పటి పాలకులు ఈ భూములను ఆక్రమించుకోవాలని 2017 లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వస్తుందని బూటకపు వార్తలు ప్రచారం చేసి అప్పటి ఎమ్మార్వో ఉమారాణి 12/01/2017 వ రోజున ఈ భూమి యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. దీనిపై మేమంతా స్పందిస్తూ అప్పటి కలెక్టర్ ని కలిసి మాకు న్యాయం చేయాలని పలుమార్లు గ్రీవెన్స్ సెల్ లో అప్లికేషన్స్ ఇచ్చాము. ఈ భూమి మీదుగా ఓ ఆర్ ఆర్ వెళ్లడం ద్వారా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు భూమి కోల్పోయిన వారికి నష్ట పరిహారం ఇచ్చారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్డ్ భూములు మీకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ భూములను నమ్ముకొనిఉన్నమాదళితకుటుంబాలకు ఈ భూమికి సంబంధించిన పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని మా శాసన సభ్యులకు తెలియ చేశాం. కానీ మాకు న్యాయం జరగ నందునమాఎర్లుధరణిలోనమోదుచేసిపట్టాపాసుపుస్తకాలుఇవ్వాలనికోరారు.ఈకార్యక్రమంలోగ్రామీణపేదలసంఘంఇల్లందశభన్బాబు,హనుమకొండజిల్లాకార్యదర్శిసిరిపెల్లిరాజయ్య,జయశంకర్జల్లకార్దర్శి భూ..పోరాటకమిటీఅధ్యక్షులుసంఘాలకోటేశ్వర్,సెక్రటరీసంఘామష్ ,కోశాధికారిసంఘాపల్లతరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు దక్కిన అరుదైన గౌరవం





సుల్తానాబాద్, నవంబర్-25 (తెలంగాణ పత్రిక): కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులు చండీఘర్ రాజ్ భవన్ లో హర్యానా గవర్నర్ తెలంగాణ రాష్ట్ర వాస్తవ్యులు బండారు దత్తాత్రేయ ను మర్యాద పూర్వకంగా కలసి దేశవ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకులలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కు గత 9 సంవత్సరాలలో 8సార్లు అత్యున్నతమైన బ్యాంక్ అవార్డు వచ్చిన విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణకు ఇంత గొప్ప పేరు తీసుకువచ్చిన బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు ను, వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ను, సీఈఓ సత్యనారాయణరావు, పాలకవర్గ సభ్యులందరినీ అభినందించి, అందరినీ శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి, ముప్పాల రాంచందర్ రావు, సింగిరెడ్డి స్వామి రెడ్డి, నరేష్ రెడ్డి, రవీందర్ గౌడ్, శ్రీగిరి శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, రమేష్ రెడ్డి, కమలాకర్,తిరుపతి రెడ్డి, కోటి, సాగర్, గోపాలరావు, సీఏ రమేష్, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపి

**- గ్రామాలలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలి**
**- రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,**



నవంబర్–25 (తెలంగాణ పత్రిక): రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్(ఐజి), పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారుల సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరును అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, రాబోయే ఎన్నికల సంబందించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ వివరాలు ఎస్ఐ అశోక్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్, కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, గ్రామాలలో, ప్రధాన కూడాళ్ళ వద్ద విజబుల్ పోలీసింగ్ ఉండాలని, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని అన్నారు. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని,అదేవిదంగాప్రజలతోమంచిసత్సంబంధాలుఏర్పరచుకుని ప్రతిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గంజాయి,మత్తు పదార్థాల, పీడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి ఉన్నారు.

# డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలామ్ లెజెండరీ-2024 రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్.

కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 25.డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 93 వ జయంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి పురస్కరించుకొని హైదారాబాద్ కు చెందిన అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు ఆదివారం రోజున హైదారాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సామాజిక, సంఘ సేవకుడు, రక్తదాన సంధాన కర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు డా.ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డు ను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ .సరోజనమ్మతో పాటు సినీ నటుడు నరేన్ తేజ్ పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉమ్మడి ఉత్తర తెలంగాణ జిల్లాలలో రక్తదానం పై కటుకం గణేష్ యువతలో విస్తృత అవగాహన కల్పించి, వేలాది మంది రక్తదాతలను స్వచ్ఛంధ రక్తదాతలుగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంధ రక్తదాతలచే రక్తదాన సంధాన కర్తగా నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వారు పేర్కొన్నారు. ఇదివరకే పలు రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన గణేష్ కు అబ్దుల్ కలాం లెజెండరీ అవార్డు అందించడం తమ సంస్థకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. గణేష్ ఆధ్వర్యంలో మరిన్ని సమాజహిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయనకు తమ లాంటి స్వచ్ఛంధ సంస్థలు వెన్నుదన్నుగా ఉంటాయని వారు తెలిపారు.అనంతరం అవార్డు గ్రహీత కటుకం గణేష్ మాట్లాడుతూ తన సేవలకు



గుర్తింపుగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు డా..ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ అవార్డు కు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేయడం సంతృప్తిని అందించిందని, రక్తదానం పై తాను మరిన్ని విస్తృత కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకున్నానని, తనకు సహకరిస్తున్న స్వచ్ఛంధ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.మాల ధారణం..నియమాలతోరణం.

# పరుశురాం ముత్య వివాహ వేడుకల్లో పాల్గొన్న మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 25 కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా జవర్గే నియోజకవర్గం మాల్ రోజ్ గ్రామంలో అప్పాజీ గారి సోదరుడు పరుశురాం ముత్య వివాహ వేడుకల్లో పాల్గొన్న మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శివానంద శ్రీపతి విట్టల్ ప్రతాపరెడ్డి విట్టల్ సోమేశ్ ధనరాజ్ కృష్ణ సునీల్ తదితరులు పాల్గొన్నారు



# తిరుపతి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకున్న మున్సిపల్ చైర్పర్సన్

**-గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్25.సోమవారం కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి తిరుపతి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో దైవ దర్శనం చేసుకోవడం జరిగింది,మాట్లాడుతూ,తెలంగాణ ప్రజలు, కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలు బాగా పండాలని,దేవుని మొక్కు తీర్చుకున్నారు,



# కొదురుపాక రహదారిపై ప్రయాణికులకు బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

**-బోయిని పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్..**

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 25:బోయినిపల్లి మండలం కొదురుపాక రౌండప్ బోర్డ్ చౌరస్తా సమీపాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ప్రయాణికుల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బస్ కోసం ఎదురుచూసే సమయంలో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ఏసీబీ వలలో నీటిపారుదల శాఖ అధికారి

**- కాంట్రాక్టర్ వద్ద 20,000 లంచం**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–25 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లాలో ఏసీబీ అధికారుల సోదాలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇటీవల కాలంలో అంతర్గాం ఎమ్మార్వో కార్యాలయం పై దాడులు మరువకముందే, పెద్దపల్లి కలెక్టర్ ఆఫీస్ కి



కూతపెట్టు దూరంలో ఉండే ఇరిగేషన్ శాఖలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి,తమ్ముడబోయిన శ్రీనివాస్ అనే కాంట్రాక్టర్ వద్ద ఎస్సారెస్పీ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నర్సింగరావు,ఎంబి రికార్డ్స్ కొరకు 20000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమణామూర్తి తన సిబ్బందితో కలిసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని విచారిస్తున్నారు.

# శబరిమలకు 4వ సారి మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసిన గొనె వీరేందర్ రెడ్డి గురుస్వామి

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా లోని, రేగడి చిలకమర్రి:
శబరిమలకు మహాపాదయాత్రగా ప్రతీ సంవత్సరం వెళ్లే భక్తులలో గొనె వీరేందర్ రెడ్డి గురుస్వామి ఈ ఏడాది నాలుగోసారి మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆశీస్సులతో, రేగడి చిలకమర్రి గ్రామం నుంచి 1200 కిలోమీటర్ల మేర పాదయాత్రగా బయలుదేరి, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. స్వగ్రామానికి తిరిగి వచ్చిన అనంతరం, వీరేందర్ రెడ్డి తన తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భాన్ని



పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అయ్యప్ప భక్తులు ఘనంగా ఆయనను సత్కరించారు. శాలువాతో సన్మానించడమే కాకుండా, భక్తులు ఆయన ఆధ్యాత్మిక అంకితభావానికి ప్రశంసలు అందించారు. సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దయతో, అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆశీస్సులతో మహాపాదయాత్ర విజయవంతమైంది. ఈ ఆధ్యాత్మిక యాత్ర మాకు సంతృప్తి, ఆనందాన్ని అందించింది. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా కుటుంబం మీద ఉండాలని కోరుకుంటున్నాం," అని చెప్పారు.

# వీధి కుక్కలతో రోజుకొక్కరికి గాయాలు

**-వీధుల్లోకి రావాలంటే వణికిపోతున్న ప్రజలు**

నియంత్రణ చేయడంలో పూర్తిగా విఫలమైన మున్సిపల్ అధికారులుమొన్న శాంతయ్య నేడు అబ్దుల్ ఖయ్యుమ్తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 25సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని సీతారాం నగర్ పరిధిలో వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.వారం రోజుల్లో ఇది రెండో ఘటన. ఆదివారం రాత్రి 7.00గంటల సమయంలో సీతారాం నగర్ లోని మార్కెట్ యార్డ్ ఎదురు సందులో ఆప్కారీ జీలానీ సాబ్ ఇంటి వద్ద మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుమ్ తన టూ వీలర్ వాహనంపై మిర్యాలగూడ రోడ్డు నుండి టీచర్స్ కాలనీ లోని తన ఇంటికి వెళుచుండగా వీధి కుక్క ఒక్కసారిగా దాడిచేసి గాయాలపాలై



ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నట్లు టీజేఏ ప్రెస్ క్లబ్ నందు తన ఆవేదన వ్యక్తం చేశారు.వీధి కుక్కల నియంత్రణలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిన్నారు. కుక్కలు ఎగబడి కరుస్తున్నా మున్సిపాలిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. పగలు,రాత్రి తేడా లేకుండా కుక్కలు దాడులు చేస్తుండటంతో కుక్కలు కనబడితే చాలు ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. హుజూర్ నగర్ మున్సిపల్ కేంద్రంలో ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట ఎవరో ఒకరు వీధి కుక్కల బారిన పడి గాయపడిన సంఘటన జరుగుతూనే ఉన్నాయి అయినా సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

# ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలి

**-చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాంతి కుమార్**

చేర్యాల, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక):చేనేత పరిశ్రమను ప్రభుత్వం పట్టించుకోకుండా పోయిందని చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల స్థితిగతులను వారు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేయడం కోసం సోమవారం చేనేత సహకార సంఘ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీజేపీ పాలనలో చేనేత పరిశ్రమ, చేనేత సహకార సంఘాల మనుగడ లేకుండా పోయిందని అన్నారు. నేడు నేతన్నలు దుర్భర జీవితాలను గడుపుతున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం చేనేత కార్మికులంతా సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనేక పథకాలు నిర్వీర్యం చేస్తూ చేనేత పరిశ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారికి చెల్లింపులు లేకపోవడం వల్ల ఈ చేనేత పనికి అందరూ దూరమవుతున్నారని అన్నారు. చేనేత సహకార సంఘాలకు చేయూతనియాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. చేనేత సంక్షేమ బోర్డుకు వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని ప్రతి కార్మికునికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందించాలని, నగదు బదిలీ కొనసాగించాలని, ఆరోగ్య బీమా, రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు బడుగు శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి ముష్యం నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట మావో, నాయకులు పాము బాల నర్సయ్య, వెంకటేశం, చక్రపాణి, రామచంద్రం, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ రూ. 6000 పెంచి కొత్త పెన్షన్ మంజూరు చేయాలి



**-వికలాంగుల అందరికీ అవసరమైన పరికరాలు అందించాలి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ఆరువేయిలకు పెంచి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పీఆర్డి జిల్లా నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ. 6000 కి పెంచి అమలు చేయాలని ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 12 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17ను విడుదల చేసింది దీన్ని వెంటనే రద్దు చేయాలి. 2015 కంటే ముందు ఇచ్చిన సదరం సర్టిఫికెట్స్ లను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రతినెల 5వ తేదీ లోపు పెన్షన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్లలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించి విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలయన్స్ కోసము లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని. ఎలాంటి నిబంధన లేకుండా వికలాంగులందరికీ ట్రై సైకిల్స్, చార్జింగ్ మొబైల్స్, బండ్లు, వినికిడి పరికరాలు ఇతర వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి నాయకులు తన్నీరు సాయిలు, కొమరవెల్లి నరసింహులు, కోరే శ్రీనివాస్, మైసయ్య, బాలలక్ష్మి, పుష్ప, మల్లికార్జున్, మధు, రాజయ్య, నవీన్, బాబు, కవిత, సత్యమ్మ, రాజు,రాములు, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా నవంబర్ 25): గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన అబ్బయ్య సేవలు మరువలేనివి అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ



అభివృద్ధిలో తన ముద్ర వేశారని అలానే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిషలు కృషి చేశారన్నారు. 2009లో తాను ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచిన సమయంలో అబ్బయ్యకు ఇల్లందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున టికెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య గారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## జగిత్యాల తారకరామానగర్ 47మరియు 48వ వార్డులలో 25లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



పట్టణ తారకరామానగర్ 47 48 వార్డులలో 25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాలజ్యోతి లక్ష్మణ్ ,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, ఏ ఈ శరన్, నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ట్రైబల్ జర్నలిస్టులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించాలిలి

### -టిడబ్ల్యూజే అధ్యక్షులు అశోక్ నాయక్పాలకురి



నవంబర్25(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా శిక్షణ తరగతులను జనగామ జిల్లా కూడా ను కలుపుకొని శిక్షణ తరగతులు ఇవ్వాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్(టిడబ్ల్యూజేఏ) జనగామ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్ సోమవారం జిల్లా డిపిఆర్ఓ శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు అశోక్ నాయక్ మాట్లాడుతూ... ఇటీవల రాష్ట్ర ప్రెస్ అకాడమి విడుదల చేసిన వరంగల్,హన్మకొండ,మహబూబాబాద్,ములుగు జిల్లాల్లో పని చేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు డిసెంబర్ నెలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే... కాగా ఈ జిల్లాకే కాకూడ ఉమ్మడి జిల్లాలో ఒకటైన జనగామ జిల్లా ను కలుపుకొని ఈ జిల్లా లో పని చేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు సైతం శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు.దీనికి జిల్లా డిపిఆర్ఓ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి జనగామ జిల్లాకు కూడా డిసెంబర్ నెలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో జిల్లా ట్రైబల్ జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చే విధంగా చూస్తానని అన్నారు.

## బొగ్గు గనుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేంద్రుడి సుడిగాలి పర్యటన

నస్పూర్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక): తెలంగాణలోని ఉమ్మడి అదిలాబాద్ కరీంనగర్ మెదక్ సిద్దిపేట ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం ఉదయం 6 గంటలకు ఇందారం క్రాస్ రోడ్ నుండి సుమారు 100 బైకులతో తానే స్వయంగా బైక్ నడుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్కే న్యూటెక్ మైన్ సందర్శించి పట్టభద్రులందరినీ కూడా ఎమ్మెల్సీ ఓటు పైన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గు గనుల ప్రధాన సమస్యలైనా సింగరేణిలో ఇన్కమ్ టాక్స్ తగ్గించాలని, ఇంటర్నల్ కార్మికుల అర్హతలను బట్టి సూటబుల్ జాబ్ ఇవ్వాలని, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆర్కే న్యూ టెక్ మైన్ లోపలికి దిగి పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఆల్ ఫోర్స్ జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రెగల్ల ఉపేందర్, జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి, మైదం రామకృష్ణ, ఉట్ల సత్యనారాయణ, అంబాల రాజ్ కుమార్, యూత్ నాయకులు శ్రవణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడిని కలిసి సన్మానించిన టీఎన్జీవోఎస్ బృందం



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 25తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మహేష్ టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాశెట్టి సుమన్ కుమార్ ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమన్ కుమార్ ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన మహేష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్రభాద్యులు పోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడికందుల సంజీవయ్య, కోశాధికారి టి.దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్ ,ఉమా కిరణ్, ప్రకాష్, జాన్ వెస్లీ, శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులు అన్ని కార్యాలయాల్లో నియమించండి



నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట మరియు చెన్నారావుపేట మండల తాసిల్దార్, ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లావర్కింగ్ప్రెసిడెంట్కల్లేపుప్రణీత్.నర్సంపేటనియోజకవర్గంవరంగల్ జిల్లా, నర్సంపేట మరియు చెన్నారావుపేట మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ప్రతి మండల ప్రభుత్వ కార్యాలయాలు మరియు గ్రామ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డు నియమించాలని తాసిల్దార్, ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ మాట్లాడుతూ: భారత రాజ్యాంగ బద్ధమైనటువంటి సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని మరియు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల మందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని మరియు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమంచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17. అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచగలరని కోరుతున్నాము.సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖ పరమైన అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్, నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు విజేందర్, ఉపాధ్యక్షులు సురేష్, చెన్నారావుపేట యూత్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### -110 దరఖాస్తుల స్వీకరణ

సిరిసిల్లజిల్లాప్రతినిధి,తెలంగాణపత్రికనవంబర్25:సమస్యపరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు కలిపి మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 50 శాఖకు, ఎంపీడీవో తంగళ్ళపల్లి 3, ఇల్లంతకుంట 2, వేములవాడ 2, వేములవాడ రూరల్ 1, ముస్తాబాద్ 4, రుద్రంగి 1, చందుర్తి 1, కోనరావుపేట 2, బోయిన్పల్లి ఎంపీడీవో కార్యాలయానికి 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 4, జిల్లా వైద్యాధికారి 2, ఆర్ అండ్ బీ 2, ఎస్ డీ సీ, ఉపాధి కల్పన శాఖకు 8, మున్సిపల్ సిరిసిల్ల 2, డీపీ ఆర్ఈ, ఎక్సైజ్, నీటి పారుదల శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, డీఆర్డీఓ, జిల్లా పశివైద్యాధికారి ఒకటి చొప్పున, విద్యాశాఖకు 2, గనుల శాఖ 1,సెస్ 2, జడ్పీ సీఈవో 1, డీబీసీడీఓ 1 వచ్చాయి.ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యమ్ జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి గా దేవపంగు బాబు మాదిగ నియామకం

### -ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు గాదే రమేష్



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 25 మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా సీనియర్ జర్నలిస్ట్ దేవపంగు బాబును నియమిస్తూ సోమవారం జిల్లా అధ్యక్షులు మొగులూరి వెంకయ్య మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ ఆదేశాల మేరకు కమిటీ విస్తరణలో భాగంగా ఈనియామకం జరిగినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. తన నియామకంనకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగకు, జిల్లా అధ్యక్షులు వెంకయ్య మాదిగకు, నియోజకవర్గ అధ్యక్షులు రవీందర్ మాదిగ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్సిసి విద్యార్థులకు రిజర్వేషన్ కల్పించాలి

### - సీనియర్ న్యాయవాది శ్రీనివాసరావు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25:ఎన్ సి సి విద్యార్థులకు ప్రతి రంగంలో రిజర్వేషన్ కల్పించాలని సీనియర్ న్యాయవాది ఈక శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్ సి సి దేశభక్తికి మారుపేరని అలాంటి విద్యార్థులకు ప్రభుత్వం చేపట్టే ప్రతి ఉద్యోగంలో కాంటాక్ట్ అయినా, ఔట్సోర్సింగ్ అయినా, ప్రభుత్వ ఉద్యోగమైన విద్యా, వైద్యా, న్యాయశాఖ తదితర శాఖలలో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. దీంతోపాటు ప్రతి రాష్ట్రంలో ఎన్ సి సి విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేయాలని ఎన్ సి సి క్యాండెట్లకు హెల్త్ ఇన్సూరెన్స్, బీమా సౌకర్యాలు ప్రభుత్వంకల్పించాలన్నారు. పేద విద్యార్థులకు ఇంటి స్థలాలకు కేటాయించాలని, ఎన్ సి సి విద్యార్థులకు బస్సు, రైలు లలో ఉచిత ప్రయాణం కల్పించాలని, సామాజికంగా వెనుకబడ్డ విద్యార్థులకు రిజర్వేషన్ ప్రత్యేకంగా అమలు చేయాలని పేర్కొన్నారు. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ అమలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.

## అక్రమ వెంచర్ నిర్వహణపై కలెక్టర్ కు: 2వ కార్పొరేటర్ ఫిర్యాదు



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 25నిజామాబాద్ నగర శివారులోని రెండవ డివిజన్ పరిధిలో మాణిక్ బండారు శివారు ప్రాంతల్లో అక్రమ వెంచర్ల ఏర్పాటుతో ప్రభుత్వ విలువైన స్థలాలు అన్యక్రాంతమవుతున్నాయి. గాంధ్ర వెంచర్ నిర్వాహకుడు 250 ఎకరాల వెంచర్ను ఏర్పాటు చేసి వ్యవహరిస్తున్నారని స్థానిక రెండవ డివిజన్ కార్పొరేటర్ రాయసింగ్, ఇతర గ్రామస్తులు కలెక్టరేట్కు వచ్చి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ నగర కార్పొరేషన్ విస్తరణ నుడా ఏర్పాటుతో విలీన గ్రామాలకు ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి ఫండ్ కింద కేవలం ఆ ఫండును కేవలం గ్రామాలకు చెందిన రోడ్లు ఇతర మౌలిక వసతుల కోసం మాత్రమే ఈ నిధులు వినియోగించుకోవల తప్ప ప్రైవేట్ వ్యక్తులు వెంచర్ల లాంటివి ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం ద్వారా విడుదలైన 10 కోట్ల రూపాయలతో ఏకంగా ఆ వెంచర్లు బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారని కార్పొరేటర్ తో పాటు గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించారు. ఈ గంధ్ర వెంచర్ నిర్వాహకుడు ప్రేమ్ సాగర్ ఇంతటితో ఆగకుండా చుట్టుపక్కల ఉన్న ఇరిగేషన్, ఎండోమెంట్ భూములను కూడా కబ్జా చేసి మరి వెంచర్ల విస్తరణ చేపడుతున్నారని దీనిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని వెంచర్ ఏర్పాటుచేసిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

### -కాంగ్రెస్ యువజన నాయకులు ఓరుగంటి అనిల్ కుమార్

నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట వాసవి కళ్యాణ మండపంలో 23-11-2024 రోజున నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై మరియు ప్రభుత్వ అధికారుల పట్ల పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలకు ద్వేషం,దిక్కార బావాన్ని కలిగించేలా ప్రజలు పోలీస్ స్టేషన్లను ముట్టడించాలని ధర్నాలు, రాస్తా రోకోలు చేయాలని దానికి తానే బాధ్యత వహిస్తానని పోలీస్ అధికారులు అవినీతిపరులంటూ, అక్రమాలు చేస్తున్నారంటూ ఉన్నత స్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి అధికారుల పట్ల హీనాతి హీనంగా ప్రభుత్వ అధికారులను కించపరుస్తూ మాట్లాడుతూ.... ప్రజలను హింసను ఆశ్రయించేలాగా,ప్రజా అశాంతికి దారి తీసేలాగా చర్యలు చేస్తున్నాడు కావున ఈ చర్యల ద్వారా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి అని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల యువజన నాయకులు ఓరుగంటి అనిల్ కుమార్ నర్సంపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

## పశుసంవర్ధక శాఖఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



దుబ్బాకప్రతినిధి,నవంబర్,25(తెలంగాణ పత్రిక)దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ నిహారిక మాట్లాడుతూశిబిరంలో 28 పశువులకు చూడి పరీక్షలు,గర్భ కోష వ్యాధుల నివారణ చికిత్సలు, 35 పశు వులకు నట్టల నివారణ మందులు,టీకాలు పంపిణీ చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ మౌనిక,దుబ్బాక ఎంపీడీవో భాస్కర్ శర్మ ,గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి సత్తార్, గోపాలమిత్ర బాబు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది శంకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ మాలల ఆత్మీయ సమ్మేళనం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 25): మండల కేంద్రమైన కొనిజర్లలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా ముఖ్య సలహాదారులు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు మోటపోతుల బాబురావు అధ్యక్షతజరిగింది.నిర్వాహకులుకొనకంచి మోష తలారి రాములుకాశీ మల్ల సతీష్ పోతురాజు ప్రసాదు పోతురాజు సురేష కాలవకట్ల వెంకటరత్నం కొనకంచి శాంత కుమార్ తదితరుల ఆధ్వర్యంలో మాలల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగాజిల్లా నాయకులు సాగర్జనకు సమయత్వం చేయటం జరిగింది.

## మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యోగ సంఘం నాయకుల డిమాండ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. గంగారం మండల ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం, గంగారం మండలంలోని, మర్రిగూడెం గ్రామంలోని, పుల్సాం వారి గుంపు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న, సంద్ర ఉపేందర్ (45), ఉదయం తన స్వగృహం బయ్యారం మండలం, కొత్తపేట గ్రామం నుండి పాఠశాలకు బయలుదేరి వస్తున్న క్రమంలో, బావురుగొండ మూలమలుపు వద్ద వెనుక నుండి వస్తున్న లారీ డీ కొట్టడంతో, అక్కడికక్కడే మృతి చెందాడు. ఉపేందర్ కు ఇటీవల డీఎస్సీ 2024లో ఉద్యోగం సాధించాడు. మృతుడికి భార్య స్వప్న, కుమారుడు ప్రేమ తేజ్, కూతురు శాన్విత ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# పత్తేపురం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి



పాలకుర్తి/తొర్రూరు : తెలంగాణ పత్రికబీపాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూర్ మండలం పత్తేపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నామని తెలిపారు.ధాన్యం కొనుగోలుల్లో మిల్లర్లు రైతులు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు.వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ధాన్య%శీ% కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,తొర్రూరు పట్టణ యూత్ అధ్యక్షుడు బసనబోయిన మహేష్, నిరంజన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, హనుమండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, ఫతేపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఇట్టే ప్రభాకర్ రెడ్డి, పెద్ది ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలి.కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలి

### వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు నారాయణ్ రెడ్డి వినతిపత్రం అందజేత





**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి కి వికలాంగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరెడ్డు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000లకు పెంచుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా హామీలు అమలు చేయకపోవడం విచారకరమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు విషయంలో కాలయాపన చేయడం వికలాంగుల పట్ల అసమంజసమైన తీరు అని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించి, కొత్తగా పెన్షన్ పొందదలచిన వారికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జే స్వరాజ్య పార్టీ బర్ల ఆంజనేయులు, డీస్పీ పార్టీ రవిందర్, వికలాంగుల సంఘం ఎన్పిఆర్డి మద్దతు ప్రకటించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షురాలు తాళ్ల నిర్మల, బాలమణి నర్సింహులు, రవిందర్, రఘువీర్, మల్లేష్,
జంగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వికలాంగుల న్యాయమైన హక్కుల సాధన కోసం పెన్షన్ పెంపు, నూతన పెన్షన్ మంజూరు, ప్రత్యేక సంక్షేమ శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నవాబుపేట పోలీస్ స్టేషన్ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు






**తెలంగాణ పత్రిక ప్రతినిధి 26** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర బృందం ఐపీఎస్ అధికారుల శిక్షణ పర్యటన భాగంగా నిన్న సోమవారం తీగలపల్లి గ్రామంలో ట్రైనీ ఐపీఎస్ అధికారులు సామాన్య మనుషుల్లాగా గ్రామంలోని రోడ్లను స్వయంగా తమ చేతులతో చీపుర్లు పట్టుకొని తమ వంతు శ్రమదానం నిర్వహించారు అనంతరం నవాబుపేట పోలీస్ స్టేషన్ను సందర్శించారు. నవాబుపేట పోలీస్ సిబ్బంది కేంద్ర ట్రైన్ ఐపీఎస్ అధికారులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు అధికారులతో ముచ్చటించి కార్యకర్తలు ఎలా సాగుతున్నాయో తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ మెరుగైన ప్రమాణాలతో ముందుకు సాగుతుందని,నవాబుపేట ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ ఐపీఎస్ లు గోపీనాథ్,కుమార్, శుభం, సౌమ్య మిశ్రా, విశాఖ గుప్త, అష్టోష్ గుప్తాలతో పాటు ఏఎస్ఐ జనార్ధన్ శెట్టి నాయక్ పిసి హుస్సేన్ పీసీ భాస్కర్ పిసి జావిద్ పిసి తీగలపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ నరేందర్ స్కూల్ హెడ్మాస్టర్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నేతి కోపుల ఆశన్న గ్రామస్తులు తదితరులు

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,



**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 25:**ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మృతుని కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం



**చిన్నకోదూరు, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక ):**
చిన్నకోదూరు మండలం రామంచ గ్రామంలో అంబరాజు నరసయ్య అనే వ్యక్తి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న
కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి, 2000వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అయన వెంట కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు

# బీసీ ల శక్తి ఎంటో తొందర్లోనే చూపిస్తాం-బర్క కృష్ణ

### బీసీల ఇక మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైంది -ప్రశాంత్ ముదిరాజ్

### బీసీ సేన నందిగామ మండల నూతన కమిటీ..



**తెలంగాణా పత్రిక:- షాద్ నగర్ నవంబర్ 26** సోమవారం నందిగామ మండల కేంద్రంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు మేక్కొండ నరేష్ ఆధ్వక్షతన బీసీ సేన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది నందిగామ కృష్ణ ఆధ్వర్యంలో నందిగామ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నందిగామ మండల కమిటీ అధ్యక్షుడిగా ఆంజనేయులు ఉపాధ్యక్షులుగా రాఘవేందర్ చారి నియమించడం జరిగిందిఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ గారు హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మరియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు మాట్లాడుతు బీసీ లు రోజు రోజుకి పూర్తిగా వెనుకబడి పోతున్నారని బీసీ లు ఇప్పటికైనా మేల్కోవాలని దేశం అంతటా బీసీ లు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బీసీ లు మౌనం వీడాల్సిన సమయం ఆసన్న మైందని వారు అన్నారు బీసీ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని
రంగాలలో 50 % రిజర్వేషన్లు కేటాయించాలని వారు అన్నారు బీసీ లు ఐక్యం అయ్యి తిరగబడితే ఏ పార్టీలు తట్టుకోలేవని బీసీ లను చిన్నచూపు చూడొద్దని వారు హెచ్చరించారు బీసీలశక్తి ఎంటో తొందరలోనే చూపిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు సతీష్,గిరిరామ్ చందర్,శివ కుమార్ చారి,మల్లేష్ యాదవ్,బాలకృష్ణ,రాము,రాము చారి,అరవింద్,శ్రీను,మల్లేష్, రాకేష్,రాజశేఖర్, రామకృష్ణ,ప్రవీణ్,శంకర్,రాఘవేందర్,మని చారి,శ్రీకాంత్ నరేష్ గౌడ్,కుమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక. గ్రీవెన్స్ 34 దరఖాస్తులు స్వీకరణ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25: తెలంగాణ పత్రిక** సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ..సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు ప్రతీ వారం వచ్చే వినతులను ...
ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు .క్షేత్ర స్థాయిలో
ఆర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని
ధరణి- 16 పెన్షన్ -3, ఉపాధి కోసం- 2
ఇతర సమస్యలు-13 దరఖాస్తులు ఉన్నాయి.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సత్యం



**గంగాధర టౌన్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):**గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ( శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశామని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తూనియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్,రుద్ర మల్లేషం, పెంచాల చందు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్యా, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోడ్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,మేర్గ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం







**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** గూడూరు మండలం లోని మాట్వాడ గ్రామంలో, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో, ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు నిర్వహించారు. ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ రాము, డాక్టర్ శ్రీనాథ్ లు హాజరై, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన, సెమెన్ అందుబాటులో ఉన్నది. దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ శిబిరంనకు గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండీ. జహంగీర్, గోపాల మిత్రులు, ఏ. భాస్కర్, ఏ. వెంకన్న, ఎం. సురేష్, గ్రామ రైతు సోదరులు హాజరైనారు. ఈ శిబిరంలో 102 పశువులు రాగా, 38 ఎదకు రానివి, 36 దూడలకు నట్టల నివారణ మందులు, 12 గర్భకోశ వ్యాధులు, 2 కృత్రిమ గర్భధారణ చికిత్సలు జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి

### ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ కులస్తులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్



వెల్దుర్తి నవంబర్ 25: తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం మండల అధ్యక్షులు సురుపు మహిపాల్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. మాలకులస్తులు రాజకీయంగా ఎదిగినందున ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో భట్టివిక్రమార్క, దేశంలో కర్గే మాలకులస్తుడు కావడం వల్ల ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మొట్టమొదటిగా రిజర్వేషన్ అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికీ దాని మాటే ఎత్తడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ అమలు చేసి దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా నాయకుశెట్టిపల్లి యాదగిరి, కొమ్మ షేకులు, మండల నాయకులు బాలకృష్ణ ,మండల అధ్యక్షుడు మహిపాల్ మాదిగ,ఉపాధ్యక్షులు రమేష్ మాదిగ, ప్రదీప్ మాదిగ , నాగరాజు మాదిగ, కార్యదర్శి ప్రశాంత్ మాదిగ , సుధాకర్ మాదిగ ప్రవిన్ మాది, శంకర్ మాదిగ, కార్యవర్గం సభ్యులు సుర్య గంగులు మాదిగ , సంజవులు మాదిగ , మాదిగ బాలు మాదిగ, బిక్షపతి మాదిగ,తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ..సిసీయస్ ఏసీపీగా, భాధ్యతలు స్వీకరించిన యండి.సర్వర్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 25): సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీసీఎస్ ఏసీపీగా యండి.సర్వర్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు.
అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి ఖమ్మం సీసీఎస్ కు బదిలీపై వచ్చారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నూతన కమిటీ ఎన్నిక

**తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 25 :** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫౌండర్, నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్,తెలంగాణ స్టేట్ చైర్మన్ బుర్ర రమేష్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నల్గొండ డివిజనల్ పరిధి ఎన్ హెచ్ఆర్ సి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర మహిళా వింగ్ గుగులోతు కమల భాయ్,హన్మకొండ జిల్లా చైర్మన్ మహమ్మద్ అసిఫ్ సమక్షంలో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ల సమక్షంలో నల్గొండ డివిజన్ నూతన కమిటీనీ నియమించారు. నల్లగొండ డివిజనల్ చైర్మన్ గా అనుములపూరి జానకిరాములు,వైస్ చైర్మన్ గా బిపంగు కిరణ్ కుమార్,జనరల్ సెక్రెటరీగా చింతపల్లి వెంకటేశ్వర్లు,సూర్యాపేట జిల్లా మహిళా విభాగం చైర్మన్ గా బొజ్జ మెరిల్ల సూర్యాపేట జిల్లా మహిళా విభాగం చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ సంబంధించినటువంటి పూర్తి బాధ్యతలను అప్పగించారు. డివిజనల్ కన్వీనర్ గా విపూరి పరంకుశం,మాజీ డివిజనల్ జనరల్ సెక్రెటరీగా గుండె జనార్ధన్,జిల్లా చైర్మన్ బండ్ల రమేష్,నల్గొండ జిల్లా చైర్మన్ చింతమల్ల గోవర్ధన్,హ్యూమన్ వింగ్ డివిజనల్ చైర్మన్ మాదాను స్వప్న, నల్గొండ డివిజనల్ సెక్రెటరీగా బి.సునీత,డివిజనల్ వైస్ చైర్మన్ జోత్స్న,ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిల్లా కర్ణాకర్,నల్లగొండ డివిజనల్ కన్వీనర్ కృష్ణమూర్తి,నల్లగొండ జిల్లా కార్యదర్శి వెంకన్న,డివిజనల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ మాచర్ల



సైదులు తదితరులు పాల్గొన్నారు.నల్గొండ డివిజన్ జనరల్ సెక్రటరీగా పని చేసిన గుండెజనార్ధన్ ను ఘనంగా సన్మానించారు.గతంలో డివిజన్ చైర్మన్ గా మొహిద్దీన్ పాషా గౌరవ సభ్యునిగా కొనసాగనున్నారు. కేటాయించిన బాధ్యతలను నిస్వార్ధంగా నిర్వహించాలని అన్నారు.సమాజం, పెద్దల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలన్నారు.సమాజానికి అనేక రకాలైనా సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.ఆర్గనైజషన్ లో పని చేస్తున్న ప్రతి ఒక్కరు మంచి క్రమశిక్షణ, సేవా భావం కలిగి ఉండాలన్నారు.లీగల్ పరంగా మన హక్కులు మనం కాపాడాలని, మన చుట్టూ ఉన్న సమాజంలో ఏ రకమైన ఇబ్బందులు ఉన్న మేము ఉన్నామన్న వారికి భరోసా ఇస్తూ ప్రత్యేకంగా చట్టాన్ని అందరు గౌరవిస్తూ ఒక బలమైన లీగల్ ప్రోసెసర్ తో ముందుకు సాగాలన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పని చేయాలని కోరారు.ఎన్నో ఫేక్ సంస్థలు పుట్టుకోస్తున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)**హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని (ఎం జె ఎఫ్) వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందించారు గత ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం (ఎం జె ఎఫ్) కమిటీ కి ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో (ఎం జె ఎఫ్) మండల అధ్యక్షుడు సందెల రాజు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, ఎర్ర కుమార్, జన్ను అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ,

లబ్ధిదారులకు అందజేసిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్లలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గానికి సంబంధించి చెక్కులు మంజూరు కాగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై..అందజేశారు. మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని మండలాల నుంచి 25 మందికి మొత్తం రూ. 5 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ.. సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, అంతా ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ



చైర్మన్ దేవరపల్లి అనంతరెడ్డి, బోనకల్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు సీతారాములు, మేఘుటి శ్రీనివాస యాదవ్, జూలకంటి సంజీవరెడ్డి, మందడపు శ్రీనివాసరావు, రావులపాటి శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, మైనారిటీ నాయకులు మాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి ..

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం..**

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 25)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం



చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను కొందరు దుండగులు కావాలనే ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు ఇలాంటి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షిస్తే మరోమారు ఇలాంటి సంఘటనలు పునఃరావృతం కావని వారు అన్నారు దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు తుమ్మల సాయికుమార్ పిట్ల రఘు జంగ రాకేష్ తోడెటి సుదర్శన్ గాదం శంకర్ దోసల శంకర్ నల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కంకర టిప్పర్లను అడ్డుకున్న రాంపూర్ కాంగ్రెస్ నాయకులు

**అనుమతులు లేకుండా రాంపూర్ మంజీరా మెటల్ ఇండస్ట్రీలో అక్రమ బ్లాస్టింగ్ తో గ్రామస్తులు భయాందోళన...?**

**జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని గ్రామస్తుల ఆందోళన. ..!!**





**కొల్చారం నవంబర్ 25: తెలంగాణ పత్రిక** కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామ శివారులోని మంజీరా మెటల్ ఇండస్ట్రీస్ కంకర మిషన్ లో అనుమతులు లేకుండా అక్రమ బ్లాస్టింగ్లు చేస్తున్నారని వెంటనే బ్లాస్టింగ్లను నిలిపివేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిటి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు కంకరటిపర్లము సోమవారం అడ్డుకున్నారు. కాలం చెల్లిన అనుమతులతో రాంపూర్ లో మంజీరా మెటల్ ఇండస్ట్రీ నడుపుతున్నట్లు కాంగ్రెస్ నాయకుల ఆరోపించారు. 22 సంవత్సరాల క్రితం గ్రామంలో మంజీరా మెటల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కంకర మిషన్ ఏర్పాటు చేసిన సమయంలో గ్రామస్తులకు ఇండ్ల నిర్మాణం కోసం సగం ధరకే కంకర , డస్ట్ ఇస్తామని ఒప్పుకున్నారు కానీ గత కొన్ని రోజులుగా కంకర మిషన్ యజమాని కంకర మిషన్ ను ఇతర వ్యక్తులకు లీజుకి ఇచ్చి అధిక ధరకు కంకర ను అమ్ముకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్లు చేస్తూ ప్రమాదాల కారణమవుతున్నట్లు కాంగ్రెస్ నాయకుల ఆరోపించారు. కంకర మిషన్ నుండి వే బిల్లు లేకుండానే కంకరణ తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదు అన్నారు. వెంటనే సంబంధిత మంజీరా మెటల్ ఇండస్ట్రీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమూర్తి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షికోత్సవ రథయాత్రకు

**కరెంట్ తీగల ఇబ్బందిపై విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం**

**కొడిమ్యాల నవంబర్25. (తెలంగాణ పత్రిక )** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం డిసెంబర్ 4,5,6 లో భాగంగా డిసెంబర్ 6.వ తేదీ రోజున గ్రామంలోని ప్రధాన రహదారిలో స్వామివారి రథయాత్ర (ఊరేగింపు) విషయం కొడిమ్యాల విద్యుత్ శాఖ అధికారులు ఏ డి.మహేందర్,ఏ ఈ.రఘునాథ్,సబ్ ఇంజనీర్ మధుకర్ రెడ్డికి సబ్ స్టేషన్ నందు ఆలయ నిర్మాణ కమిటీ తరపున ప్రధాన రహదారి(మెయిన్ రోడ్డు) పై విద్యుత్ తీగల వలన ఇబ్బంది కలుగుతున్నందున విద్యుత్ తీగల ఎత్తు పెంచుట కొరకై విద్యుత్ అధికారులని సంప్రదించి వినతి పత్రం అందజేయడమైనది.ఇట్టి కార్యక్రమానికి విద్యుత్ శాఖ వారు సానుకూలంగా స్పందించి.రథయాత్రకు అన్ని విధాలుగా సహకరిస్తామని



తెలియజేసినారు. విద్యుత్ అధికారులకు ఆలయ నిర్మాణ కమిటీ. ఆలయ అర్చకులు భక్తులు దాతలు కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ, అర్చకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ తెలిపారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన

**మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి,జర్నలిస్టు రమణ గౌడ్**

**తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**కేశంపేట మండల కేంద్రానికి చెందిన సిరిగిరి జంబులమ్మ సోమవారం అకాల మరణం చెందారు. ఈ విషాదకర ఘటనపై స్పందించిన మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి,కేశంపేట మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, విశాల శ్రావణ్ రెడ్డి రూ. 5000/-గుండ్రాతి రమణ గౌడ్ రూ.5000/- అందజేశారు.బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి పక్షాన తమ వంతు సహాయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంచే కృష్ణయ్య, గంజాయి దశరథ్, మారం వెంకటయ్య,



శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.బాధిత కుటుంబానికి అందించిన ఈ సహాయం, గ్రామస్తుల సానుభూతి మరియు మానవత్వం వెలుగు చూపించింది.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత ఉపాధి శిక్షణ అవగాహన కార్యక్రమం..



**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 25)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి మేడం ఆధ్వర్యంలో ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వి.విజయలక్ష్మి అధ్యక్షతన ప్రతిమ ఫౌండేషన్ వారి ఉచిత శిక్షణతో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ మరియు టాటా స్ట్రైవ్ సమన్వయంతో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణతో పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్ర ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ %ూ%.వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఇందులో భాగంగా 1.ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ఫీల్డ్ ఏసి టెక్నీషియన్, సోలార్ పీవీ ఇన్ స్టాలర్ (బాలులకు ),2. టైలరింగ్, హెూమ్ హెల్త్ హెడ్,(బాలికలకు) ఇలాంటి సదవకాశాలను వినియోగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఆసక్తిగల విద్యార్థులు 7013882822 సంప్రదించగలరని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా,,ఎం. ప్రభాకర్ , ఐక్యూ ఏసీ, కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు,టీఎస్ కేసి కన్వీనర్ డాక్టర్. జె. శ్రవణ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ పి. ధర్మపూరి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె. వి బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్,మహేష్,శైలజ, రాములు,మహేష్, జగన్నాధం,శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, లక్ష్మీ, లావణ్య,జహంగీర్, నదీముద్దీన్, కవిత తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి లో బీసీ ల సమరబేరి సభ కార్యక్రమం





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 25)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నుండి ఈ రోజు హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగిన బీసీ ల సమరభేరి సభలో భాగంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎక్స్ ఎంపీ కృష్ణయ్య, ను కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు, జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి సంబు ఇలేందర్, కలిశారు. ఈసందర్బంగా కృష్ణన్న మాట్లాడుతూ బీసీ ల హక్కులకోసం గట్టిగా పోరాడాలని చెప్పారు. త్వరలోనే రాజన్న సిరిసిల్లా జిల్లా పర్యటన చేస్తానని చెప్పడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసి ఏమీ లేదు

## - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)**రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో రైతులకు చేసేది ఏమీ లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను కౌశిక్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎంతసేపు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసింది అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, ప్రజల సంక్షేమ కోసం అభివృద్ధి కోసం నాడు ప్రభుత్వం తాపత్రయపడిందని గుర్తు చేశారు. అలాగే ఆస్తులు కూడా ఎన్నో నిర్మించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉపయోగం లేదు అని మంత్రి పేర్కొనడాన్ని కౌశిక్ ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే లక్షలాది ఎకరాలకు సాగునీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. 6 గ్యారంటీరా పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. మంత్రి పొన్నం తులం బంగారం, పింఛన్ల పెంపు వంటి వాటి ఊసు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. ఏడాది కాంగ్రెస్ పార్టీ నిన్ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే మంత్రికి కనిపించడం లేదా? అని అన్నారు. అందరూ రైతులకు రుణమాఫీ కాలేదని కొందరికి మాత్రమే జరిగిందని, దీనిపై గతంలో మంత్రి హరీష్ రావు కూడా సవాల్ చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యానికి లో పేర్కొన్న రైతు భరోసా ఇక్కడికి పోయిందని ప్రశ్నించారు. యాసంగిలో నీరందక వేలాది ఎకరాల్లో పంటలు నిండిపోయిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కెసిఆర్ హయాంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజలు కొనుగోలు చేశారని, కరోనా కష్టకాలంలోనూ ధాన్యం కొనుగోలు చేశారని గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఎకరంలో కూడా పంట ఎండి పోలేదని 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చారని అన్నారు. రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితిని, వ్యవసాయం పరిస్థితిని మార్చింది కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ వల్లే నేడు వ్యవసాయ భూముల ధరలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. శ్రీరామ్ సాగర్ ద్వారా గతంలో ఎప్పుడు నీళ్లు వస్తాయో ఎప్పుడు రావో తెలియని పరిస్థితి ఉండేదని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతులు 3 పంటలు కూడా కొన్నిచోట్ల పండించారని అన్నారు. సాగునీటికి తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పోయింది అన్న బాధ పొన్నంకు కలుగుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్లు ప్రతిపక్షంగా లేదా? కేవలం అబద్ధాలతోనే కదా అధికారంలోకి వచ్చారు అని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ అబద్ధాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన అన్నారు. ఇకనైనా మంత్రి పొన్నం తప్పుడు ఆరోపణలు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పాలనకు సమాధి కట్టేందుకు రైతులంతా వెహికలతో ఎదురుచూస్తున్నారని కౌశిక్ అన్నారు.




## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత



**నంగునూరు/సిద్దిపేట, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):**మరమ్మతు పనులలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలము లోని అన్ని గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సిద్దిపేట పట్టణ ఏడీఈ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాలమాకుల గ్రామంలోని 132 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. దీనికోసంనంగునూరు మండలంలోని అన్ని గ్రామాలకు మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు నంగునూరు మండలం లోని ప్రజలు, రైతులు, పరిశ్రమల విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తికి గాయాలు



**చేర్యాల, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక):**ద్విచక్ర వాహనంపై వెళ్తూ మరొక వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనలో కందుల నరసింహులు అనే వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని గురజకుంట క్రాసింగ్ వద్ద సోమవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బచ్చన్నపేట మండలం దబ్బగుంటపల్లికి చెందిన నరసింహులు ద్విచక్ర వాహనంపై సిద్దిపేట నుండి చేర్యాల వైపు వస్తున్న క్రమంలో మరో వాహనాన్ని ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. చేర్యాలలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం సిద్దిపేటకు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు.

# కాంట్రాక్ట్ ఏ.ఎన్.ఎం లను రెగ్యులర్ చేయాలి.!

## -రాత పరీక్ష లేకుండ రెగ్యులర్ చేయాలని డిమాండ్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం,ఈ.సీ.ఎ ఎన్.ఎం, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎం, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎం, హెచ్.ఆర్డి ఏఎన్ఎం లు, అన్ని రకాల ఏ.ఎన్.ఎం లను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున హనుమకొండ, వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయాల ముందు "ధర్నాలు" చేసి హనుమకొండ, వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్, నాయకులు జే. సుధాకర్ తెలిపారు. వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న యాద నాయక్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తేది:02-09-2023న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని, ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండ రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యావేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగాకాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే ఈ కమిటీని ఏఎన్ఎం లతో సమావేశపరిచి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని,సర్వీస్ వెయిటేజీ 50 మార్కులకు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్ల సంఖ్యను పెంచాలని,ఎక్స్ గ్రేషియా,ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామని,మా న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల దశలవారీ ఆందోళన పోరాటాలు చేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జే సుధాకర్, సుజాత, సరోజ, చంద్రకళ, ప్రభావతి, సాంబలక్ష్మి, మంజుల,పుష్పలత,విజయ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన కత్తి కార్తిక గౌడ్

### .అండగా ఉంటా అధైర్య పడొద్దు



**దుబ్బాక ప్రతినిధి,నవంబర్25(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త దొంతన్నగారి దుర్గయ్య, చెలుకల నర్సారెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అండగా ఉంటా అధైర్య పడొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రభాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామాలను ఐటీడీఏ పీవో పర్యటించాలి...

## ఆదివాసి సమస్యలను పరిష్కరించాలి...

## జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

**వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 25**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ ఆవరణంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కమిటీ సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాయి హాజరై మాట్లాడుతూ. ఆదివాసి గ్రామాలను గాలికి వదిలేశారని,ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది అన్నారు, ఎటునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గ్రామాల్లో పర్యటించి. ఆదివాసి భూ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల భూములను వలస గిరిజనేతలు దౌర్జన్యంగా ఆక్రమించు కుంటున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో కనీసం చిన్న పిల్లలకు విద్య బోధన నేర్చుకునే అంగన్వాడీ భవనాలు కూడా లేవని,ఆదివాసీ బిడ్డలను విద్యకు దూరం చేస్తూ మళ్ళీ అంధకారంలో నెట్టేస్తున్నారని ఆయన అన్నారు. ఇది కేవలం ప్రాజెక్ట్ అధికారి ఆదివాసీ గ్రామాలను పర్యటించి సమస్యలను తెలుసుకోకోపోవడం వల్లే అని ఆయన ఆరోపించారు. ఐదు షెడ్యూల్ ప్రాంతంలో జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీలు ఉద్యమించాలని లేదంటే గిరిజనేతరులు ఆదివాసి చట్టాలను పాతర పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల భూ సమస్యలపై ఎటునాగారం ఐటిడిఏ స్పందించి ఆదివాసీ సమస్యల పై శ్రద్ధ చూపాలని అన్నారు. లేని పక్షంలో ఆదివాసీ సమస్యల పై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసెంట్ పూనెం ప్రతాప్ నాయకులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ

**సుల్తానాబాద్, నవంబర్-25 (తెలంగాణ పత్రిక):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్ లో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ కార్యక్రమంలో భాగంగా అర్చకులు సుంపటం కార్తీక్, రవీందర్, దత్తాత్రేయ, కార్తీక్ ల సారధ్యంలో ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, లక్ష్మీ గణపతి హెూమం అనంతరం అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూపం దీపం,మహా నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనము అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు, అయ్యప్ప మాలధారులకు దేవాలయ కమిటీ సభ్యులు నల్లవెల్లి సతీష్ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, భవ్యమైన మందిరంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ యొక్క విశిష్టతను తెలుపుతూ దేవాలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కరుణాకటాక్ష కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని ప్రార్థించారు. అలాగే భక్తులు, దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షులు శనిగరపు శంకరయ్య, మిట్టపల్లి మురళీధర్ గురుస్వామి, మాటేటి శ్రీనివాస్ గురు స్వామితోపాటు అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్



**(తెలంగాణ పత్రిక )నవంబర్ 25** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో,నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ రాహుల్ రాజ్ తో హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా లోని హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి , నర్సాపూర్ పట్టణంలోని 5 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. లింగ్ సాన్ పల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈపిఆర్ నరసింహులు , ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తాహాసిల్దార్ సింధూ రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన విజయోత్సవాలపై సారథి కళాకారుల కళాయాత్ ప్రదర్శన

**తెలంగాణ పత్రిక వాజేడు నవంబర్ 25** వాజేడు మండల కేంద్రంలో ఉన్న గ్రామాలు. పెద్ద గొల్లగూడెం, జగన్నాధపురం, చెరుకూరు, గ్రామంలోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం సోమవారం వాజేడు మండలం పెద్ద గొల్లగూడెం, జగన్నాధపురం, చెరుకూరు గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్విని పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.



# కొండ కృష్ణయ్య పార్థివదేహానికి ఘన నివాళులు

## తొర్రూర్ వ్యవసాయ కమిటీ మార్కెట్

## చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బీపాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండలం పత్తేపురం గ్రామంలో ఈరోజు సింగిరి కొండ కృష్ణయ్య మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నిరంజన్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజు శేఖర్,తొర్రూరు పట్టణ యూత్ అధ్యక్షుడు బసనబోయిన మహేష్, హనుమండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇట్టే ప్రభాకర్ రెడ్డి, పెద్ది ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మాలల సింహ గర్జన మహా సభను విజయవంతం చేయండి,

### యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ పిలుపు,

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 25):** ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకం గా డిసెంబర్ 01 న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ నందు జరగబోవు మాలల సింహ గర్జన మహాసభను విజయవంతం చేయాలనీ యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా సమితి అధ్యక్ష,కార్యదర్శి కందుల ఉపేందర్ , అవుట మధు లు జిల్లా మాలల కు పిలుపు నిచ్చారు . సోమవారం ఖమ్మం పట్టణం లోని అంబేద్కర్ భవన్ లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది . ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్ మాట్లాడుతూ... రాజ్యాంగ సవరణ జరగకుండా చట్టం కాకుండా ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రాలు చేసుకోవొచ్చు అంటూ సుప్రీం కోర్టు తీర్పునివ్వటం అన్యాయమని అన్నారు . రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు వలన ఇప్పటి వరకు సొంత అన్నదమ్ములు గా ఉన్న షెడ్యూల్ కులాల మధ్య ఒక్కసారిగా చిచ్చు రాజేసి నట్లైనదని తెలిపారు . ఇప్పటికైనా వర్గీకరణ ప్రయత్నాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మాలల సత్తా ఏంటో నిరూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ రాష్ట్రం లో 30 లక్షల పైచిలుకు మాలలు ఉంటే అసలు మాలలే లేరు అన్నట్లుగా మాట్లాడుతున్న వారికీ ఈ సభ ఒక కనువిప్పు కలిగించ బోతుంది అని వారు స్పష్టం చేశారు . కావున ఏ బి సి డి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అద్వర్యం లో డిసెంబర్ 1న సికింద్రాబాద్ లో జరిగే సింహగర్జనకు జిల్లా నుండి వేలాదిగా మాలలు తరలివెళ్లి ఈ సభను విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమం లో యూనిటీ ఆఫ్ మాల స్టీరింగ్ కమిటీ పెద్దలు బి.జి క్లెమెంట్ , చిలక బత్తిని కనకయ్య , గులగట్టు యల్లయ్య , సుఖ బోగి కోటేశ్వరరావు , తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ , రాజా శేఖర్ , జొన్నలగడ్డ సుమంత్ , మేల్క్ రాజు , కోర్టు రాజు లతో పాటు శానం




చందర్ రావు , అప్పం సురేష్ , కామళ్ళ కనక రత్నం , గొర్రెముచ్చు రాజు, కందుల పాపయ్య , రాము , కందుల రమణ , జాతీయ మాల మహానాడు జిల్లా నాయకులు ఉండేటి శ్రీను , ఆనందరావు , శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు .

## నేడు జరగబోయే ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి :

### చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి.



**చంద్రుగొండ మండలం నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజక వర్గం,చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ముఖ్య గమనిక

ప్రజా విజయోత్సవం - పనుల జాతరకార్యక్రమం లో భాగంగా నేడు సాయంత్రం 4-00 గంటలకు చంద్రుగొండ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా చంద్రుగొండ గ్రామంలో పలు కార్యక్రమాలు శంకుస్థాపనలు, ఓపెనింగ్ కార్యక్రమాలు కలదు...కావునా..కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు,ఎస్సీ సెల్, బీసీ సెల్,ఎస్టీ సెల్,కిసాన్ సెల్,మైనార్టీ సెల్ విభాగాలు,కాంగ్రెస్ పార్టీ సేవా దళ్,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, ప్రజాప్రతినిధులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యపై అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తుంది

### కలెక్టర్ ఇలా త్రిపాఠివిద్యార్థుల బంగారు భవిష్యతే లక్ష్యంగా ప్రత్యేక టీచర్లు ఏర్పాటు-ఎమ్మెల్యే వేముల వీరేశం



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 25:**దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించారు.విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని సొంత ప్రాంతం తో పాటు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం స్థానిక శాసనసభ్యులు విద్యా వాలంటీర్లతో పాటు, ప్రత్యేకంగా టీచర్లను ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. విద్యార్థులు టాయిలెట్స్ ను కోరగా వెంటనే మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం చార్జీలు పెంచడం జరిగిందని, ఉపాధ్యాయులు విద్య,భోజనం పై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు, మంచి విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం లో సైతం విద్యార్థులకు బాగా భోదించాలని, అలాగే అన్ని అంశాలలో





నూటికి నూరు శాతం విద్యార్థులను తీర్చి దిద్దాలని,మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే డివిజన్ వారిగా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేస్తున్నామని, సమస్యలను కంట్రోల్ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు తెలియజేస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు.విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని,చదువుపైనే దృష్టి పెట్టాలని కోరారు.శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ విద్యాపరంగా నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2 వ స్థానంలో ఉందని, పాఠశాల మరింత అభివృద్ధికి జిల్లా కలెక్టర్ పాఠశాలను దత్తత తీసుకోవాలని కోరారు.నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గొప్పగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

### .గంభీరావుపేట మండలంలో ముఖ్యమంత్రి

## సహాయనిది చెక్కుల పంపిణీ ..



**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 25)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సోమవారం రోజున కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆదేశాలతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో కలిపి 10 లక్షల వరకు చెక్కుల మంజూరును అందజేశారు చెక్కులు అందుకున్న వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, గౌరీ శంకర్ జంగం రాజు దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పేద ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజలకు అందుబాటులో రానున్న ఏరియా హాస్పిటల్..శాసనసభ్యులు వేముల వీరేశం



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 25**:నకిరేకల్ అభివృద్యే లక్ష్యంగా కృషి చేస్తా శాసనసభ్యులు వేముల వీరేశం.ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి ఆసుపత్రి వారి ద్వారా స్థానిక ఆసుపత్రిలో 3 రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే నకరికల్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని తెలిపారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో కండ్లకు సంబంధించి షుగర్, గ్లూకోమా వంటి అన్ని రకాల టెస్టులు చేయడం జరుగుతుందని, కిడ్నీ సమస్య వల్ల కూడా కంటిచూపు సమస్య వస్తుందని, అందువల్ల అందరూ పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.స్థానిక శాసనసభ్యులు ఉచితంగా కంటి అద్దాలు అందించేందుకు ముందుకు రావడం సంతోషమని అన్నారు.ఉచిత వైద్య శిబిరంతో పాటు,అవసరమైన వారికి ఉచితంగా విటమిన్- ఏ టాబ్లెట్లు అందించేందుకు పుష్పగిరి ఆసుపత్రి వారు ముందుకు రావాలని ఆమె కోరారు.శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ పుష్పగిరి ఆసుపత్రి మంచి కార్యక్రమాలను చేపట్టడం సంతోషమని అన్నారు.ఇప్పటివరకు 25వేల కంటి ఆపరేషన్లు నిర్వహించారని, నకిరేకల్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా ప్రతిరోజు 40 మందికి చొప్పున కంటి ఆపరేషన్లు చేసి ఇంటి దగ్గర దిగబెడతారని, అందువల్ల అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డిసిహెచ్ఎస్ మాతృ ,పుష్పగిరి కంటి ఆసుపత్రి నుండి గోవిందా హరి ,తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

### - కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చిన ప్రణవ్. -ఓడిపోయి గెల్లు శ్రీనివాస్ ఎలా చెక్కులు పంపిణీ చేశాడు..?

**హుజురాబాద్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)**రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ విధానమని,రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పనిచేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు హుజురాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందించారు ప్రణవ్,తాను ప్రజల పక్షాన పోరాడే వ్యక్తినని సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచకుండా రీల్స్ చేస్తూ



టైంపాస్ చేసే ఎమ్మెల్యేకు పేద ప్రజల కష్టాలు ఏం తెలుసని అన్నారు.ఉపఎన్నిక సమయంలో ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ చేత చెక్కులను ఎలా పంపిణీ చేశారని ప్రశ్నించారు.తాను ఓడిన పేద ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు తాను అండగా ఉంటారని తెలిపారు.

# నేడు ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం

### - హాజరుకానున్న జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ కుమార్...

**చిగురుమామిడి,నవంబర్25 (తెలంగాణ పత్రిక):**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఈనెల 26న మంగళవారం ఉదయం 10గంటలకు జరిగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) మండల సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య కోరారు. సోమవారం మల్లయ్య చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ కుమార్,ఎంపిఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంతలు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు మల్లయ్య పేర్కొన్నారు.జరగబోయే సమావేశంలో



మండల,గ్రామ కమిటీలను ఎన్నుకొనున్నట్లు మల్లయ్య వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల్ల రమేష్, నాయకులు జిల్లెల్ల నాంపెల్లి,జిల్లెల సదయ్య,ఎనగందుల రాజు, కోరేపు ఆంజనేయులు, బెజ్జంకి కిష్టయ్య,బెజ్జంకి సంపత్,కాత తిరుపతి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య రంగ సమస్య పరిష్కరించాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్

**కుమురం భీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 25**:తెలంగాణ పత్రిక కుమురం భీం జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల్లో మరియు గురుకులాల్లో అదేవిధంగా కళాశాలలో, పాఠశాలలో సమస్యలు తీవ్రస్థాయిలో ఉన్నాయి, వాటిని పరిష్కరించాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదు విభాగం నందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,ముఖ్యంగా ప్రతి వసతి గృహాలలో వేడి నీటి యంత్రాలు ఏర్పాటు చేయాలి అన్నారు, ఆసిఫాబాద్ మోడల్ డిగ్రీ కళాశాలలో రోడ్డు త్రాగునీటి సమస్య క్రీడా మైదానం తో పాటు బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలి, జిల్లాలో బిసి బాలికల కళాశాల హాస్టల్ భవనం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు త్వరగా ప్రారంభించాలి ఆసిఫాబాద్ బిసి బాలుర గురుకుల వసతి గృహంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల్లో పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలి ప్రత్యేక కమిటీలు వేసి తనిఖీలు నిర్వహించాలి ఆసిఫాబాద్ ఎస్సి బాలుర వసతి గృహాన్ని కి అదనపు గదులు



నిర్మించాలి, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి డైట్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించి తరగతులను కొనసాగించాలి గిరిజన బాలికల డిగ్రీ కళాశాల హాస్టల్ భవనం మంజూరు చేయాలి అన్నారు, ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని వసతి గృహాలలో హాస్టల్లో పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తామని అన్నారు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధానగా చర్యలు చేపడతామని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఆత్మకూరు సతీష్ వడ్లూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజే డాక్టర్ "అబ్దుల్ కలాం అవార్డును వరించిన పడకంటి భారతమ్మ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 26** ఎ.పి.జె. అబ్దుల్ కలాం 93.వ జయంతి మరియు సర్దార్ వల్లభభాయ్ పటేల్ 149.వ జయంతి, నిన్న 24-11-2024, ఆదివారం హైదరాబాద్ రవింద్రభారతిలో పడకంటి భారతమ్మ పడకంటి యాదగిరి అంగన్వాడి టీచర్ థర్డ్ సెంటర్ 20 సంవత్సరాలుగా 5, స" రాలు ఉండే పిల్లలకు మరియు గర్భవతులు బాలింతలు, పిల్ల తల్లులు, ఉన్న మహిళలకు సేవలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సోషల్ యాక్టివిటీస్ కార్యక్రమాలు వారికి టైం దొరికినప్పుడు భార్యాభర్తలు సంపాదించిన డబ్బుతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వారు చేసే సేవా కార్యక్రమాలు గుర్తించి పడకంటి భారతమ్మ వైఫ్ ఆఫ్ యాదగిరి లకు అవార్డునుఅందించారు.అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్య%శీ%లో ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞశర్మ మరియు సినీ హీరో నరేన్ తేజ్ కొమురం భీమ్ అవార్డు తో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ కుమార్ యాదగిరి దశరథమ్ ఆంజనేయులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# 'ఆరాధ్య'కు ఆశీస్సులు-దంపతులకు సన్మానం..

### చీరకట్టు-షష్టిపూర్తి లో ఎంపిడిఒ,సెక్రటరీలు..

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 25:** మండలంలోని చిన్ననాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి వేద రాజేశ్వర్ సోదరులు జగదీశ్వర్, ఉమామహేశ్వర్ ల అమ్మానాన్నలు వెంకటేశ్వర్లు-పద్మావతి పుణ్య దంపతుల షష్టిపూర్తి..వేదరాజేశ్వర్-పద్మావతి దంపతుల కూతురు కుమారి ఆరాధ్య చీరకట్టు వేడుకలు తొర్రూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు.నెల్లికుదురు మండల ఎంపీడీవో డి బాలరాజు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మాజీ సర్పంచ్ గాయపు జయపాల్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం మిత్తింటి బాలకృష్ణ-రమాదేవి దంపతులు,నాయకులు బైరు బద్రయ్య,బండారు శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడి



యాకాంతం గౌడ్ ప్రకాష్, కరుణాకర్,సుధాకర్,మునిగంటి రామాచారి, సందీప్ తదితరులు షష్టిపూర్తి దంపతులను సన్మానించి ఆరాధ్యను ఆశీర్వదించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్

### -34 దరఖాస్తులు స్వీకరణ





**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలంగాణ పత్రిక నవంబర్ 25** ఉమ్మడి జిల్లా మెదక్ బ్యూరో సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు .ప్రతీ సోమవారం వచ్చే వినతులను ... ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు .క్షేత్ర స్థాయిలో అర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి- 16,పెన్షన్ -3, ఉపాధి కోసం- 2 ఇతర సమస్యలు - 13 దరఖాస్తులు వచ్చాయని ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్వరం లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ...

### - 10 గ్రాముల బంగారం 15 గ్రాముల వెండి అపహరణ
### - శివాలయం మరియు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో కూడా చోరీకి యత్నించిన దుండగులు



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):** లోకేశ్వరం మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో దుండగులు చోరీకి పాల్పడడంతోపాటు మరో రెండు ఆలయాల్లో చోరీకి యత్నించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడడంతో ఆలయంలోని 10 గ్రాముల బంగారం మరియు 15 గ్రాముల వెండి అపహరణకు గురైనట్టు తెలిపారు. అలాగే స్థానిక శివాలయం మరియు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో కూడా దుండగులు చోరీకి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపారు. సోమవారం పెద్దమ్మ గుడి ఆలయ చైర్మన్ గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని క్లూజ్ టీం మరియు డాగ్ స్క్వాడ్ ద్వారా ఘటన స్థలాలను పరిశీలించి విచారణ చేపడుతున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

### సిరిసిల్ల 38వ వార్డు లో లబ్ధిదారులకు చెక్కుల పంపిణి



**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 25:** రాజన్న సిరిసిల్ల జిల్లా 38వార్డు లో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కొండి లావణ్య %ఎ/శీ% ప్రవీణ్ 28,500/- రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కి మంత్రి పొన్నం ప్రభాకర్ కు,ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ 38 వార్డ్ ఇంచార్జి పిట్టల శ్రీకాంత్ , ఈగ రాజు, కోమటి కుసి స్వామి , నాగుల లక్ష్మణ్, రంగు కృష్ణమూర్తి, ఒగ్గు సుదర్శన్, బండారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# రైతుల కోరిక మేరకు షాద్ నగర్ మార్కెట్ యార్డుకు తరలించాము

### వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్





**రంగారెడ్డి జిల్లా,నవంబర్ -25(తెలంగాణ దినపత్రిక)**మండలంలోని ఏలికట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతుల కోరిక మేరకు షాద్ నగర్ మార్కెట్ యార్డుకు తరలించడం జరిగిందని ఫరూక్ నగర్ వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ మీడియా కు తెలిపారు.సోమవారం షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్,పాక్స్ సీ.ఈ.ఓ రఘునందన్ రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ,,తేమ శాతం 17 కంటే ఎకువ ఉండటం వలన ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలని రైతులకు సూచించారు.ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకొని సన్న వడ్లకి క్వింటాలుకు ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ప్యాక్స్ సీఈఓ రఘునందన్ కొరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ తేజ్ కుమార్, ప్యాక్స్ ఇంచార్జి అన్వర్ పాల్గొన్నారు...

# నర్సాపూర్ లో ఉర్సు ఉత్సవాలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:22( తెలంగాణ దినపత్రిక )**సోమవారం నర్సాపూర్ పట్టణంలోని , శంబుల్ షాహిద్ దర్గా వద్ద పీర్లగుట్ట పైన వచ్చే నెలలో ఉర్సు ఉత్సవాలు ఉన్నందున రోడ్డు మరమ్మతులు మరియు గుట్టపైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గుంతలను మొరంతో పూడ్చుటకు మరియు రెండువైపులా రోడ్డు ఉండే విధంగా పనిని ప్రారంభించిన,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ స్వామి అశోక్ గౌడ్ వైస్ చైర్మన్ నైముద్దీన్ వార్డ్ కౌన్సిలర్ ఇస్రాత్ సిద్దిక నాయకులు దావూద్ సాగర్ యూనిస్ ఖాన్ మేనేజర్ మధుసూదన్ వార్డ్ ఆఫీసర్ రాములు రాజు సురేష్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి సబ్ ఇంజనీర్ భూపాల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ శ్రీకాంత్ మున్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తీక మాస చివరి సోమవారం... రాజన్న ఆలయంలో భక్తుల సందడి



**వేములవాడ, నవంబర్ 25రాజన్న సిరిసిల్ల జిల్లాతెలంగాణ పత్రిక**దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఈరోజు ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు, దీంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి, ముందుగా ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు,, కార్తీకదీపం సైతం వెలిగించి స్వామివారి సేవలో తరించారు.. మరియు ఇక్కడి స్వామి వారు క్షేత్రానికి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రత్యేకమైన పేరు ఉంది,ఈ నేపథ్యంలో తమకు పుట్టిన పిల్లలకు తల్లిదండ్రులు స్వామివారి క్షేత్రంలో పుట్టు వెంట్రుకలు సమర్పిస్తుంటారు, దూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా వచ్చి కోరిన కోరికలు నెరవేరిన తర్వాత స్వామివారికి కోడే మొక్కు లు మరియు తల నీలాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలిపారు

# కొట్టాల బిజెపి నూతన బూత్ కమిటీ ల నియామకం



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:25( తెలంగాణ దినపత్రిక )**సోమవారం కౌడిపల్లి మండలం కొట్టాల బిజెపి నూతన బూత్ కమిటీలను , గ్రామ 96 వ బూత్ అధ్యక్షులుగా అంబూరి లింగం ముదిరాజ్ గారిని,కార్యదర్శిగా గారబోయిన ప్రభకర్ , వాట్సాప్ ప్రముఖ్ వినయ్, లాభర్థి ప్రముఖ్ సాయిరాం, మనకి బాత్ ప్రముఖ్ శ్రీనివాస్ గౌడ్, వేణు, అరుణ్ గౌడ్, రాఘవేంద్ర, వినయ్, మహేష్, సాయి కిరణ్, ఉదయ్ కిరణ్ కమిటీ సభ్యులగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ అన్న, అసెంబ్లీ కన్వీనర్ రమణ అన్న, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి అశోక్, మండలం అధ్యక్షులు రాకేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,కార్యదర్శి కృష్ణ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

### జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ ఎస్. మహేందర్





**(తెలంగాణ పత్రిక) నవంబర్ 25** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరోమెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ శ్రీ.ఎస్. మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, ప్రజల సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

### రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో రజత

# పతకం సాధించిన పొలుమారి అఖిల్



**ధర్మసాగర్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన పొలుమారి అఖిల్ ఇటీవల హనుమకొండలోని బాక్సింగ్ హాల్లో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పతకంతో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నవంబర్ 24హైదరాబాద్ జింఖానా స్టేడియంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ బాక్సింగ్ క్రీడలో ఆదివారం అండర్ -19 ,50-56 కిలోల విభాగంలో రజత పతకం సాధించాడు. రజత పతకం సాధించిన అఖిల్ బాక్సింగ్ శిక్షకుడు మర్రిపెల్లి ప్రవీణ్ దగ్గర ప్రవీణ్ బాక్సింగ్ క్లబ్ ధర్మసాగర్ లో శిక్షణ తీసుకున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలలో రజత పతకం సాధించిన అఖిల్ ను ప్రవీణ్ బాక్సింగ్ క్లబ్ శిక్షకుడు మర్రిపెల్లి ప్రవీణ్ ధర్మసాగర్ సీనియర్ బాక్సర్ పొలుమారి ప్రఫుల్ల కుమార్ అభినందించారు.

## ఈ నెల 29 న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25: ఈ నెల 29 న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్.వంశీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 29 నవంబర్ 2024 న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 2024-25 సంవత్సరం బడ్జెట్ ఆమోదం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ వంటి అంశాలపై సమావేశం నిర్వహించబడినని తెలిపారు. ఈ సమావేశమునకు అధికారులు,సభ్యులు సకాలంలో హాజరుకావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గానికి రూపురేఖలు మారుస్తున్న నాయకుడు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) నిబద్ధత కలిగిన నాయకుడే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తాడు. నటించే వాడైతే అధికారాన్ని అడ్డం పెట్టుకొని అం దినకాడికి దండుకుని రాజకీయాల్లో రంగులు మారుస్తారు.మాటలతో కోటలు కట్టే ఎంతో మంది నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు... కానీ లక్ష్మారెడ్డి దానికి పూర్తిగా విరుద్ధం. నిత్యం నియోజక వర్గంలో తిరుగుతూ ప్రజల బాగోగులు చూస్తూ ప్రజల వద్దకే పాలన అనే నినాదాన్ని నిజం చేసిన గొప్ప నాయకుడు, చదువు మీద ఫీజు నాది అనే నినాదంతో ట్రస్టు ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించిన గొప్ప నాయకుడు, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని కంటి మీద కునుకు లేకుండా కష్టపడి మెరుగులు తీసుకొచ్చాడు. నియోజక వర్గంలో ఏ పని ఆగిపోయిన దగ్గరుండి చూసుకుంటూ పని పూర్తి అయ్యేవరకు నిద్రపోడు. ఒక్కమాటలో చెప్పాలంటే నియోజకవర్గ ప్రజల గుండెచప్పుడు మా లక్ష్మారెడ్డి . జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని నియ్యతిగా పనిచేసే వారు ఎప్పుడైనా ఎక్కడైనా ముందుంటారు. అనేదానికి నిదర్శనమే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లక్ష్మారెడ్డి,

## సిద్దాపూర్ ఎవాంజలికల్ బాప్టిస్ట్ చర్చ్ లో ఘనంగా కోతకాల పండుగ ఉత్సవం




హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం సిద్దాపూర్ గ్రామంలో స్థానిక పాస్టర్ డి దేవ్ పాల్ విజయమ్మ ఆధ్వర్యంలో ఘనంగా ఎవాజలికల్ బాప్టిస్ట్ చర్చ్‌లో కోతకాల పండుగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రెవ. బి రవి ప్రసాద్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు బోధిస్తూ ఏసుప్రభును గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఏసిపి, కిషోర్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సోషల్ కౌన్సిల్, కుంద్రపు దీన, సిద్దాపూర్ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కిరణ్, ఎవాంజలికల్ బాప్టిస్ట్ చర్చ్యూత్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, సండే స్కూల్ పిల్లలు, స్థానికులు తదితరులు పాల్గొని కోతకాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

## పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవ ంబర్ 25 (తెలంగాణ పత్రిక)కొత్త గూడెం : పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ అన్నారు. కొత్తగూడెం మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎ స్ఐ గా పదోన్నతి పొందిన వెంకటర మణ సోమవారం ఎస్పి రోహిత్ రాజును ఆయ న కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఏఎస్ఐకు పదోన్నతి చిహ్నాంస్టార్‌ను ఎస్పీ భుజాలపై అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూపదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉండాలని సూచించారు. సమస్యలు తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలాలకు చేరుకుని బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ ఉండాలనిసూచించారు.నీతినిజాయితీగా విధులు నిర్వర్తించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు సమాజంలో అధికమ వుతాయని సూచించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్

రంగారెడ్డి జిల్లా,నవంబర్ -25(తెలంగాణ దినపత్రిక): మండలంలోని ఏలికట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతుల కోరిక మేరకు షాద్ నగర్ మార్కెట్ యార్డుకు తరలించడం జరిగిందని ఫరూక్ నగర్ వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ మీడియా కు తెలిపారు.సోమవారంషాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో నిర్వహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్,పాక్స్ సీ.ఈ.ఓరఘునందన్ రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ,,తేమ శాతం 17కంటే ఎకువ ఉండటం వలన ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకొని సన్న వడ్లకి క్వింటాలుకు ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులుఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిమండల వ్యవసాయ అధికారినిశాంత్ కుమార్, ప్యాక్స్ సీఈఓరఘునందన్ కొరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ తేజ్ కుమార్,ప్యాక్స్ ఇంచార్జి అన్వర్ పాల్గొన్నారు...



# శిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు

- గర్భిణీ మహిళలకు 100% ఏం.ఎన్.సి చెక్ అప్ లు చేయాలి
- క్రిటికల్ కేసులను ముందస్తుగా గుర్తించి జాగ్రత్తలు పాటించాలి
- ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రి పని తీరుపై నమ్మకం కలిగించాలి
- శిశు మరణాల నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ -25: ప్రభుత్వ ఆసుపత్రులలో శిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో 2024-25 సంవత్సరంలో జిల్లా ఆసుపత్రిలో శిశు మరణాలపై రివ్యూ నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, ఇటీవల జరిగిన శిశు మరణానికి గల కారణాలను కేసుల వారీగా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో వైద్య కళాశాల జనరల్ ఆసుపత్రి ఏర్పా టు చేసుకున్నామని, నూతన వైద్యులను నియమించామని, అవసరమైన ఆధునిక పరికరాలు ప్రభుత్వం సమకూర్చిందని, మన ప్రభుత్వ ఆసుపత్రులలో శిశు మరణాలు నివారించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళల ఏ.ఎన్సీ రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, ప్రతి గర్భిణీ స్త్రీ కి తప్పనిసరిగా ఏ.ఎన్.సి చెక్ అప్ చేసుకునేలా క్షేత్రస్థాయిలో ఆశ, ఏం.ఎన్.ఎం పనిచేయాలని అన్నారు.గర్భిణి మహత్యం సంక్షేమం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, వీటి పట్ల చిన్న అలసత్వం సైతం సహించబోమని నిర్లక్ష్యంగా ఉంటే అత్యంత కట్టిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో జిల్లాలో శిశు మరణాలను వీలైనంత వరకు తగ్గించాలని, క్రిటికల్ కేసులను ముందస్తుగానే గుర్తించి వారికి ప్రత్యేక చికిత్స అందించాలని, గర్భిణీ



స్త్రీలను క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తలు ఏ.ఎన్.ఎంలు ఫాలో అప్ చేయాలని, రెగ్యులర్ గా మందులు వాడకం పౌష్టికాహారం తీసుకోవడం వంటివి పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ప్రసవానికి దగ్గరగా ఉన్న కేసులను గుర్తించి వారిని ప్రతి రోజూ ఫాలో అప్ చేయాలని, క్రిటికల్ కేసులను వెంటనే ఆసుపత్రికి తరలించాలని, ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో విశ్వా సం కల్పించేలా అధికారులు పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వసంతరావు, డి.డబ్ల్యూ.ఓ. లక్ష్మి రాజం, మెడికల్ సుపరింటెండెంట్లు పెంచలయ్య, లక్ష్మి నారాయణ, ప్రోగ్రామ్ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పట్టణాన్ని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయకుండా చూడాలని వినతి పత్రం

కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 25: ఈరోజు జరిగిన మున్సిపల్ కార్యవర్గ సమావేశంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కొత్తపల్లి పట్టణాన్ని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని ఇచ్చిన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ. మున్సిపల్ కార్యవర్గ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కౌన్సిలర్లు నలుగురు కో ఆప్షన్ మేంబర్లు కరీంనగర్ కార్పొరేషన్ లో కొత్తపల్లి మున్సిపాలిటీని విలీన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తీర్మానించనైనది . ఇట్టి మున్సిపల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న బిజెపికి చెందిన కౌన్సిలర్లు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కొత్తపల్లి మున్సిపాలిటీ విలీన ప్రతిపాదనను సమర్థిస్తూ వారి అభిప్రాయం తెలియజేయడం జరిగింది. కరీంనగర్ కార్పొరేషన్ లో కొత్తపల్లి మున్సిపాలిటీ విలీన ప్రతిపాదన కు కొత్తపల్లి మున్సిపల్ కార్యవర్గం వ్యతిరేకించి తీర్మానించిన ప్రతిపాదనను. మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు నాయకత్వంలో కరీంనగర్ స్థానిక సంస్థల కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ని కల్సి వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కూడా కొత్తపల్లి మున్సిపల్ కార్యవర్గ తీర్మానాన్ని మరియు కొత్తపల్లి ప్రజల మనోభావాలకు అనుగుణంగా కొత్తపల్లి పట్టణాన్ని కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీనం కాకుండా చూడాలని



మరియు కొత్తపల్లి పట్టణ అస్తిత్వాన్ని కాపాడాలని కార్పొరేషన్ లో కలవడం వల్ల కొత్తపల్లి పట్టణ ప్రజలకు జరిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తమరు ఇచ్చిన విలీన ప్రతిపాదనను విరమించుకోవాలని కొత్తపల్లి మున్సిపల్ కార్యవర్గము లోని ప్రజా ప్రతినిధుల. మరియు కొత్తపల్లి పట్టణ ప్రజల విన్నపాన్ని మన్నించి తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము

# గల్లీ నాయకులు ఢిల్లీ నాయకుడు పై మాట్లాడడం హాస్యాస్పదం

### -బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీది ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ..

**(తెలంగాణ పత్రిక గంభీరావుపేట నవంబర్ 25)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున మండలములోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ మాట్లాడిన మాటలు అబద్ధాలని అభివృద్ధి కార్యక్రమాల్లో మా రాష్ట్ర ప్రభుత్వ వాటా ఉన్నదని అంటూ కొన్ని సంజయ్ కుమార్ మాట్లాడిన మాటలను తిప్పికొట్టారు ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన మాటలు జవాబుగా సోమవారం రోజున బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీది ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచిన రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వలేదని 2 లక్షల రుణమాఫీ ఎంత మందికి చేశారని గల్లీ కాంగ్రెస్ నాయకులు ఒక కేంద్ర మంత్రి హోదాలో



ఉన్న బండి సంజయ్ పై మాట్లాడడం వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నామని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు మిమ్మల్ని గల్లీలో తిరగనివ్వకుండా చూసుకోవాలని 11 నెలలుగా అబద్ధాలతో రేవంత్ సర్కార్ పబ్బం గడుపుతుందని రాబోవు రోజులలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన పరిస్థితి రాకుండా చూసుకోవాలని గల్లీ నాయకులకు హితవు పలికారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల సెక్రెటరీ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ గుర్రం నాగరాజు నాయకపు నరేష్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు

## ఇటీవలే మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన 59వ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దామాల రవి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 25): పట్టణ పరిధిలోని 59వ డివిజన్ దానవాయిగూడెం లో అత్తులూరి నవీన్ , అత్తులూరి మహేష్ , మల్లెల కుమారి , కుక్కల కోటేశ్వరరావు , ఎర్రబోలు శ్రీనివాసరావు , వంగ శ్రీనివాసరావు , బొగ్గరపు నాగమణి , ఎస్.కె అమీర్ బేగం లు ఇటీవలే మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న కందాల ఉపేందర్ రెడ్డి అభిమాని మరియు బెల్లం వేణు అనుచరుడు 59వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దామాల రవి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు . ఆ కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియజేశారు . మృతి చెందిన ఈ 8 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ 5,000 రూపాయలు చొప్పున ఈ 8 కుటుంబాల సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా దామల రవి ప్రతి కుటుంబాన్ని ఓదార్చి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి మనోధైర్యాన్ని అందించారు . అనంతరం ఇటీవలే యాక్సిడెంట్ అయిన నేల మర్రి రాముని పరామర్శించి వారికి కూడా ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లూరి మధుబాబు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ ము ఘనంగా సన్మానించిన ఎస్ కే సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )కొత్త గూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం లో జిల్లా గ్రంథాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఈ సందర్భంగా తొలిసారి ఎన్నికైన గ్రంథాలయ చైర్మన్ రియాజ్ను ఘనంగా సన్మానించిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గ్రంథాలయ ఉద్యమం విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉపయోగపడిందన్నారుసిపిఐ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, యూసుఫ్, భూక్య శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫయూమ్, యాకూబ్, సిపిఐ యువజన సంఘం జిల్లా నాయకులు బరిగెల భూపేష్, ఎస్.కె.ఖయ్యూం ,రసూల్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 25) : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి పీఏ రాఘవరావు తండ్రి రంగారావు దశదిన కర్మ గోపాలపురంలో జరగ్గా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని కొత్తగూడెంలోజరిగిన ఓ వివాహ వేడుకకు, గొల్లగూడెం రోడ్డులో జరిగిన అన్నప్రాసన కార్యక్రమానికి, బృందావనం గార్డెన్ లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓ ఆర్ఎంపి కి దేహశుద్ధి.. పారిపోయిన ఆర్ఎంపి...

రాయికల్ నవంబర్ 25(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండల కేంద్రం లోని భీమన్నవాడలో ఓ ఆర్ఎంపి వైద్యుని పై కొందరు దాడి చేసినట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్ఎంపి వైద్యునిగా చలామణి అవుతూ అధిక వడ్డీకి డబ్బులు ఇస్తూ వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. అంతే కాకుండా ఆర్ఎంపి వైద్యుడు ఓమహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆర్ఎంపి వైద్యుడిని వారి కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. గతంలో ఆర్ఎంపి వైద్యుని పట్ల పలు ఫిర్యాదులు రావడంతో సున్నితంగా హెచ్చరించినప్పటికీ ఆయన మానుకోకపోవడంతో ఆయనకు దేహ శుద్ధి చేసినట్టు తెలిసింది. ఉదయం 10 గంటల నుండి మద్యం సేవిస్తూ వైద్యం చేయడమే కాకుండా ఆస్పత్రికి వచ్చిన కొందరు పేషెంట్లను నానా దుర్భాషలాడుతున్నట్లు సమాచారం.

## కౌడిపల్లి మండల విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక

నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:22 ( తెలంగాణ దినపత్రిక ): విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా. కౌడిపల్లి 132/33 kv సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా, రేపుఅనగా (26-11-2024) నాడు,సలబత్పూర్ సబ్ స్టేషన్ కు. సప్ల్యే ఉండదు మార్నింగ్ 12:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది, కావున, ప్రజలు,వినియోగదారులు సహకరించగలరని మీ విద్యుత్ అధికారులు. మీ లైన్మెన్ శ్రీకాంత్ ఏఈ సల్మాన్ ఖాన్,ఏడీ ఈ రమణారెడ్డి కోరారు

## పలు గ్రామాలలో ఐకేపీ సెంటర్ లను ప్రారంభించిన ఏ పి ఎం సునీత



**నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతోనల్లబెల్లి మండలం బోలోని పల్లె,రంగాపురం ,ముచింపుల, నాగరాజుపల్లె,గుండ్లపహాడ్, గ్రామాలలో ఐకేపీ సెంటర్ లను ప్రారంభించిన ఏ పి ఎం సునీత.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి చార్ల శివా రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్,కిసాన్ సెల్ అధ్యక్షులు సంపత్ రెడ్డి నాయకులు జిల్లా మునీందర్ వేముల సంపత్ రెడ్డి మాలోత్ మోహన్,కృష్ణ జంగిలి మోహన్ ఎర్రబెల్లి రఘు పతి రావు ఉపేందర్ రెడ్డి వెంగలేదాస్ రమేష్ సమయ్య నాయాక్ పాల్గొన్నారు.

# శబరిమలకు 3వ మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసిన గణేష్ గురు స్వామి



తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో రాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన బహుదూర్ అలీ మొక్త ప్రాంత నివాసి కుడల గణేష్ గురు స్వామి తన మూడవ మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి శంషాబాద్‌కు చేరుకున్నారు. క్రీ.శే. శ్రీ శ్రీ బాబు గురు స్వామి ఆశీస్సులతో 19 సంవత్సరాలుగా మాలధారణను కొనసాగిస్తూ, ప్రతి సంవత్సరం అల్లం శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో జై శ్రీరామ్ మహాపాదయాత్రను నిర్వహిస్తున్నారు. ఈసారి గణేష్ గురు స్వామితో పాటు వీరేందర్ రెడ్డి గురు స్వామి తన నాల్గవ, బండారి శివకుమార్ గురు స్వామి తన నాల్గవ మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ మహాయాత్ర విజయవంతంగా పూర్తికావడంతో, గణేష్ గురు స్వామిని అయ్యప్ప భక్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ గురు స్వామి మాట్లాడుతూ, "క్రీ.శే. శ్రీ శ్రీ బాబు గురు స్వామి, అల్లం శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి ఆశీస్సులతో, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దివ్య అనుగ్రహంతో మూడు సార్లు మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేయడం నాకు అత్యంత ఆనందాన్నిచ్చింది. శబరిమల పాదయాత్ర ప్రతి భక్తుడికి విశేషమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించడమే కాక, జీవితంలో ధార్మిక ప్రగతికి పునాది వేస్తుంది" అని తెలిపారు. శబరిమల మహాయాత్ర భక్తుల నిబద్ధత, భక్తి భావం, మరియు ఆధ్యాత్మిక శక్తిని వ్యక్తపరుస్తుంది. ఈ యాత్ర వారి జీవితాల్లో మార్గదర్శక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది.

# రాయికోడ్‌లో మాలల సింహ గర్జన గోడపత్రిక ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక నవంబర్ 25 రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల మాలలు డిసెంబర్ 1న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో పాల్గొనాలని మండల మాల మహానాడు నాయకులు కోరారు .డిసెంబర్ 1న తలపెట్టిన సింహ గర్జన గోడ పత్రికను మండల కేంద్రమైన రాయికోడ్ పట్టణంలో మాల మహానాడు నాయకులు గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. డిసెంబర్ 1న జరిగే సింహ గర్జనకు మండల తరపున అధిక సంఖ్యలో మాలలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కుల సంగం పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలి





## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25.ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో 70 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తుల పై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే పనులు పూర్తిచేయాలని, పూర్తిచేసిన డేటా ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజనం, సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులను ప్రతీ ఒక వసతి గృహానికి ఇన్చార్జి నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా అధికారులు వారికి కేటాయించిన వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న వాటిని పరిశీలించాలని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించిన వివరాలు, ఫోటోలు గ్రూప్ లో పోస్ట్ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# రైతుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించండి..

## - 'రైతు స్వరాజ్య వేదిక' ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

## - కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి



నిర్మల్ జిల్లా లోకేశ్వరం- బైంసా నవంబర్ 25 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు న్యాయం చేయడం లేదని రైతుల పక్షాన అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు రైతు స్వరాజ్య వేదిక నాయకులు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం తన నివాసంలో కలిసి రైతుల సమస్యలపై మాట్లాడారు. కౌలు రైతులకు ఎల్ ఈ సి కార్డులతో పాటు, రైతు భరోసా పథకం వర్తించేటట్లు చూడాలన్నారు. రాష్ట్రంలో లక్ష 17వేల కౌలు రైతులు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటివరకు రైతాంగానికి రైతు భరోసా నిధులు అందడం లేదని ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలన్నారు. అదేవిధంగా 50 శాతం మంది రైతులకు ఇప్పటికి రుణమాఫీ రావడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరికీ రుణమాఫీ అందేలా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని, రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతానన్నారు. కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న, రైతులు మాణిక్ రావ్, లస్మన్న, కిస్టు, సతీష్, వెంకటేష్, వివేకానంద తదితరులు ఉన్నారు.

# కార్మికులకు సంక్షేమం-బోర్డుతో ఇవ్వాలి...

## - సిఐటియు-సైదులు-



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 25: భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలన్నీ ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా నేరుగా అందజేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో సోమవారం కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మిక సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దన్నారు. లక్ష మోటార్ సైకిళ్ళు అందించాలని. ప్రమాద మరణానికి రూ.10 లక్షలు,సహజానికి 5 లక్షలు, పెళ్లి,ప్రసూతి కానుకలు రూ.100000 కు పెంచాలన్నారు. 60 సంవత్సరాల నిండిన ప్రతి కార్మికునికి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పెరుమాండ్ల బాబు గౌడ్ తోట యాకయ్య ఇసంపెల్లి ఐలేష్ కనకం వెంకన్న కారం రవి ఐలయ్య శ్రీను సురేషు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-25 (తెలంగాణ పత్రిక) : ఈనెల 23, 24 తారీకు మెదక్ జిల్లా మసాయిపేటలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పెద్దపల్లి జిల్లా జట్టు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచినట్లు జిల్లా కార్యదర్శి వెంకట ఉమాపతి జిల్లా, కార్యనిర్వహణ కార్యదర్శి భాషాబోయిన వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు



సుల్తానాబాద్,నవంబర్-25 (తెలంగాణ పత్రిక) : పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సుల్తానాబాద్ మండల గట్టేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. షాట్ పుట్ 12 సంవత్సరాల బాలికల విభాగంలో జి రమ్య ప్రథమ స్థానంలో నిలిచింది. జావలిన్ త్రో 12 సంవత్సరాల విభాగంలో జోయా నవాజ్ ప్రథమ స్థానంలో నిలువగా హఫ్సా ఐమాన్ ద్వితీయ స్థానం నిలిచి గౌసియా తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ, పిఈటి ప్రణయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాదులోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

# దుర్గామాత దేవాలయంలో మొక్కలు నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) జాతీయ జంతు సంక్షేమ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కసుణ తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుర్గామాత దేవాలయంలో మరియు కిరాణం షాప్ ఆవరణలో బానోత్ అనూష రవి నాయక్ వారిచే వేప రవి గులాబీ కొన్ని పూల మొక్కలు పండ్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు పశు పక్ష్యాదులు బ్రతకడానికి చెట్లే మూలాధారం కనుక పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకొని చెట్లను పెంచి పోషించాలన్నారు. పెరిగిన చెట్లు వటవృక్షాలు అయ్యి మంచి వాతావరణం గాలి నీడ ఆహారం అందించాలని భగవంతుని వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో బానోత్ రాములు నాయక్ బానోత్ కృపాకర్ వినోద కోటమ్మ నీల గుగులోత్ కవిత చిన్నారి సాక్షి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 26న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి



తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధిసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాములిసిఐటియు పానగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 26న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని కరపత్రలను గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ. అనేక త్యాగాలు రక్త తరుపునతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మారుస్తూ పార్లమెంటులో ఇలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్మిక వర్గానికి గుదిబండలుగా మారుతున్నాయి. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కింది. కాల్ శ్రామిక సంబంధాల కోడు చట్టంతో సమ్మె హక్కును కాల రాస్తున్నది. పని పరిస్థితుల కోడులతో పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి చేస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి శ్రమతో పిడికి హద్దే లేకుండా చేసింది. సుమారు 47 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులు ఈ వెల్ఫేర్ కోడులతో బానిసత్వంలోకి నెట్టబడ్డారు. మోటర్ వర్కర్స్ కు తీవ్రంగా నష్టం కలిగిస్తున్న 2019 ఎంవి యాక్ట్ ను సవరించాలి. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను సవరించాలి. నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలి. 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. దేశవ్యాప్తంగా కనీస వేతనం 26,000. పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలి. కాంట్రాక్టు విధానం రద్దుచేసి. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించే హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అనేక రకాల డిమాండ్ల సాధన కోస%శీ% 2024 నవంబర్ 26న నిరసనలకు కార్మిక సంఘాలు. ఎస్ కే యం ల అఖిలభారత పిలుపును తెలంగాణ రాష్ట్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు మరియు ఇతర ప్రజాసంఘాల భాగ్య సమయంతో విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీలు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. రాజు నాగన్న. సుగ్రీవుడు. తిరుపతయ్య. చందు. గోవిందు. తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మోకుదెబ్బ నాయకులు



సుల్తానాబాద్,నవంబర్-25 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వంచే తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా నియామకమైన నేరెళ్ల శారదా గౌడ్ ను మహిళా కమిషన్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి అంజి గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మిక కుటుంబంలో జన్మించి క్రమశిక్షణ, అంకిత భావం గల నాయకురాలిగా ఎదిగిన శారద నియామకం జాతికి ఆదర్శనీయమని,తను మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ శాఖ ఓదెల మండల అధ్యక్షులు బండ నిఖిల్ యాదవ్,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లాస్వామి,అవుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కరీంనగర్ పాదయాత్రకు వేలాదిగా తరలిరావాలి



- జోగు అంజన్న

వలిగొండ మండలం తెలంగాణ పత్రిక. నవంబర్ 2 728వ తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాద యాత్రలో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు వేలాదిగా తరలివచ్చి ఉద్యమకారుల ఐక్యతను చాటాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపులో భాగంగా విజయ సంకల్ప మహా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ సంస్కృతి సారధిలో 1000 ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి 25 వేల రూపాయల పెన్షన్ అందించాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యమ వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే మహాపాదయాత్రను విజయవంతం చేయడానికి వేలాదిగా తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్లో అక్రమాలను అరికట్టాలి

- రైతుల నుండి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి
- సిపిఐ ఎంఎల్ వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం

నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు సెంటర్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి రైతుల నుండి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి, రైతులు అనేక వేయ ప్రయాసలకు ఓర్చుకొని వరి పంటను పండించి మార్కెట్కు తీసుకువచ్చి నెల రోజులు అవుచున్నను నర్సంపేట వ్యవసాయ మార్కెట్లోని ధాన్యం కొనుగోలు సెంటర్లో అనేక కుంటి సాకులు చెబుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయనందున ఈరోజు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ గేటు వద్ద రైతులతో ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ ధర్నాలో సిపిఐ ఎంఎల్ వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం హాజరై మాట్లాడడం జరిగినది. వరి రైతులు ఈ సంవత్సరం సీజన్ ప్రారంభం నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొని పంటను పండించి ధాన్యాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లోని ప్రభుత్వ కొనుగోలు సెంటర్కు తీసుకువచ్చి నెలరోజులు అవుతున్నను, తిండి నిద్రాహారాలు మాని చలిలో అరుకాలం కష్టపడి ధాన్యం వద్ద రాత్రి వేళల్లో ఉన్నప్పటికీ నేటి వరకు ఒక్క రైతు వద్ద నుండి కూడా కొనుగోలు సెంటర్ వారు వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు చేయలేదు. దీనికి తోడు దాన్యంలో తాలు దస్తు ఉందంటూ బస్తాకు మూడు కేజీలు అదనముగా కాంటపెట్టుటకు రైతులు అనుమతిస్తేనే మేము ధాన్యం కొనుగోలు చేస్తామని సెంటర్ నిర్వాహకులు చెప్పడం, అంటే ఎంతటి అక్రమాలు జరుగుతున్నాయో అర్థమవుతుంది.ఇంత బహిరంగంగా జరుగుతున్న ను ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా ఉండటం విడ్డూరంగా ఉంది. వ్యవసాయ మార్కెట్లో గత నెల రోజులుగా రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసి నిరంతరం సంరక్షిస్తున్న పందుల నుండి రక్షణ తీసుకొని శ్రమ పడటం జరుగుతుంది. చివరికి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామనుకున్న రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి. దీనితో ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు తమ ధాన్యాన్ని రైతులు అమ్ముకునే పరిస్థితిని కల్పిస్తున్నారు. కావున ఇప్పటికైనను అధికారులు స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా కటింగ్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అక్కడికి వచ్చిన నర్సంపేట తహసిల్దార్ ని నిలదీయడం, డిమాండ్ చేయటం జరిగినది. స్పందించిన తహసిల్దార్ సెంటర్ నిర్వాహకులను వ్యవసాయ శాఖ అధికారులను పిలిచి మాట్లాడి వెంటనే రైతులకు టోకెన్లు ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు ఎద్ల ప్రతాపరెడ్డి వెంకన్న రమేష్ పూలక్కా పద్మ అరుణ విజయ రాజన్న రవి రాములు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నవాబ్ పేట పోలీస్ స్టేషన్లో లా వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ జానకి

తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీలో భాగంగా నిన్న సోమవారం నాడు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, నవాబ్ పేట పోలీస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు, స్టేషన్ రికార్డ్ లను తనిఖీలు చేసి పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. మొదటగా నవాబ్ పేట పోలీసు స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులను ఎస్పీ కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్సై విక్రం కి సూచనలు జారీ చేశారు. స్వయంగా ఎస్పీ జానకి సమక్షంలో రుద్రారం మహిళను శారీరకంగా తనను లోబర్చుకొని ఒక పాపను కూడా కని నాకు సంబంధం లేదు అని మహిళను భయపెట్టి కొట్టాడు అనే విషయంలో కేసు పిటిషన్ స్వయంగా ఎస్పీ జానకి స్వీకరించి కేసు పరిశీలించి ఎంక్వయిరీ చేయాలని ఎస్ఐ విక్రమ్ కి సూచన చేశారు. అనంతరం ఎస్పీమాట్లాడుతూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మరియు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలిసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్సైకి సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ మరియు పరదర్శక ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో %ఐష్%, వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ పాల్గొన్నారు.





# ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

- మహా పాదయాత్ర ను విజయవంతం చేయాలి
- కరీంనగర్ నుండి వేముల వాడ వరకు
- ఆర్ఎంపిల జిల్లా కొకన్వీనర్ జలగం రమేష్



నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ ల పిలుపు మేరకు 27-28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ మహా సంకల్ప పాదయాత్ర ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ఆర్ఎంపి ల కొకన్వీనర్ జలగం రమేష్ అన్నారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 27,28 వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకా రులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యానిఫె స్టోలోపెట్టిన హామీలను నెరవేర్చాలని అన్నారు జార్ఖండ్ తరహాలో ఉద్యమ కా రులకు 25 వేల రూపా యల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలాన్ని ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చా లని ప్రతి ఒక్క ఉద్యమకా రులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉండాలని కోరారు.

# భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి..

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

(తెలంగాణ పత్రిక) నవంబర్ 25 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగినదని రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడారుటిజి ఓ నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ ల అధ్వర్యంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హాజరై మాట్లాడుతూ కుల వివక్ష ,నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు. దేశానికి దక్షిణ భారత దేశంలో రెండవ రాజధాని వుండాలని బాబాసాహెబ్ ముందు చూపుతో ప్రతిపాదన బాబాసాహెబ్ ముందు చూపు కు నిదర్శనమన్నారు. బోధించు,సమీకరించు పోరాడి బానిస సంకెళ్ళ నుండి విముక్తిని పొందాలన్నారు.హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్, మాట్లాడుతూ మను అధర్మ శాస్త్రం రాజ్యాంగం గా చెలామణి అయి బహుజనులను చదువుకు,ఉద్యోగాలకు,రాజకీయ అధికారం,సంపద లేకుండా చేసిందన్నారు.తోటి మనిషిని మనిషిగా చూడ నిరాకరించిందన్నారు.డాక్టర్ బిఆర్ .అంబేద్క ర్ అందించి న భారత రాజ్యాంగం వల్ల విద్య,ఉద్యోగాలు ,సంపదలు వచ్చాయన్నారు. టిఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్, మాట్లాడుతూ భారత నేటికి కుల,మత వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిద్రలో వున్న బిసిలు మెల్కోని రాజకీయ అధికారాన్ని సాధించుకొవాలన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం తర్వాత బిసి ల కుల గణన జరపలేదన్నారు. ప్రస్తుతం జరుపుతున్న కులగణన ద్వారా మనమెంత మందిమో జనాభా లెక్కలు బయటకు వస్తాయన్నారు.బిసిలకు విద్య,ఉద్యోగా లలో మాత్రమే రిజర్వేషన్ లు అమలవుతున్నాయని చట్ట సభలలో రిజర్వేషన్ లు లేవన్నారు.ఇడబ్లుఎస్ రిజర్వేషన్ పేరుతో ఆధిపత్య కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి ల ఉద్యోగాలను దొచుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు.భారత రాజ్యాంగం వెలుగులో సమసమాజ నిర్మాణానికి పునాదులు వెయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాట్లాడుతూ స్వేచ్ఛ,సమానత్వం సోదరభావం ,సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయన్ని భారత రాజ్యాంగం అందించిందన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల జివితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగల నిర్వహించాలన్నారు.రాజ్యాంగ దినోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహ కమిటి అధ్యక్షులు గంగాధర్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న,గౌడ సంఘం నాయకులు బాల్ రాజ్ గౌడ్,తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయురాలు అర్చన కుకట్ల,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,జిల్లా కార్యదర్శి దయా సాగర్,వివిధ సంఘాల నేతలు అహ్మద్,బ్యాగరి వేణు,గరుగుల శ్రీ నివాస్,న్యాయవాది సిద్దిరాములు విశ్రాంత ఉపాధ్యాయులు రాధాకిషన్,మానయ్య,కుంట బాల్ రాజు,నాగరాజు,నాంపల్లి,బొట్టు నర్సింగ్ రావు,నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ బాబు,నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినులు సానియా,శ్రీ లతలు రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చెయించారు.ఎస్సీ గురుకుల విద్యార్థిని భార్గవి వార్తలు చదివారు. రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాస ,క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మెదక్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జెల్ల సుధాకర్, గంగన్న,నరేందర్,బొందుగుల నాగరాజు లు వినతి పత్రం సమర్పించారు. కళాకారుడు మధు అంబేద్కర్ ను స్మరిస్తూ పాటలు పాడారు.



# వెయిట్ లిఫ్ట్ నేషనల్ స్థాయిలో సెలెక్ట్ అయిన నర్సంపేట ముద్దుబిడ్డ



నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు ఈరోజు సోమవారం 25 నవంబర్ 2024 రోజున గాంధీ నగర్ రామాలయం వీధి నివాసితులు మాటేటి రజిత సాంబయ్యల కుమారుడు వంశీకృష్ణ నవంబర్ 24 రోజున రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ద్వారా ఏర్పాటు చేయబడిన వెయిట్ లిఫ్ట్ క్రీడా యందు మూడవ స్థానంలో గెలుపొందగా నేషనల్ స్థాయికి అర్హులైనందువల్ల రామప్ప జూనియర్ డిఫెన్స్ కాలేజ్ హనంకొండ ములుగు రోడ్డు కరస్పాండెంట్ తిరుపతి కళాశాల పిడి కమల్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్ట్ యందు వంద కేజీల బరువు డంబుల్స్ ను ఇచ్చిన సమయం పాటు వెయిట్ లిఫ్ట్ చేసి విజయం సాధించినందుకు అభినందించడం జరిగింది.

# అయ్యప్ప దేవాలయంలో 12వ రోజు మహా అన్నదానం కార్యక్రమం

నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు ఈరోజు సోమవారం 25 నవంబర్ 2024 శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా వచ్చిన అజ్మీర స్పందన కార్తీక్ వివాహ దినోత్సవ సందర్భంగా సబ్ రిజిస్టర్ ఖమ్మం, అక్క పెళ్లి రమాదేవి సాంబయ్య శ్రావణ్ బ్రుకు, మాలోతు విజయ వెంకటేశ్వర్లు, బస్వ సాయి శ్రీ సందీప్, బానోతు శ్రీలత వెంకన్న దంపతుల కుమారుడు గౌతమ్ జన్మదిన వేడుక యాప చెట్టు శంకర్ ఆలయంలో అర్చకులు తివారి పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలధార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య,భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం బండారుపల్లి చెంచారావు, ఆకుల ప్రభాకర్, బీరం రవీందర్ రెడ్డి, శ్రీరాం కిరణ్ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, అనంతుల రాము శ్రీరాముల శంకరయ్య,దొడ్డ వేణు, మల్యాల రాజు శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి గిరగాని దుర్గేష్ గౌడ్, సతీష్ కాట రఘు స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు బీరం నాగిరెడ్డి దేశి సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.





# టిజి ఆర్ టిసి నిర్లక్ష్య వైఖరి వీడాలి...



- ఫ్రీ బస్సు ఎఫెక్ట్ తో కిక్కిరిసిన జనం
- ఫుట్ బోర్డు పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు

(వేములవాడ స్పెషల్ స్టోరీ)...

బస్సు ను నమ్ముకొని ప్రయాణిస్తున్న వారు రోజు లక్షల్లో . క్షేమంగా గమ్యం చేరావేస్తుంది అనే నమ్మకంతో బస్సు ల్లో ప్రయాణం చేస్తున్నారు.బస్సు ప్రయాణం సురక్షితం, సుఖాంతం, అని చెప్పే టిజీ ఆర్ టిసి.... క్షేమంగా చేరాలంటే బస్సు ప్రయాణమే సుఖమయం..కేవలం గోడల మీద కొటేషన్ లకే అంకితమా ..వైఖరి దారి తప్పుతుందని గ్రహించాల్సిన అవసరం ఉంది . బస్సు ప్రయాణమే సుఖమని అనేకమంది ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు, సామాన్యులు, విద్యార్థులు,రోజు వారి కూలీలు, వర్కింగ్ ఉమేన్స్ బస్సు ప్రయాణానికే మొగ్గుచూపుతుండగా, ఇప్పుడు పరిస్థితులు మరో విధంగా మారుతుండడం కొద్దిగా ఆందోళన కలిగిస్తుంది. ఫ్రీ బస్సు ఎఫెక్ట్ తో జనం బస్సు ల్లో రద్దిగా మారుతుండడం కారణం ఒకటైతే,ముఖ్యంగా బస్సులో పరిమితికి మించి ఎక్కుతుండడం ఇంకొకటి...వారు పుట్ బోర్డ్ పైనే ప్రయాణం చేస్తూ ప్రమాదాలు కోరి తెచ్చుకుంటున్నారని కొంతమంది మేధావులు వాపోతున్నారు. సమయానికి మరి కొన్ని బస్సులు కేటాయించాలని సాధారణ ప్రయాణికులు, మరియు కళాశాల విద్యార్థులు, కోరుతున్నారు. ఫుట్ బోర్డు ప్రయాణం నేరమని ఆర్టీసీ యాజమాన్యం స్పందించి తగు చర్యలు చేపట్టాలని వారు కోరుచున్నారు.జరగరానిది జరిగితే ఎలా.... ఇంటిదగ్గర ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులకు సమాధానం ఎవరు చెప్పాలని సోషల్ మీడియా లో నేటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. టిజీ ఎస్ ఆర్టీసీ వారు సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవాలి, ప్రయాణికులకు నిత్యం అవగాహనా కల్పించాలని కోరుతున్నారు.

# క్రీడా దుస్తులు పంపిణీ...



- చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని పిలుపు..

చిగురుమామిడి,నవంబర్ 25(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్,సభ్యులచే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతోపాటు,ఆటలల్లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే శారీరక,మానసిక పటుత్వం ఎక్కువని నచ్చిన ఆటలల్లో రాణించి మన పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త కైలాసం,కొత్త తిరుపతి,జనవేని అనిల్,సయ్యద్ షరీఫ్, కానవేని శివకుమార్,కోల జీవన్,జెరిపోతుల ప్రవీణ్,చీమూర్తి మల్లయ్య,రావుల రవీందర్,పత్తెం తిరుపతి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చీమూర్తి విజయలక్ష్మి,పాఠశాల మాజీ చైర్ పర్సన్ సుదగోని,అనిత,ఇరుపాఠశాలల ప్రాధానోపాధ్యాయులు సాదిఖ్ మసర్రత్ అలి,శ్రీనివాస్ రెడ్డి,ఉపాద్యాయులు కాళిదాసు,రాచెల్ ఎలియాస్,కరుణాకర్,రాజు,మరియు బండి రాజ్ కుమార్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ అవార్డు అందుకున్న చిన్నదర్పల్లి సిరసాని నర్సిములుభాగన్న



తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 మహబూబ్నగర్ జిల్లా అబ్దుల్ కలాం 93.వ జయంతి మరియు సర్దార్ వల్లభభాయ్ పటేల్ 149.వ జయంతి పురస్కారాలు-2024,25-11-2024 ఆదివారం హైదరాబాద్ రవింద్రభారతిలో ఘనంగా అందులో భాగంగా మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలం చిన్న ధర్పల్లికి చెందిన శిరసని నర్సింలు కు అవార్డును అందజేశారు.డా ఎస్. సరోజనమ్మ అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు ఆధ్వర్య%శీ%లో ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞశర్మ మరియు సినీ హీరో నరేన్ తేజ్ కొమురం భీమ్ అవార్డు తో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ కుమార్ యాదగిరి దశరథమ్ ఆంజనేయులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలు ఎక్కడ పూజించబడతారో.. అక్కడ దేవతలు నడయాడినట్టే: జిల్లా సివిల్ జడ్జి పద్మావతి







నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) నవంబర్ 25 ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలను పూజించినట్టేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి పేర్కొన్నారు.. కుటుంబంలోని మహిళల మధ్య సఖ్యత సమన్వయం ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తలేవని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో గల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్సక్షన్ నిర్వహించ బడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ట్రైనీ కలెక్టర్ సాకేత్ కుమార్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మహిళకు ఓ గొప్ప స్థానం ఉందని మహిళను గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే కుటుంబంలో అమ్మాయి అబ్బాయి అని తేడా చూపిస్తూ పెంచడం వలన కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెప్పారు.. ఎప్పుడైతే తల్లిదండ్రులు ఆడవారి పట్ల గౌరవంగా ఉండడం గౌరవంగా నడుచుకోవడం మంచి నడవడిక పద్దతులు నేర్పినట్లయితే అదే నడవడికతో పిల్లలు సమాజంలో ఉంటారని తెలిపారు.. అదేవిధంగా కుటుంబంలో కుటుంబ పెద్దలను పిల్లలు గౌరవిస్తే అది చూసి ముందు తరాల పిల్లలు కూడా గౌరవించడం నేర్చుకుంటారని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడైతే మహిళలు గౌరవింపబడతారో అప్పుడు సమాజంలోని మహిళలను కూడా గౌరవంగా చూడడం జరుగుతుందని వారు చెప్పారు.. మహిళల సంరక్షణార్థం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇంట్లో పెద్దలు మంచి చెడు చెప్పకపోతే ఇలాంటి నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతారని తెలిపారు.సుమారు కొన్ని వేల కేసులు గృహహింస కేసులు, వరకట్న వేధింపుల కేసులు నమోదు కావడం బాధాకరంగా ఉందని న్యాయమూర్తి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని కేసులు నమోదు కావడానికి కారణం కూడా ఇంట్లో పెద్దలు చిన్నపాటి సమస్యలు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడం కలుపుకొని పోవడంతో కేసుల వరకు వెళ్ళవని వారు చెప్పారు.. అనవసరంగా కేసుల బారిన వెళ్లి ప్రశాంతమైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు.. ఒక కుటుంబం నిలవాలంటే ఇంటి పెద్దల బాధ్యత ముఖ్యంగా ఉంటుందని మరోసారి గుర్తు చేశారు.. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు అబ్బురపరిచాయి.. పలువురు మహిళలను అలాగే నాటక ప్రదర్శన చేసిన చిన్నారులను మరియు వివిధ రంగాల్లో సేవలు అందించే మహిళ లను ఘనంగా సన్మానించారు.. వీరిలో వైద్య రంగం డా.. రోహిణి, న్యాయవాది వసంత కుమారి, టీచింగ్ విమల సామజ సేవా రంగం లో లక్ష్మి దేవి, స్పోర్ట్స్ రంగంలో శ్రీవాణి, పరిశ్రమిక రంగంలో లత లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సఖి అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, కౌన్సిలర్లు, సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం సాధించిన నెలలోపే మృత్యు ఒడిలోకి చేరిన ఉపేందర్ రావు

- కన్నీటి సాగరంలో మునిగితేలిన మృతుడి కుటుంబ సభ్యులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- సోమవారం రోజున ఉద్యోగ నిర్వహణలో భాగంగా, బయలుదేరి వస్తున్న క్రమంలో, లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. వివరాలలోకి వెళ్తే, బయ్యారం మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన సంద్ర ఉపేందర్( ఎస్ జి టి. 2024)ఉపాధ్యాయుడు. మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం, బావురుగొండ గ్రామ సమీపంలో రహదారిపై లారీ డీ కొట్టడంతో, అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను మద్రిగూడెం ఫుల్సంవారి గుంపు పాఠశాలలో ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా, ఉదయాన్నే బయలుదేరి వస్తున్నా క్రమంలో, అటుగా వస్తున్న లారీ డ్రైవర్ కానసాని మణికంఠ,%ం/శీ% భాస్కర్ యాదవ్ 35సంవత్సరాలు, తాళ్ల దేవరపల్లి గ్రామం, కందూర్ మండలం, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వాస్తవ్యుడిగా గుర్తించారు. వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంద్ర ఉపేందర్ రావుకు భార్య స్వప్న కుమారుడు ప్రేమ తేజ్, కూతురు శాన్విత ఉన్నారు. ఈ మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు కన్నీటి సాగరంలో మునిగితేలారు. కొత్తపేట గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.



# స్వామి వివేకానందుడికి భజరంగ్ దళ్ పుష్పాంజలి

- వివేకానందుడి బోధనలు యువతరానికి ఆదర్శం
- భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు

నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన వేదాంత, యోగా, తత్వశాస్త్ర పితామహుడు స్వామి వివేకానందుడిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు పిలుపునిచ్చారు.చెన్నారావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహాన్ని సోమవారం ఆయన సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శివ రాములు మాట్లాడుతూ... వివేకానందుడి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. యువతరం చెడు ప్రభావాలకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తయారు చేయడానికి యువకులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. విశ్వాసం, నమ్మకం సడలిపోకుండా, భయాన్ని వీడనాడి లక్ష్యం చేరేవరకు ప్రయాణించాలని కోరారు. వివేకానందుడు చెప్పినట్లు మందలో ఉండకుండా... వందలో ఒకడిగా ఉండేందుకు యువకులు ప్రయత్నించాలని శివ రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ చెన్నారావుపేట తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి.. ఎమ్మార్వో ఫణి కుమార్ ను కలిశారు. చెన్నారావుపేట



బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వివేకానందుని విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్ నిర్మించిన ప్రాంతాలతో పాటు... ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన భూమిని కూడా అధికారికంగా సర్వే చేయించాలని ఎమ్మార్వోకు కు విజ్ఞప్తి చేశారు. భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని బయటికి తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఆదిత్య సాయి, విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, సురక్ష ప్రముఖ్ చరణ్ పాల్గొన్నారు.

# ఎన్ఐటి రూర్కెలా నుండి డాక్టరేట్ పట్టా పొందిన నర్సంపేట వాసి మర్కాల కార్తీక్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన మర్కాల కార్తీక్ రెడ్డి పీహెచ్డి డిగ్రీలో భాగంగా ఎన్ఐటి రూర్కెలా ఈఈఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వెంకటరమణ నాయక్ మరియు ప్రొఫెసర్ అనూప్ కుమార్ పాండా పర్యవేక్షణలో సోలార్ ఎనర్జీని గ్రిడ్ కి అనుసంధానం చేస్తూ విద్యుత్ యొక్క నాణ్యతను పెంచే విధంగా మల్టీఫంక్షనల్ సిస్టంను డెవలప్ చేయడం జరిగింది. ఈ పరిశోధనకు గాను ఎన్ఐటి రూర్కెలా కార్తీక్ రెడ్డి కి పీహెచ్డీ డిగ్రీ ని ప్రధానం చేసింది. ఈయన చేసిన పరిశోధనా ఫలితాలు వివిధ అంతర్జాతీయ జర్నల్స్ లో మరియు సదస్సులలో ప్రచురించబడ్డాయి.ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐఈఈఈ సంస్థ గత సంవత్సరం సింగపూర్లో నిర్వహించినటువంటి ఐఈకాన్ అంతర్జాతీయ సదస్సులో తన పరిశోధన ఫలితాన్ని ప్రదర్శించడం జరిగింది. వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొని ఈ సదస్సులో తన ఫలితమైన మల్టీ ఫంక్షనల్ సోలార్ సిస్టం అడాప్టివ్ ఫిల్టరింగ్ కంట్రోల్ స్కీమ్స్ ద్వారా నియంత్రించబడుతూ చాలా సులువుగా సోలార్ ఎనర్జీని గ్రిడ్ కి అనుసంధానం చేస్తూ విద్యుత్ నాణ్యతలో ఎదురయ్యే వివిధ సమస్యలను అదిరోహిస్తుందని, సోలార్ ఎనర్జీ అందుబాటులో లేని సమయంలో కూడా విద్యుత్ నాణ్యతను పెంచడం ఈ సిస్టం యొక్క ప్రత్యేకత అని తెలియజేశారు. ఈయన చిన్నతనంలోనే తన తల్లి మరణించడంతో ప్రాథమిక విద్యను కొమ్మాలలోని ప్రభుత్వ పాఠశాలలో , ఉన్నత విద్యను నర్సంపేటలోని తన మేనమామ మరియు అమ్మమ్మ సహకారంతో జడ్పీహెచ్ఎస్ బాలుర హై స్కూల్లో అభ్యసించడం జరిగింది.తన ముందున్న ధ్యేయం పోస్ట్ డాక్టరల్ ఫెలోగా అత్యున్నత పరిశోధన చేయాలని కోరుకుంటున్నారు.నర్సంపేట లోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగంలో 10 సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసి ప్రస్తుతం బెంగళూరులోని ప్రెసిడెన్సీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. పీహెచ్డీ డిగ్రీ పొందిన



సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ప్రెసిడెన్సీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నిస్సార్ అహ్మద్ మరియు అధ్యాపక బృందం కార్తీక్ రెడ్డిని అభినందించారు.

# ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వాంకిడి విద్యార్థిని శైలజ

- శైలజ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- శైలజ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):-అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గత నెల ఫుడ్ పాయిజన్ జరిగి చాలామంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారని, ముఖ్యంగా శైలజ అనే విద్యార్థిని 25 రోజుల పాటు హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందిందని, విద్యార్థిని మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల



రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా గిరిజన అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని చనిపోయిందని, విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మోకుదెబ్బ నాయకులు



సుల్తానాబాద్,నవంబర్–25 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వంచే తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా నియామకమైన నేరెళ్ల శారదా గౌడ్ ను మహిళా కమిషన్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి అంజి గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మిక కుటుంబంలో జన్మించి క్రమశిక్షణ, అంకిత భావం గల నాయకురాలిగా ఎదిగిన శారద నియామకం జాతికి ఆదర్శనీయమని,తను మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ శాఖ ఓదెల మండల అధ్యక్షులు బండ నిఖిల్ యాదవ్,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లాస్వామి,అవుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## తెల్ల రాళ్లపల్లి గ్రామంలో మందు మేహంపై వైద్యాధికారి అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి పానుగల్ మండలం తెల్ల రాళ్ల పల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అధిక రక్తపోటు రాకుండా ప్రజలకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యుధికారి తార శశాంక్ అవగాహన కల్పించడం జరిగింది ఆహారం పండ్లు గాని శుభ్రమైనవి కూరగాయలు గాని మనకు హెల్త్ పరమైనటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని చెప్పడం జరిగింది అదేవిధంగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంతోష్ దేవి తెల్ల రాళ్ల పల్లి గ్రామం ప్రజలకు తెలియజేయడం జరిగింది

## ప్రజల అర్జీలను త్వరగా పరిష్కరించాలి



**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**- ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–25 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు మొత్తం 25 దరఖాస్తు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో అవగాహన సదస్సు



ధర్మసాగర్ నవంబర్ 25 తెలంగాణ పత్రిక:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముప్పారం గ్రామంలో గల కస్తూరిబా పాఠశాలలో సోమవారం విద్యార్థినిలకు ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సైబర్ క్రైమ్స్ అవగాహన మహిళా భద్రత 100 డయల్ గంజాయి లాంటి మత్తుమందుల సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించి పాఠశాలలోని విద్యార్థినులకు అవగాహన కల్పించడమయినది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సలీం నరేష్ శ్రీనివాస్ కుమారస్వామి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఉపాధ్యాయినులు భోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలువు దీరిన చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం

పాలకుర్తి నవంబర్ 25(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లాపాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా లావుడ్య మంజుల భాస్కర్ నాయక్ . వైస్ చైర్మన్ గా అనుముల మల్లారెడ్డి మరియు డైరెక్టర్లుగా నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్. పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్.పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యం పాలకుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గిరగాని కుమార్ కార్యదర్శి బైరు భార్గవ్ దేవరుప్పుల అధ్యక్షుడు నల్లా శ్రీరామ్ కొడకండ్ల అధ్యక్షులు సురేష్ నాయక్. ఏ ఎం పి తొర్రూర్ చెర్మెన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి. ఎఎంసి కొడకండ్ల మాజీ చెర్మెన్ ఎర్రబెల్లి రాఘవ రావు. పాలకుర్తి ఎఫ్ ఎస్



సి ఎస్ మాజీ చెర్మెన్ అడ్డూరి రవీందర్ రావు మహిళా కమిషనర్



సభ్యురాలు చిట్యాల శ్వేత తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగుల తో విజయోత్సవ సభకు పకడ్బందీగా స్థలం ఎంపిక

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన**
**- అనువైన స్థలాలను పరిశీలిస్తున్న కలెక్టర్**
**- గ్రూప్ 4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–25 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్దపల్లిలో జరుగునున్న విజయోత్సవ సభకు అనువైన స్థలాన్ని పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలైన పెద్దకల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం లో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ



సభ జరుపుతుందని అన్నారు.నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం పెద్ద కల్వలలో ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని, నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని, ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ప్రారంభించిన సోషల్ వారోత్సవాలు

నర్సంపేట నవంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల నందు వివిధ రాష్ట్రాల భాషలు , రాజధానులు, రాష్ట్ర చిహ్నాలు సాంప్రదాయాలు, సంస్కృతులు , పండుగలు, భౌగోళిక పరిస్థితులు స్థితిగతులను తెలియపరచే విధంగా సోషల్ వీక్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రాష్ట్రాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థిని విద్యార్థులు గ్రూపులుగా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించడం జరిగింది . దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఆయా రాష్ట్రాల యొక్క నృత్యాలను పండగ విశిష్టతలను ప్రతిబిమించేలా ప్రదర్శించడం జరిగింది. ప్రిన్సిపాల్ నవీన్ రావు కార్యక్రమాన్ని ఉద్దేశించి వివరిస్తూ చిన్నతనంలోనే విద్యార్థులకు వివిధ రాష్ట్రాల గురించి అవగాహన కల్పించడం వల్ల అక్కడి ప్రజల భాష విధానాలు, శీతోష్ణ పరిస్థితులు తెలుసుకుంటారని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,



అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ రమేష్, మరియు ఉపాధ్యాయురాలు అమూల్య,



స్రవంతి, లావణ్య, సృజన, ముంతాజ్, లహరి, నేహా రిజ్వానా, శ్వేత , మరియు పి ఈ టీ నిరోష తదితరులు పాల్గొనడం జరిగింది.

# మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం

**- యువత రాజకీయాల్లోకి రావాలన్నా తిరుపతిరెడ్డి...**

చిగురుమామిడి,నవంబర్25(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రెడ్డి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసేన ప్రతి కార్యకర్తకు నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని తెలిపారు.దశబ్దాల కాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన తిరుపతి రెడ్డిని గుర్తించి పార్టీ అధిష్టానం మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చెయలని రైతన్నల సంక్షేమము కోసం నిరంతరం కృషి చేయాలని రెడ్డి యాదగిరి వెల్లడించారు.కంది తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.యువత రాజకీయాల్లోకి రావాలని యువతకు తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతల మైపాల్ రెడ్డి,వరుకొలు సంతోష్ కుమార్, యువజన హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బోయిని వేణుగోపాల్,మండల నాయకులు జిల్లాల రమేష్,గొట్టే రఘు బాబు,వడియాల సంతోష్ రెడ్డి,కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి,గ్రామ యూత్ నాయకులు



శ్రీనివాస్,బోయిని సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట పోలీస్ స్టేషన్ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర బృందం ఐపీఎస్ అధికారుల శిక్షణ పర్యటన భాగంగా నిన్న సోమవారం తీగలపల్లి గ్రామంలో ట్రైనీ ఐపీఎస్ అధికారులు సామాన్య మనుషుల్లాగా గ్రామంలోని రోడ్లను స్వయంగా తమ చేతులతో చీపుర్లు పట్టుకొని తమ వంతు శ్రమదానం నిర్వహించారు అనంతరం నవాబుపేట పోలీస్ స్టేషన్ను సందర్శించారు. నవాబుపేట పోలీస్ సిబ్బంది కేంద్ర ట్రైన్ ఐపీఎస్ అధికారులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు అధికారులతో ముచ్చటించి కార్యకర్తలు ఎలా సాగుతున్నాయో తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ మెరుగైన ప్రమాణాలతో ముందుకు సాగుతుందని,నవాబుపేట ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ ఐపీఎస్ లు గోపీనాథ్,కుమార్, శుభం, సౌమ్య మిశ్రా, విశాఖ గుప్త, అష్తోష్ గుప్తాలతో పాటు ఏఎస్ఐ జనార్ధన్ శెట్టి నాయక్ పిసి హుస్సేన్ పీసీ భాస్కర్ పిసి జావిద్ పిసి తీగలపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ నరేందర్ స్కూల్ హెడ్మాస్టర్ శేఖర్,





కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నేతి కోపుల ఆశన్న గ్రామస్తులు తదితరులు

## సాంస్కృతిక రథసారథి వెన్నెలకి శుభాకాంక్షలు తెలియజేసిన ధారాభాస్కర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 మహబూబ్నగర్ జిల్లా.తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ కుమార్తె వెన్నెలకు నిన్న తన స్వగృహంలో జడ్చర్ల నియోజకవర్గం టీపీసీసీ కో ఆర్డినేటర్ జడ్చర్ల నియోజకవర్గం ధారా భాస్కర్ గద్దర్ రాహుల్ గాంధీ ఫోటోను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీజే డాక్టర్ "అబ్దుల్ కలాం అవార్డును వరించిన పడకంటి భారతమ్మ



తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 ఎ.పి.జె. అబ్దుల్ కలాం 93.వ జయంతి మరియు సర్దార్ వల్లభభాయ్ పటేల్ 149.వ జయంతి, నిన్న 24-11-2024, ఆదివారం హైదరాబాద్ రవింద్రభారతిలో పడకంటి భారతమ్మ పడకంటి యాదగిరి అంగన్వాడి టీచర్ థర్డ్ సెంటర్ 20 సంవత్సరాలుగా 5, స" రాలు ఉండే పిల్లలకు మరియు గర్భవతులు బాలింతలు, పిల్ల తల్లులు, ఉన్న మహిళలకు సేవలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సోషల్ యాక్టివిటీస్ కార్యక్రమాలు వారికి టైం దొరికినప్పుడు భార్యాభర్తలు సంపాదించిన డబ్బుతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వారు చేసే సేవా కార్యక్రమాలు గుర్తించి పడకంటి భారతమ్మ వైఫ్ ఆఫ్ యాదగిరి లకు అవార్డునుఅందించారు.అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్య%శీ%లో ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞశర్మ మరియు సినీ హీరో నరేన్ తేజ్ కొమురం భీమ్ అవార్డు తో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ కుమార్ యాదగిరి దశరథమ్ ఆంజనేయులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను కలిసిన రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు



తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.నవంబర్ 25 సోమవారం హైదరాబాద్ లో నిర్వహించిన రవీంద్రభారతి లో జరిగిన బీసీ ల సమరభేరి సభలో భాగంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ కృష్ణయ్యను కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు, మరియు జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి సంబు ఎలాందర్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ల హక్కులకోసం గట్టిగా పోరాడాలి, అవసరం అయితే మరో ఉద్యమం చేయాలని, త్వరలోనే రాజన్న సిరిసిల్లా జిల్లా పర్యటన చేస్తానని చెప్పుకొచ్చారు.

## అర్హులైన పేదలకు సదుపాయాలు కల్పించాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)ధర్మ సమాజ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత కొంత కాలంగా ప్రభుత్వం పేద, మధ్య తరగతి, ఇబిసి ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి, ఇల్లు భూమి మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోలకు వినతి పత్రం అందజేశారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున ఏకశిలా పార్క్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ధర్మ సమాజ పార్టీరాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్లను తెలియజేస్తు. ఉచిత విద్య కేజీ టు పీజీ వరకు, ఉచిత వైద్యం, అర్హత కలిగిన వారికి నీటి సౌకర్యం ఉన్న ఒక ఎకరం భూమి, అర్హులందరికీ 200 గజాలతో నాలుగు గదులు ఇల్లు నిర్మించడం, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడంగ్యారంటీలను అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందనీ కోరారు

# కేసీఆర్ మౌనం వెనక మర్మమేంటి.!?..

**- రేవంత్ రెడ్డి మాటలకు అర్థమేంటి.!?**
**- కేసీఆర్ ను రెచ్చగొట్టే ఎత్తుగడ.!?**
**- గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ తీరుపై విస్తృత చర్చ**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ సీఎం కేసీఆర్ మౌనం.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం తెప్పిస్తోంది.. ఫాంహౌస్‌లోనే ఉంటావా.!? ప్రజల్లోకిరావా అంటూ గులాబీ దళపతికి సవాల్ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఓడగొడితే ప్రజల ముఖం చూడవా.? అంటూ కేసీఆర్ ఇగోను టచ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తున్నారు. కేసీఆర్ మౌనం వెనక వ్యూహం ఉందా.!? రేవంత్ మాటల్లో ఎత్తుగడ కనిపిస్తోందా.!? కేసీఆర్ మౌనంగా ఉంటున్నారంటే ఏదో కథ ఉందని రేవంత్ రెడ్డి ఆందోళన చెందుతున్నారా.!? లేక రెచ్చగొట్టి గులాబీ దళపతిని ప్రజల్లోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారా.!? అసలు తెలంగాణ గట్టు మీద సీఎం, మాజీ సీఎంల ఎత్తు గడల మర్మం ఏమిటి.!? గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్, గులాబీ దళపతి ఇగోను రేవంత్ రెడ్డి టచ్ చేసే ప్రయత్నం చేస్తున్నట్లు అనిపిస్తోంది. మొన్నటి వరకు గులాబీ దళపతి మౌనం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా కొనసాగింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మాటలు టాక్ ఆఫ్ ది పాలిటిక్స్‌గా మారుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తోన్న సభల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను టార్గెట్ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఏకంగా కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వనని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తానని చెప్పి ఓడించానని, పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా సీట్లే అని చెప్పాను చేసి చూపించానని, మళ్లీ చెప్తున్నా బీఆర్ఎస్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వను రాసి పెట్టుకోండి అంటూ సవాల్ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాదు దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ గులాబీ దళపతి ఇగోను టచ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి.

### కేసీఆర్‌ను రెచ్చగొట్టే ఎత్తుగడ..!!

మౌనంగా ఫామ్ హౌస్‌లో పడుకుంటే నీ సంగతి తెలవదనుకోకు. నీ ముందు తెలుసు. నీ వెనక తెలుసు. నీ ఉపాయం తెలుసు. ఉబలాటం తెలుసు అన్నీ తెలుసు అంటున్నారు రేవంత్ రెడ్డి. మొన్నటి వరకు కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్ అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్కసారిగా బీఆర్ఎస్ అధినేతను టార్గెట్ చేసి మాట్లాడటం హాట్ టాపిక్ అవుతోంది. అయితే కొన్నాళ్లుగా కేసీఆర్ మౌనంగా ఉంటున్నారు. అవసరమనిపిస్తే పార్టీ నేతలను ఫాంహౌస్‌కు పిలిచి మాట్లాడుతున్నారు. ఈ మధ్యే పాలకుర్తి నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడిన గులాబీ బాస్ ఎక్కడా రేవంత్ పేరు ప్రస్తావించలేదు. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది. ఫ్యూచర్ అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు కేసీఆర్. రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్ చేసిన కామెంట్స్‌ను ప్రస్తావిస్తూ తెలంగాణ ఏం కోల్పో యిందో చెప్పాలంటూనే పర్సనల్ అటాకింగ్‌కు దిగుతున్నారు. దమ్ముంటే అసెంబ్లీకిరా అని సవాల్ చేయడం వెనక కేసీఆర్‌ను రెచ్చగొట్టే ఎత్తుగడ ఉందన్న చర్చ జరుగుతోంది. వరంగల్ సభలో



రేవంత్ చేసిన నాలుగు కామెంట్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా మారాయి. ఫాంహౌస్‌లో మౌనంగా పడుకుంటే నీ సంగతి తెల్వదనుకోకు. నీ ముందు తెలుసు. వెనక తెలుసు. నీ ఉపాయం, ఉబలాటం తెలుసు అన్నారు. కేసీఆర్ ఉపాయానికి తన దగ్గర విరుగుడు కూడా ఉందంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అసలు కేసీఆర్ ఫాంహౌస్‌లో ఏం చేస్తున్నారు.!? ఇదే ఇప్పుడు అంతటా చర్చనీయాంశం అవుతోంది. అందరు అనుకుంటున్నట్లే మౌనంగా ఉంటూ కేసీఆర్ తన పని తాను చేసుకుంటూ పోతున్నారా.!? కేసీఆర్ చేస్తున్న ఉపాయం ఏమిటి.!? రేవంత్ మాటల్లో అర్థం ఏమిటి.!? ఇదే ఇప్పుడు తెలంగాణ గడ్డ మీద హాట్ టాపిక్‌గా మారింది. చూద్దాం రాబోయే రోజుల్లో ఏం జరగబోతోందో.

# కొడిమ్యాలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి**
**- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకొడిమ్యాల నవంబర్ 25.(తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి.కొడిమ్యాల మండలానికి చెందిన దాదాపు 74 లక్షల విలువగల 73 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అలాగే 180 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక గ్రామపంచాయతీ వద్ద లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా గల్ఫ్ లో మరణించిన కుటుంబాలకు గల్ఫ్ పాలసీ. వారి వారి కుటుంబ సభ్యులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు. కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్



అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు,పి సి సి సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి, నాయకులు మాజీ యం. పి. పి స్వర్ణలత, నాయకులు గుడి



మల్లిఖార్జున్ రెడ్డి,పిడుగు ప్రభాకర్ రెడ్డి,జామల్పూరి రాజేందర్,నాగభూషణ్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,శోభన్, మల్లేశం,గోల్కొండ రాజు, గాజుల అజయ్,వినోద్ రెడ్డి,నాగార్జున,శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలంలోని చెరువు ఎఫ్టిసి బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన జూల రాజన్న తాను ధరణి పోర్టల్ లో చేసుకున్న దరఖాస్తును త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ ఇందారం ఓపెన్ కాస్టులో ముంపునకు గురైన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మల్లేశం తమ గ్రామానికి మిషన్ భగీరథ నీటి కొరకు పైప్ లైన్లు, నల్ల కనెక్షన్లు ఇచ్చారని, నీటిని అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాజీపేట మండలం గుల్లాపహాడ్ గ్రామానికి చెందిన కుంరం విజయలక్ష్మి తాను 2018లో ముత్యంపల్లి అంగన్వాడి కేంద్రం-1 కొరకు జరిగిన నియామకాలలో ఎంపిక అయ్యానని, ఈ



విషయమై విచారణ జరిపి తనకు నియామక పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మొహమ్మద్ యూసఫ్ హుస్సేన్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మినీ డిస్నీల్యాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఆదిల్పేట గ్రామానికి చెందిన గురుండ్ల గంగుబాయి తాను పత్తి పంటను సాగు చేయగా ఆన్ లైన్ లో వరి పంట అని నమోదు కావడంతో తాను పత్తిని విక్రయించలేకపోతున్నానని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన వేల్పుల లింగక్క తనకు గ్రామ శివారులో భూమి ఉందని తనకు పంట రుణం, రైతుబంధు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల



పట్టణంలో గర్మిళ్ల ప్రాంతానికి చెందిన బైరి భానుమతి తనకు గల భూమికి సంబంధించి నూతన పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు పట్టణంలోని వీధి కుమ్మరి బొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసా బేగం ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా తమ ఇల్లు మొత్తం కూలిపోయి ఇంటిలోని విలువైన సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయిందని, తమకు నష్టపరిహారంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం క్రింద ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకల జన భోజనాలను జయప్రదం చేద్దాం...

**- గిరిజన సంఘాల జేఏసీ**

(తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా నవంబర్ 25): మానవత్వం అనే కులం గుణం కలిగిన మంచి మనసుల సకల జనుల భోజనాల ను జయప్రదం చేయాలని గిరిజన సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు . సోమవారం నాడు ఎన్ఎస్పీ క్యాంపులో గల బంజారే భవన్లో గిరిజన సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రవిచంద్ర చౌహాన్ తదితరులు మాట్లాడుతూ కులాల పేరిట మనుషులను వేరు చేయటం మతాల పేరిట వేరు చేయటంఏ రూపం ల్లో జరిగిన ప్రజాస్వామ్యవాదులు మానవత్వం కలిసిన మంచి మనసులు నిరసించాలని వారు పిలుపునిచ్చారు . మానవత్వం కూడినటువంటి మనుషులందరు కలియకే జనం భోజనాలని వారు అన్నారు . డిసెంబర్ 1 సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నడిచే జన భోజనాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు . ప్రత్యామ్నాయ సాంస్కృతిని పెంపొందించి కుల నిర్మూలన చైతన్యంతో ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు ప్రజలు ఉద్యోగులు అందరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు . ప్రజల ఐక్యతతోనే గిరిజన సమస్యలు పరిష్కారం అవుతాయని దానికి సమాజం కూడా ఆమోదించాలని వారు అన్నారు . అన్ని కులాల ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు కుల భోజనాలకు వెళ్లి



కుల గొప్పతనాన్ని చాటింపు వేయటం రాజ్యాంగ విడుదూరం వారు సందర్భంగా విమర్శించారు . రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రజా ప్రతినిధులు కుల మత కార్యకలాపాలకు దూరంగా ఉండవలసిన అవసరం ఉందని వారు విజ్ఞప్తి చేశారు . డిసెంబరు ఒకటి ఆదివారం నాడు బల్లేపల్లిలో మలీదు జగన్ గారి తోటలో జరిగే సకల జన భోజనాలను జయప్రదం చేయాలని వారు ఖమ్మం ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ , ఎల్ ఎ పి ఎస్ ఇంచార్జ్ బానోత్ రంజిత్ నాయక్ , బొల్లి రాములు , ఏఐబిఎస్ఎస్ బానోత్ బిక్కు నాయక్ , గిరిజన సమైక్య నాయకులు బోడ వీరన్న , సేవాలాల్ సేన నాయకులు రాజకుమార్ , సాయి నాయక్ , జగదీష్ నాయక్ , సురేష్ నాయక్ , శరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి...

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్**
**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-25 ( తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సర్వే ఎన్యుమరేటర్ లు పెద్దపల్లి కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి మొత్తం 2 లక్షల 46 వేల 167 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 64 వేల 857 ఇండ్లు (100 శాతం), పట్టణ ప్రాంతాలలో 81, 310(97.37 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలంలోని చెరువు ఎఫ్టిసి బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన జూల రాజన్న తాను ధరణి పోర్టల్ లో చేసుకున్న దరఖాస్తును త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ ఇందారం ఓపెన్ కాస్టులో ముంపునకు గురైన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మల్లేశం తమ గ్రామానికి మిషన్ భగీరథ నీటి కొరకు పైప్ లైన్లు, నల్ల కనెక్షన్లు ఇచ్చారని, నీటిని అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాజీపేట మండలం గుల్లాపహాడ్ గ్రామానికి చెందిన కుంరం విజయలక్ష్మి తాను 2018లో ముత్యంపల్లి అంగన్వాడి కేంద్రం-1 కొరకు జరిగిన నియామకాలలో ఎంపిక అయ్యానని, ఈ విషయమై విచారణ జరిపి తనకు నియామక పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మొహమ్మద్ యూసఫ్ హుస్సేన్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మినీ డిస్నీల్యాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఆదిల్పేట గ్రామానికి చెందిన గురుండ్ల గంగుబాయి తాను పత్తి పంటను సాగు చేయగా ఆన్ లైన్ లో వరి పంట అని నమోదు కావడంతో తాను పత్తిని విక్రయించలేకపోతున్నానని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన వేల్పుల లింగక్క తనకు గ్రామ శివారులో భూమి ఉందని తనకు పంట రుణం, రైతుబంధు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలో గర్మిళ్ల ప్రాంతానికి చెందిన బైరి భానుమతి తనకు గల భూమికి సంబంధించి నూతన పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు పట్టణంలోని వీధి కుమ్మరి బొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసా బేగం ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా తమ ఇల్లు మొత్తం కూలిపోయి ఇంటిలోని విలువైన సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయిందని, తమకు నష్టపరిహారంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం క్రింద ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణ పచ్చదనంతో ఉండాలి

**- మహమ్మద్ పెద్ద అక్బర్**



నవంబర్ 25: తెలంగాణ పత్రిక చిన్నశంకరంపేట:తాను సంపాదించిన దానిలో కొంతమేరకు ఆర్థిక సాయం చేయాలన్న తపనతో సొంత గ్రామమైన ఖాజాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తను చిన్నప్పుడు చదువుకున్న పాఠశాల కు ఈ చెట్లను బహుకరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఆధ్వర్యంలో 24 కొబ్బరి చెట్లను పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ పెద్దఅక్బర్ బహూకరించి పాఠశాల ఆవరణలో సోమవారం ఆవరణలో కొబ్బరి చెట్లు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. పాఠశాల ప్రాగణం పచ్చదనంతో ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలనీఅన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు గ్రామంలో ఇప్పటికే తన వంతు సహాయ సహకారాలు ఎన్నో అందించమని ఇప్పటికే గ్రామంలో తన సొంత డబ్బులతో తన తండ్రి గారైన కీర్తిశేషులు మదర్ హుస్సేన్ జ్ఞాపకార్థం పీర్ల మసీదు నిర్మించి ఖాజాపూర్ గ్రామంలో గాంధీ విగ్రహం బహూకరించి ప్రతిష్టించి నందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, కమ్మరి ప్రభాకర్, దిడ్డి యాదగిరి . ఆర్పిఎం రాములు బాచుపల్లి పాండు, శ్రీనివాస్, లియాకత్, శ్యామ్, బెస్త శ్రీనివాస్, మన్నే పోచయ్య, నరసయ్య, పోచయ్య, మహమ్మద్ అఖిల్, మహ్మద్ యూసుఫ్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్, శ్రీనివాస్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**- మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ తెలిపారు. జగదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామాల ప్రత్యేక అధికారులకు, గ్రామపంచాయతీ కార్యదర్శిలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించాలని, ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో ఏదైనా ఒక పనిని కనీసం 50 మంది కూలీలతో ప్రారంభించాలని అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో వంద రోజులు కూలీ పని చేసి మంచి వర్కర్ గా గుర్తింపు పొందిన వ్యక్తిని, హరితహారంలో భాగంగా మొక్కలను సంరక్షించే బాధ్యతలు చేపట్టిన ఒక హరిత సైనికున్ని, గ్రామంలో ఎలాంటి అపరిశుభ్ర వాతావరణం లేకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించిన ఒక పారిశుద్ధ్య కార్మికుని గుర్తించి మాజీ ప్రజా ప్రతినిధుల, గ్రామ ప్రజల సమక్షంలో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలలో మొక్కలను పెంచేందుకు విత్తనాలను నాటాలని, నర్సరీలో ప్రత్యేకంగా కరివేపాకు, మునగా, ఈత మొక్కలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, మండల పంచాయతీ అధికారి ఎండి కాజా మొయినుద్దీన్, ఉప తహసిల్దార్ రఘువీరారెడ్డి, ఏపీవో శ్యామల, ఈసీ సుధాకర్, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుంరం భీమ్ ఆసిఫాబాద్ -జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా రాథోడ్. రవీందర్, ప్రధానకార్యదర్శిగా మడావిగోపాల్**



కొమరం భీం ఆసిఫాబాద్ నవంబర్ 25,తెలంగాణ పత్రిక తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం కుంరం భీమ్-ఆసిఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు జిల్లా ఎన్నికల అధికారి జి,అశోక్ వీరన్న.తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఆదివాసీ భవన్ లో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,పూర్వ జిల్లా అధ్యక్షులు, ప్రసాద్. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్కా. ఉద్దవ్ నివేదికను ప్రవేశపెట్టగా చర్చ ఆమోదం అనంతరం ఎన్నికల అధికారి పరిశీలకులు రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ నిర్వహణలో 2024 -26 రెండు సంవత్సరాలకు కుంరం భీమ్ - ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ కమిటీ కి జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా మడావిగోపాల్,అసోసియేషన్,అధ్యక్షులు వెడ్మాయశ్వంత్ రావ్,కోశాధికారి,కూడమేత ఆనంతి,ఆర్గనైజేషన్ కార్యదర్శులు గుండం.లక్ష్మన్, మహిళా కార్యదర్శులు కొట్నాక్ శకుంతల దుర్వ శైలజా ఎన్నికల అనంతరం రాష్ట్ర కార్యదర్శి,రాములు నాయక్ మాట్లాడుతూ విద్యా రంగం ఉపాధ్యాయ సమస్యలపై తెలంగాణ తెలంగాణా రాష్ట్రట్రైబల్ టీచర్స్ యూనియన్ ప్రాతినిధ్యం చేస్తూ,ఉద్యమ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుందనితెలంగాణా రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం ఇది మన మాతృ సంస్థ అని గిరిజన సంక్షేమ శాఖలో ప్రాథమిక పాఠశాల ల కు గిరిజన విద్యా వికాస కేంద్రంఅని పేరు ను గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గా మార్పించిన ఘనత గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం దేనని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,సి అర్ టీ (ఉపాధ్యాయ) సమస్యలను పరిష్కరిస్తూపనికి తగ్గిన గౌరవ వేతనం ప్రతి నెల ఇచ్చే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము, ప్రభుత్వం ఇచ్చిన ఉపాధ్యాయ హామీలను వెంటనే అమలు చేయాలని పాత బాకీ డీఏలను వెంటనే ఇవ్వాలి,ఈ కుబేర్ పేరుతో జాప్యం జరుగుతున్న పెండింగ్ బిల్లను మంజూరు చేయాలలని,ఆశ్రమ పాఠశాల లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పైనా పని ఒత్తిడి తగ్గించాల్సిందిగా ప్రభుత్వం దృష్టిలో సమస్య తీసుకోని వెళ్లాలని. గిరిజన ప్రాంతంలో ఆంగ్ల మధ్యమంలో పదవ తరగతి లో వంద శాతం రిజెల్ట్ రావాలని ఉన్నత అధికారులు ఒత్తిడి మానుకోవాలని,రిటైర్డ్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు పదవి విరమణ మరుసటి రోజే గ్రాటివిటీతో సహా మొత్తం రాయితీలు అందించాలని డిమాండ్ చేస్తున్నాము,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్, రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలు పైనా రాజి లేని పోరాటం చేస్తామని సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని భవిష్యత్ లో (టీ డబ్ల్యూ టీ యూ )బలపరిచే (యం ఎల్ సి )అభ్యర్థి ఎన్నికల్లో గెలిచే విధంగా సంఘం బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చినా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుసీనియర్ కార్యకర్తలు,(టీ డబ్ల్యూ టీ యూ) సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 25 కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన నిర్వహించనున్నట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ మాట్లాడుతూ.. జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని సీబీసీ నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, తదితరులు హాజరవుతారన్నారు.




# కుంగ్ ఫూ లో ప్రతిభ కనబరిచిన సెయింట్ అంతోనీ విద్యార్థులను అభినందించిన సి ఐ ప్రవీణ్ కుమార్




ధర్మసాగర్ నవంబర్ 25 తెలంగాణ పత్రిక: ఆదివారం న్యూ పారడైజ్ ఫంక్షన్ హాల్ కాజీపేట్ లో 9వ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ మార్షల్ ఆర్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు కిజామి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ జి ధనరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కరాటే పోటీల్లో ధర్మసాగర్ సెయింట్ అంతోని ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి అండర్ 14 స్పారింగ్ విభాగంలో ఆర్ సందీప్ ఈ కౌశిక్ స్వర్ణ పతకాలు జి ఈశ్వర్ ఈ అభినవ్ వెండి పతకాలు ఈ సుమిత్ కంచు పతకం సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులు సెయింట్ ఆంటోనీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కుంగ్ ఫు శిక్షకురాలు దామెర మేరీ ఆధ్వర్యంలో శిక్షణ పొందడం జరిగింది. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను శిక్షకురాలు దామెర మేరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఎలిజబెత్ రాణి లను ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ ప్రవీణ్ కుమార్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జాని పాష సిస్టర్స్ రాజమణి ఫాతిమా రాణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యులపై టీజీఎంసి కొరడా...

**- వేములవాడ సిరిసిల్ల నకిలీ వైద్యుల క్లినిక్స్ పై టీజీఎంసీ బృందం తనిఖీలు..**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 25:తెలంగాణా వైద్య మండలి చైర్మన్ డా మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ని యాంటీ క్వేకరి బృందం పలు నకిలీ వైద్యుల సెంటర్స్ పై తనిఖీ లు నిర్వహించారు. ఈ తనిఖీలలో సిరిసిల్లలోని గాంధీ గోపాలరావు నగర్ కి చెందిన బాబా క్లినిక్ నిర్వహిస్తున్న మాదాసు లక్ష్మణ్, పోతుగల్ రోడ్డు ముస్తాబాద్ లోని ముక్తార్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఆర్ఎంపి ముక్తర్ మరియు వేములవాడ లోని గాంధీ నగర్ కి చెందిన అశ్విని క్లినిక్ నిర్వహిస్తున్న బెజ్జంకి రవీందర్.. విచ్చలవిడిగా యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు. వీరి వద్ద హేతు బద్ధత లేకుండా రోగులకు ఇచ్చిన యాంటీబయాటిక్ ఇంజక్షన్లు వందల సంఖ్యలలో బయటపడ్డాయి. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ లేకుండా ఆధునిక వైద్యం చేయడానికి కనీస విద్య అర్హత లేకుండా కొంతమంది పదవ తరగతి మాత్రమే చదివి ఐదు నుంచి పది బెడ్స్ వేసి ఇన్ పేషెంట్ వైద్యం కూడా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. పలు నకిలీ వైద్యులు అల్లోపతి వైద్యం చేస్తూ పట్టుబడ్డారు. పలు సెంటర్స్ ఓపెన్ చేసి అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారని వెలుగులోకి వచ్చింది. తనిఖీలలో విచ్చలవిడిగా ఆంటిబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తునట్టు గుర్తించి తగు ఆధారాలు సేకరించారు. %చీఎమ% చట్టం 34,54 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయనున్నారు. ఎన్ఎంసి చట్టం ప్రకారం విద్యార్హత లేకున్నా అల్లోపతి వైద్యం చేసినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. ఇలాంటి నకిలీ వైద్యులపై ఇప్పటివరకు 300 నమోదయినాయి. త్వరలో కోర్టులో హాజరు పరిచి చట్టపరంగా శిక్షించబడతారు అని టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ పేర్కొన్నారు. చట్ట ప్రకారం అర్హత లేని వ్యక్తులకు ట్రైనింగ్ ఇవ్వడం, ప్రాక్టీస్ చేయడం చట్ట విరుద్ధ%శీ% అని గతం లో కూడా దేశం లో ఎక్కడ లేని విధంగా పలు సార్లు జి.ఒ లు ఇవ్వగా కోర్టు లు ఆ జి.ఒ లను రద్దు చేసిందని గుర్తు చేసారు. ఈ తనిఖీలలో టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజకుమార్, భరత్ సహా ఆంటీ క్వాకరీ బృందం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. త్వరలో వీరందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించబడతారని తెలంగాణ వైద్య మండలి 30 బృందాలు రాష్ట్రమంతట ప్రతి జిల్లాలలో, ప్రతి గ్రామంలో ఈ తనిఖీలు ఇలాగే కొనసాగుతాయి అని పరిమితి మించి వైద్యం చేసినట్టు గాని గుర్తిస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినందుకు కఠినంగా శిక్షించడంలో ఉపేక్షించేది లేదని టీజీఎంసి మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ హెచ్చరించారు.

# మహా ధర్నా కాదది ! బి ఆర్ఎస్ పార్టీ మహా హై డ్రామా

**- గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఈరోజు మానుకోట జిల్లా కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించింది. మహాధర్న కాదని, అదొక పెద్ద మహా డ్రామాగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి వ్యాఖ్యానించారు. అధికారం కోల్పోయిన బి ఆర్ఎస్ పార్టీకి ఏం చేయాలో తెలియక, పిచ్చి పట్టి గిరిజన రైతులకు, ప్రజా ప్రభుత్వానికి మధ్య అంతరాన్ని పెంచే కుటిల ప్రయత్నం చేస్తున్నారని, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గిరిజన రైతులని సర్వనాశనం చేసి, వారి సాగు భూములను బలవంతంగా గుంజుకొని, పోలీస్ స్టేషన్లలో అక్రమంగా నిర్బంధించి, హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ మహిళా రైతులపై దాడి చేసి, బలవంతంగా లాక్కెళ్ళి పోలీస్ స్టేషన్లో అర్ధరాత్రి వరకు హింసించిన, రోజులు గిరిజన మహిళ రైతులు, గిరిజన రైతులు మర్చిపోలేదన్నారు. పేద గిరిజన సాగు భూములను బలవంతంగా గుంజుకున్న స్థలాల్లో, ఎస్పీ కార్యాలయం, కలెక్టరేట్, మెడికల్ కాలేజీ నిర్మించి, పేద రైతులకు డబ్బులు ఎగ్గొట్టిన ఘన చరిత్ర గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంది, పార్టీ నాయకులదని అన్నారు. మానుకోట నియోజకవర్గ ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటూ బిఆర్ఎస్ నాయకులు చెప్పేవి శ్రీరంగనీతులు, దూరేవి దొమ్మర గుడిసెలు అన్నచందంగా, ఉన్నాయని అనుకుంటున్నారు. ఈరోజు కేటీఆర్ మాట్లాడుతూ.. బీజేపీ తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులందరూ తిరగబడితే, వాటిని వెనక్కి తీసుకున్నారని ప్రగల్బాలు పలికాడని, కానీ అట్టి నల్ల చట్టాలకు మద్దతు పలికింది నీ బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా! అని రైతులు ప్రశ్నిస్తున్నారు?. ప్రజలందరూ తిరగబడినా, మెడలు వంచుతారన్న భయంతో, నీ అయ్య తర్వాత మద్దతుని వెనక్కి తీసుకున్నది నిజం కాదా?, లగ చర్లలో అధికారులపై దాడి చేసింది, గిరిజన రైతులు కాదు. గిరిజన రైతుల ముసుగులో నీ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, నీ ఆధ్వర్యంలోనే. విచారణలో ఆ భయంకరమైన నిజం ఏ క్షణమైనా బయటికి వస్తుందన్న భయంతోనే మొసలి కన్నీరుకారుస్తున్నావని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణకు సంబంధించి, రైతులతో సంప్రదింపులు జరపడానికి మాత్రమే కలెక్టర్ సమక్షంలో అధికారులు అక్కడికి వెళ్లారని, ఇదే అదునుగా భావించిన మీరు కొంతమంది దుర్మార్గులు, గుండాలను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించి, ప్రజా ప్రభుత్వం చేతగానితనంగా చూపించి, ప్రజలలో సానుభూతి పొందే ఒక దుర్మార్గమైనటువంటి ఆలోచనతోనే, రేవంత్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని అన్నారు. మీ ఆటలు సాగవని ఇక్కడున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తుంచుకోవాలని, ఇలాంటి చిల్లర వేషాలు వేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వైరుధ్యాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తే పాతరేస్తామని హెచ్చరించారు.

# నిధులు సమకూర్చుకుంటూ.. సంక్షేమ పథకాల అమలు

**- 500 బోనస్ తో ఎకరాకు పదివేల లబ్ధి**

**- రికార్డు స్థాయిలో 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**- రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది**



రాయికల్ నవంబర్ 25(తెలంగాణ ప్రతిక):గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 11 నెలలు గడుస్తుందని ఇచ్చిన హామీల అమలుకు నెలనెలా నిధులు సమకూర్చుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాళేశ్వరం, మేడిగడ్డ ఎత్తిపోతల అవసరం లేకుండానే వరద కాలువల నీటితో గత లో కంటే రికార్డు స్థాయిలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలకు 500 రూపాయల బోనస్ అందిందని దీంతో రైతుకు ఎకరాకు 10వేల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో గత సంవత్సరం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కాగా ఈ సీజన్లో 1 కోటి 44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని గతం కంటే రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనమన్నారు.సన్న రకాల ధాన్యాన్ని బయట విక్రయిస్తే ప్రభుత్వం అందించే 500 బోనస్ వర్తించదని కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 18 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేపట్టిందని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు ప్రభుత్వం రుణమాఫీ అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ తో పాటు,సన్న రకాలకు 500 బోనస్ అందిస్తుందని దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ కానీ,సన్న రకాలకు 500 బోనస్ అందించిన రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి ప్రజలకు అండగా ఉండేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఆలయ చైర్మన్ లు దాసరి గంగాధర్, రాము,నాయకులు ఎద్దండి భూమరెడ్డి,బాపురపు నర్సయ్య,అత్తినేని గంగారెడ్డి,బత్తిని భూమయ్య,చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్, కొమ్ముల ఆది రెడ్డి,షాకీర్,ఏలేటి జలంధర్,,శ్రీకాంత్,నరసింహారెడ్డి,గుండేటి ఆనందం, అశోక్,రాజశేఖర్,రమేష్ నాయక్, నాగరాజు,శివ,రాజేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మడలేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రతాప్ రెడ్డి



చేర్యాల, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణంలోని పెద్ద చెరువు కట్ట వద్ద వెలసిన మడలేశ్వర స్వామిని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరగగా అందులో భాగమైన కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి నిర్వాహకులు స్వాగతం పలుకగా స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు తుమ్మలపల్లి లీల సంజీవులు, ఆడెపు నరేందర్, మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# విశాలమైన గదులతో మహిళా ఉద్యోగుల వసతి గృహం

**- వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ జిల్లా మేనేజర్ వి.సుధా రాణి**

**- 100 మంది మహిళలకు వసతి అవకాశం**

**- ఏ కోర్సులో నైనా శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు 20% సీట్లు రిజర్వేషన్**

**- ఆసక్తి గల మహిళలు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 25:రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ ప్రక్కన 31 విశాలమైన రూమ్ లతో మహిళా ఉద్యోగుల వసతి గృహం ఏర్పాటు చేశామని, ఆసక్తి గల మహిళలు విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ జిల్లా మేనేజర్ వి.సుధా రాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ/ ప్రైవేటు మహిళా ఉద్యోగులకు, పార్ట్ టైం జాబ్ చేసే మహిళలకు, ఏదైనా కోర్సు నందు శిక్షణ పొందే విద్యార్థులకు భోజనం వసతి సౌకర్యంతో కూడిన 31 విశాలమైన రూమ్ లతో ప్రశాంతమైన వాతావరణంలో తెలంగాణ మహిళ సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల వసతి గృహం మహిళల చే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా ఉద్యోగుల వసతి గృహం నందు 100 మంది మహిళలకు మాత్రమే అవకాశం ఉంటుందని, ఇక్కడ వైఫై మినరల్ వాటర్ సీసీ కెమెరాలతో కూడిన పరిశుభ్రమైన వాతావరణం, భద్రత, విశాలమైన డైనింగ్ హాల్, ప్రత్యేక గదుల సదుపాయము ఉందని అన్నారు. అవివాహిత మహిళలకు, వితంతువులకు చట్టపరంగా విడాకులు తీసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. ఏదైనా కోర్సులో శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు 20% సీట్ల రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, ఈ హాస్టల్ లో అడ్మిషన్ ఫీజ్ 250 రూపాయలు, నెల వారి ఫీజు 3500 ( వసతి, భోజనం కలుపుకుని) ఉంటుందని, ఆసక్తి గలవారు హాస్టల్లో జాయిన్ అయ్యేందుకు సిరిసిల్ల ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ ప్రక్కన ప్రతినిధి సంప్రదించాలని , ఇతర వివరముల కొరకు సెల్ ఫోన్ నెంబర్ 7660022509, 7660022510, 7660022511 లను సంప్రదించాలని మేనేజర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



నవంబర్, 25 గద్వాల్ (తెలంగాణ పత్రిక) జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గం మానపాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 29మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయుడు సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 29మంది ముఖ్యమంత్రి సహాయా నిధికి దరఖాస్తు చేసుకోగా 7లక్షల 62వేల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు అలంపూర్ నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాల సోదరులు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో బహిరంగ చర్చకు రావాలి

**- రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం**

**- మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అందకనే ఎస్సీ వర్గీకరణ కోరుతున్నామ్**

**- టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ**



తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 25 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందరికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయమని దానికి తూట్లు పొడిచేలా మాల సోదరులు వ్యవహరించడం సరికాదని టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన టిఎంఆర్పిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలలో 59 ఉపకులాలు ఉంటే వారికి రిజర్వేషన్లు అందడం లేదని అందుకే వారంతా ఎస్సీ వర్గీకరణ కోరుతున్నారని అన్నారు. అసలు మాల సోదరులు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలని, బహిరంగ చర్చకు వచ్చి సమాధానం ఇవ్వాలన్నారు. మాదిగలు ఎవరికి వ్యతిరేకం కాదని వ్యక్తిగత కక్షలతో మాల సోదరులు వ్యవహరించి ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడడం సరికాదన్నారు. ఒక కుటుంబంలో నలుగురు ఉంటే ఎలా విడిపోతారో అలాగే మాదిగలు విడిపోవాలనుకుంటున్నారని మాదిగలకు మాలలు ఎప్పుడు శత్రువులు కాదన్నారు. ఏ ఒక్కరి వలన ఎస్సీ వర్గీకరణ జరగడం లేదని 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది మాదిగ అమరవీరుల త్యాగ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించడం జరుగుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన మరుక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని హామీ ఇచ్చి నేటి వరకు చేయడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జానయ్యలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల మాదిగల పోరాటమని 25 సంవత్సరాల ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి వెంటనే వర్గీకరణ చేపట్టాలన్నారు. టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు నాయకత్వంలో తమంతా ఎస్సి వర్గీకరణ అమలు చేసేవరకు పోరాడుతామన్నారు. టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రావణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొడ్డు సైదమ్మ, టిఎంఆర్పిఎస్ పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు, టీఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మీసాల శివరామకృష్ణ, టిఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు బొల్లె అశోక్, మండల ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మీసాల గౌతం, గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు సాయి రామ్, పొడపంగి విగ్నేష్, ములకలపల్లి శ్రీను, ములకలపల్లి అంజయ్య, వేదాసు ధనమ్మ, బొడ్డు వెంకటమ్మ, యాతాకుల సంధ్య తదితరులు ఉన్నారు.

# సారథి చైర్ పర్సన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**- గద్దరన్న జీవితం అంతా ప్రజల కోసం అంకితం చేశాడు**

**- ఉద్యమ గొంతుకు పట్టం కట్టిన ప్రభుత్వం**



దుబ్బాక ప్రతినిధి,నవంబర్25(తెలంగాణ పత్రిక): ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచిన తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి.వి.వెన్నెలసోమవారం ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చైర్ పర్సన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ప్రజా యుద్ధ నౌక గద్దరన్నను గుర్తు చేసుకుంటూ గద్దర్ కూతురు వెన్నెలను చైర్ పర్సన్ గా నియమించడం చాలా సంతోషం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బెజుగామలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్కుల శివారెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 25, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్కుల శివారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన బెజుగామ రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ బెజుగామ రైతులు సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తమ గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారని, రైతుల కోరిక మేరకు బెజుగామ గ్రామంలో వడ్లకొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రైతులు సన్న వడ్లు ఎక్కువగా సాగు చేయడం జరిగిందని, సన్న వడ్ల కొనుగోలు కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతూ రైతులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో సన్న వడ్లకు 500 బోనస్ ప్రకటించడం వల్ల రైతులు సన్న వడ్లు సాగు చేయడం జరిగిందని వెంటనే గ్రామంలో ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జూనియర్ కళాశాలను సందర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే



**- సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఎమ్మెల్యే**



దుబ్బాక ప్రతినిధి,నవంబర్25(తెలంగాణ పత్రిక)దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. కళాశాలలోని సమస్యలను ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కళాశాలలో ఆట స్థలం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారంకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది, బిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేంద్రుడి సుడిగాలి పర్యటన



నస్పూర్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక): తెలంగాణలోని ఉమ్మడి అదిలాబాద్ కరీంనగర్ మెదక్ సిద్దిపేట ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం ఉదయం 6 గంటలకు ఇందారం క్రాస్ రోడ్ నుండి సుమారు 100 బైక్లతో తానే స్వయంగా బైక్ నడుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్కే న్యూటెక్ మైన్ సందర్శించి పట్టభద్రులందరినీ కూడా ఎమ్మెల్సీ ఓటు పైన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గు గనుల ప్రధాన సమస్యలైనా సింగరేణిలో ఇన్కమ్ టాక్స్ తగ్గించాలని, ఇంటర్నల్ కార్మికుల అర్హతలను బట్టి సూటబుల్ జాబ్ ఇవ్వాలని, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆర్కే న్యూ టెక్ మైన్ లోపలికి దిగి పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఆల్ ఫోర్స్ జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రెగల్ల ఉపేందర్, జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి, మైదం రామకృష్ణ, ఉట్ల సత్యనారాయణ, అంబాల రాజ్ కుమార్, యూత్ నాయకులు శ్రవణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మాల ధారణం..నియమాలతోరణం...

**-ఏటేటా పెరుగుతున్న అయ్యప్ప భక్తులు..**

**-క్రమబద్ధ జీవనమే**

ఆసక్తికికారణం..సంక్రాంతివరకుఆధ్యాత్మికశోభ.(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తినెల్లికుదురునవంబర్25:అయ్యప్పభక్తులతోదేవాలయాలుకిటకిలడనున్నాయి.భక్తుల శరణు ఘోషతో మారుమోగుతాయి.కార్తీక మాసంనుంచిమొదలైనఅయ్యప్పమాలధారణమకరసంక్రాంతివరకుకొనసాగనుంది.ఆధునికపోకడలసంతరించుకుంటున్నా..స్వామిని చేరే మార్గం కఠినమైనా..భక్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదు. పైగా ఏటేటా పెరుగుతోంది. బీద ధనిక చిన్న పెద్ద కులం మతం నీది నాది వంటి ఎన్నో భావాలున్న సమాజంలో అంతా ఒక్కటేనని చెబుతుంది అయ్యప్ప దీక్ష.కన్నె స్వామి నుంచి గురు స్వామి వరకు..కన్నె స్వామి-మొదటిసారి దీక్ష తీసుకున్న వారు.కత్తిస్వామి- రెండోసారి దీక్ష తీసుకున్న వారు.గంట స్వామి-వరుసగా మూడో సారి దీక్ష తీసుకున్నవారు.గదస్వామి- నాలుగో సారిదీక్షతీసుకున్నవారు.పెరుస్వామిఐదోసారిదీక్షతీసుకున్నవారు.గురు స్వామి-వరుసగాఆరోసారిదీక్షచేపట్టిన వారు. వీరి సమక్షంలో దేవాలయంప్రాంగణంలోతల్లిదండ్రుల ఆశీర్వచనం తీసుకొని మాలలు వేసుకుంటారు.నలుపు దుస్తులు ధరించడం..నల్ల దుస్తులు అయ్యప్ప దీక్ష దర్శనానికి వెళ్లి రావడమే కాదు.. పలు దోషాలకు ఇది నివారణ మార్గంగా భావిస్తారు. ఇందుకోసం నల్లని వస్త్రాలు దోహదం చేస్తాయని నమ్మకం.రెండు నల్లని రంగు లుంగీలు లేదా పైజామాలు,నల్ల రంగు చొక్కాలు తువ్వాలల నే వీరు ధరిస్తారు. చలి నుంచి నల్లని వస్త్రాలు కాపాడతాయనేది ఒక కారణంగా చెప్తారు.నలుపు రంగు దుస్తులు పడని వారు నీలిరంగు వస్త్రాలు ధరిస్తారు.దీక్షాస్వాముల బిక్ష..వీరు భోజనం( భిక్ష) గా సాత్విక మైన ఆహారం తీసుకుంటారు. మధ్యాహ్నం పూట మాత్రమే బిక్ష చేయాలి. సాయంత్రం అల్పాహారం తీసుకోవాలి. పండ్లు మంచిది.స్వయంగా వండుకొని తినటం సాధ్యం కాకపోతే శుచిగా స్త్రీలతో వంట చేయించుకొని భుజించడం రెండో పద్ధతి. కొంతమంది స్వాములు సామూహికంగా కుటీరంగా ఉంటూ అన్ని తామే చేసుకుంటూ ఉంటారు.పడిపూజ..అలంకారప్రాయుడి సన్నిధికి దీక్షాపరులను చేర్చే 18 మెట్లకు చేసే పూజను పడిపూజ అంటారు. దీక్ష కాలంలో స్తోమతను బట్టి ఈ పూజ చేస్తారు. ఈ పూజకు పువ్వులు,పండ్లు ఎక్కువగా వినియోగిస్తారు. ప్రస్తుతం వీటి ఖరీదు చాలా ఎక్కువగా



ఉంది.ఇరుముడి..మండల దీక్ష పూర్తయ్యాక దేవుని సమక్షంలో ఇరుముడి కట్టించుకోవాలి. ఇరుముడి అంటే చిన్న సంచిలో రెండు అర్థలుంటాయి. ఒకదాంట్లో భగవంతుడికి సమర్పించాల్సిన వస్తువులు..మరోదాంట్లోప్రయాణానికిఅవసరమైనపదార్థాలుఉంటాయి.కొబ్బరికాయ,తేనె,కుంకుమ,పసుపు, బియ్యం,పప్పు వంటి మొత్తం 41 పదార్థాలతో ఇరుముడి ఐదున్నర కిలోల వరకు బరువు ఉంటుంది. ఇరుముడిలో ప్రధానమైనది ముద్రకాయ. కొబ్బరి కాయ కన్ను భాగంలో రంధ్రం చేసి నేతితో నింపి లక్కతో మూసివేస్తారు. దీన్ని సాక్షాత్తు శివస్వరూపంగా భక్తులు తలుస్తారు. బంధుమిత్రులు శ్రేయోభిలాషులందరూ స్వాములకు భిక్షను సమర్పిస్తారు. తలపై దుప్పటి మీద ఇరుముడిని పెట్టుకొని,దానిని ఒక చేత్తో పట్టుకొని శరణం అయ్యప్ప అంటూ ఇంట్లో నుంచి స్వాములు శబరిమలైకి బయలుదేరుతారు.పెద్ద పాదం..చిన్న పాదం.శబరిమల యాత్రలో పెద్ద పాదం-చిన్న పాదం కీలకం. చిన్న పాదం వరకు వరకు వాహనాల్లో వెళ్లేందుకు సౌకర్యాలున్నాయి. ఎరిమేళిలో పేట తుళ్ళి



ఆడి ఎరిమేళి ధర్మశాస్త్ర,వావర్ స్వామి దర్శనం చేసుకొని గురు స్వామికి పాదాభివందనం చేసి, అయ్యప్ప స్వాములు వనయాత్ర( పెద్ద పాదం) ప్రారంభిస్తారు.52 కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లాలి. పంపానది నుంచి కన్నిమూల గణపతి స్వామిని దర్శనం చేసుకుని శబరిమలకు చేరుకుంటారు.కేరళలోని పథనంతిట్ట జిల్లా పశ్చిమ కనుమల్లో శబరిమలై క్షేత్రం ఉంది. అక్కడ వెలిసిన అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు కొన్ని ప్రత్యేక సందర్భాలున్నాయి. ముఖ్యంగా మలయాళ వృశ్చిక మాసం.. నవంబర్ 17 నుంచి డిసెంబర్ 26 వరకు మండలం మొదలవుతుంది. కార్తీక మాసం ముందు నుంచే స్వామి దీక్ష తీసుకోవడం ప్రారంభిస్తారు.అప్పటినుంచి భక్తుల జీవనశైలి మారిపోతుంది. తెల్లవారుజామున మేల్కొని, గజగజ వణికించే చలిలో చన్నీటి స్నానం చేస్తూ నలుపు వస్త్రాలను ధరించి, నేలపై పడుకుంటూ, బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ సాగించే దీక్షలోని నియమాలను పాటించడం మామూలు విషయం కాదు. ఇలా మండల కాలం అంటే 41 రోజుల పాటు దీక్షను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.ఎక్కువమంది స్వాములు మండలం,జ్యోతి దర్శనానికి దీక్షను తీసుకుంటారు. ఈ సమయంలో అందరూ ఒక్కటేనని భావిస్తారు. పేరుతో పిలవకుండా.. ఎవరినైనా స్వామి అంటూ సంబోధిస్తారు

**(సేకరణ- కూర్పు జర్నలిస్ట్ పంజాల వాసుదేవ)**

# రాజ్యాంగ పీఠిక కరపత్రాల ఆవిష్కరణ

**- రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి - సమాచార హక్కు రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్**

**కొంరంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 25**:తెలంగాణ పత్రిక కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం బట్టుపల్లి గ్రామంలో జిల్లా పొలిటికల్ కన్వీనర్ వంగారి ప్రవీణ్ ఆధ్వర్యంలో సమాచార హక్కు రక్షణ చట్టం- 2005 ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠిక కరపత్రాలను విడుదల కార్యక్రమం నిర్వహించగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్, జిల్లా సలహాదారులు డాక్టర్ కృష్ణ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ద్వారా ఆమోదం పొందిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారతరాజ్యాంగం ఆమోదం పొంది రేపటితో 74 సంవత్సరాలు అవుతుందన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగా లను క్షుణ్ణంగా అధ్యయనం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. 470 ఆర్టికల్స్, 25 అధ్యాయాలు, 12 షెడ్యూల్స్ తో గల భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందన్నారు. భారతదేశానికి సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర ప్రతిపత్తిని అందించిన ఘనత మన రాజ్యాంగానిదే అన్నారు. భారతీయులందరూ ఏలాంటి విభేదాలు లేకుండా శాంతియుతంగా జీవిస్తున్నారు అంటే రాజ్యంగా ఫలమే అని అన్నారు. భారతదేశంలో గల ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం పైన, రాజ్యాంగ పీఠిక పైన, రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ) ప్రకారం ప్రాథమిక విధుల పైన మరియు చట్టాల పైన, పథకాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామ స్థాయి వరకు భారత రాజ్యాంగం పైన, సహ చట్టం పైన, ఇతర చట్టాల, పథకాల పైన సామాన్య ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సమాచార హక్కు చట్టం కార్యకర్తలపై మరియు సామాజిక కార్యకర్తలపై ఉందని, ప్రతి ఒక్క భారత పౌరుడు



రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ) ప్రకారం ప్రాథమిక విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడు కోవడం వలన ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారని, దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అజిత్, అఖిల్, ఓం, నాగేందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బంకుల్లో 'స్మార్టుగా' మోసాలు

రాంనగర్ : పెట్రోల్ బంకుల్లో రోజురోజుకూ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇటీవల హైదరాబాద్, సూర్యపేట, నల్లగొండ, సిద్దిపేట ప్రాంతాల్లో ఘటనలు వెలుగు చూశాయి. వాహనదారులు అప్రమత్తంగా ఉంటే మోసాల బారినపడకుండా ఉండొచ్చు.. కానీ, ఏమరుపాటుతో మోసపోయే సందర్భాలెన్నో ఉన్నాయి. మోసాలను గుర్తించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తూనికలు, కొలతలశాఖ అధికారులు సూచిస్తున్నారు. బంక్లో పెట్రోల్ కొట్టడం ప్రారంభించగానే 1,2,3 రీడింగ్ కనిపించకుండా నేరుగా 5,6,7,8కు జంప్ అవుతుందట. దీంతో రావాల్సిన పెట్రోల్ కన్నా తకువగా వస్తుంది. మాటల్లో పెట్టి తకువ ఇంధనం నింపి, ఎకువ డబ్బులు వసూలు చేస్తుంటారు. రూ.100 పెట్రోల్ అడిగితే అటెండెంట్ అంతకుముందు కొట్టిన రూ.50రీడింగ్ నుంచి ప్రారంభిస్తాడు.

దీంతో కేవలం రూ.50 ఇంధనాన్ని మాత్రమే పొందుతారు. ఇది షార్ట్ ఫ్యూయలింగ్ మోసం. కార్లలో ఇంధనం నింపుకొనేవారు వాహనం కిందకు దిగరు. దీంతో రీడింగ్ మార్చకుండానే ఫిల్ చేస్తుంటారు. ఎప్పుడు పెట్రోల్ కొట్టించినా కారు దిగి మీటర్ దగ్గరికి వెళ్లి పోయించుకోవాలని సూచిస్తున్నారు. పెట్రోల్ పోసే వ్యక్తి మిషన్ను తరచుగా నిలిపివేస్తుంటే మోసం చేస్తున్నట్టుగానే భావించాలి. మిషన్ వేగంగా పనిచేస్తున్నా ఇంధనం తక్కువగా వచ్చే అవకాశం ఉం టుంది. అనుమానం వస్తే పెట్రోల్ను పరీక్షించాలని బంక్ యజమానులను డిమాండ్ చేయాలి. రూ.100,200,500,1000 ఇలా రౌండ్ఫిగర్గా పెట్రోల్ను పోయించుకోవడంతో సులభంగా మోసం చేస్తారు. వీలైనంత వరకు రౌండ్ఫిగర్గా ఫ్యూయల్



కొట్టించుకోకూడదు. మెషీన్, మీటర్ పూర్తిగా ఆగిన తర్వాతే ట్యాంక్ నుంచి నాజిల్ను బయటికి తీయాలని అటెండెంట్కు ముందుగానే చెప్పాలి. పెట్రోల్ కల్తీ అయినట్టు అనుమానం వస్తే వెంటనే లిట్మస్ పేపర్తో పరీక్షించాలి. వినియోగదారుల రక్షణ చట్టం 1986 ప్రకారం..

బంకు యాజమాన్యం లిట్మస్ పేపర్లను అందుబాటులో ఉంచాలి. లిట్మస్ పేపర్పైకొన్ని చుకల పెట్రోల్ పోస్తే అది పూర్తిగా ఆవిరైన తర్వాత ఎలాంటి మరకలూ కనిపించకపోతే అది స్వచ్ఛమైన పెట్రోల్గా,

మరకలు ఉంటే అది కల్తీ పెట్రోల్గా నిర్ధారించుకోవాలి. పెట్రోల్ బంకుల్లో జరిగే మోసాలపై పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ లేదా సంబంధిత ఆయిల్ కంపెనీ వెబ్సైట్లోనూ ఫిర్యాదు చేయవచ్చు. బంకుల్లో ఉండే కంప్లయింట్ బుక్లోనూ ఫిర్యాదును రిజిస్టర్ చేయవచ్చు. ఆడిట్, తనిఖీల సమయంలో వాటిని సమీక్షిస్తుంటుంది.

# రైతుపై కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు?

-మోర్తాడ్/చందూర్ : ఉమ్మడి జిల్లాలో జోరుగా వరి, సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. అధికార పార్టీ నేతలు, అధికారులు ప్రారంభ ఆర్భాటాలకే పరిమితమవుతున్నారు తప్పితే ఎక్కడా కాంటా వేసిన దాఖలాలు లేవు. కమ్మర్పల్లిలో ఈ నెల 10న సోయా కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో సోయ కొనుగోలు చేస్తామని ప్రకటించారు. కేంద్రాన్ని ప్రారంభించి వారం గడిచినా ఒక్క గింజా కొనలేదు. రైతులు ఉదయమే వెళ్లి పాస్బుక్ జిరాక్స్లను లైన్లో ఉంచారు. మధ్యాహ్నం దాటినా ఎవరూ రాలేదు. దీంతో అధికారుల వద్దకు వెళ్లి ఆరా తీస్తే ఇక్కడ కొనుగోలు చేయబోమని స్పష్టంగా చెప్పారు. సోయాలను వేల్పూర్ మార్కెట్ కమిటీకి తీసుకెళ్లి విక్రయించుకోవాలని చెప్పారు. ఖంగుతిన్న రైతులు.. ఈమాత్రం దానికి ఇక్కడ కొనుగోలు కేంద్రం ఎందుకు ప్రారంభించారని నిలదీశారు. మరోవైపు, వేల్పూర్ మార్కెట్ కమిటీలో విక్రయించిన సోయలు వెనక్కి పంపిస్తుండడంతో రైతులు పునరాలోచనలో పడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు రూ.4,892 మద్దతు ధర దక్కుతుందని భావించిన అన్నదాతలకు నిరాశే మిగిలింది. స్థానికంగా కొనుగోళ్లు లేక, వేల్పూర్కు వెళ్లలేక దళారులకే తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాన్సువాడ డివిజన్లో వరి కోతలు జోరుగా సాగుతున్నాయి. చందూరు తదితర ప్రాంతాల్లో చివరి దశకు చేరుకున్నాయి. కానీ ఇప్పటికీ కొనుగోలు కేం ద్రాల జాడ లేకుండా



పోయింది. వర్షాల ముప్పు పొంచి ఉందన్న వాతావరణ శా ఖ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెం దుతున్నారు. పంట కోతలను ముమ్మ రం చేశారు. అయితే, కొనుగోలు కేంద్రా లు అందుబాటులోకి రాకపోవడంతో దళారులు గ్రామాల్లో వాలిపోతున్నారు. పచ్చి వడ్లు సైతం కొం టామని రైతులను ప్రలోభపెట్టి తక్కువ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఓవైపు మేఘావృతమవుతున్న వాతావరణం, మరోవైపు ధాన్యం సేకరణ ప్రారంభం కాకపోవడంతో దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఏమాత్రం కష్టా లు లేకుండా చూసుకున్నారు.

# తీగలగుట్టపల్లి ఆర్వోబీ పూర్తయ్యేదెన్నడో..?



కరీంనగర్ : కరీంనగర్- మంచిర్యాల రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే పెద్దపల్లి-కరీంనగర్- నిజామాబాద్ రైల్వేలైన్లో కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న కరీంనగర్-తీగలగుట్టపల్లి క్రాసింగ్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి లేక వాహనదారులు ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో కొన్నేండ్లుగా రైళ్ల సంఖ్య భారీగా పెరిగింది.

ఈ క్రమంలో రైలు వచ్చి వెళ్లే సమయంలో క్రాసింగ్ వద్ద గేటు వేస్తుండగా, ఒక్కోసారి రైలు వచ్చి వెళ్లడానికి సుమారు 20 నుంచి 30 నిమిషాలు పడుతుండడంతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. ఇక్కడ ఆర్వోబీ నిర్మించాలని ఏండ్లుగా వాహనదారులు డిమాండ్ చేస్తూ వచ్చినా నెరవేరలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం రైల్వే శాఖకు పలుసార్లు లిఖిత పూర్వకంగా విన్నవించింది. ఆలస్యంగానైనా స్పందించి ఆర్వోబీ నిర్మాణానికి గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. దీని నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామ్యం కావాలని సూచించడంతో అప్పటికప్పుడు తన వంతు వాటా కూడా విడుదల చేసింది. 154 కోట్ల వ్యయంతో నాలుగు వరుసల్లో 750 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పుతో వంతెన పనులు రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. 2023 జూలై 13న అప్పటి రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్కుమార్ కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఆరునెలల పాటు శరవేగంగా కొనసాగగా, అంతలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడం, నిధుల విడుదలలో జాప్యం జరగడంతో పనులు నిలిచాయి. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఆర్వోబీ నిర్మాణంపై అంతగా దృష్టి సారించడం లేదు. గుత్తేదారు, అధికారుల నిర్లక్ష్యంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి. కనీసం పదిశాతం పనులు కూడా పూర్తి కాలేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా ఇటీవల సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని సూచించినా అది జరగలేదు.

# అన్విత... మోసాల పంట..?

హైదరాబాద్: తెలంగాణలో రియల్ భూం కొన్ని కంపెనీలకు కాసుల పంట కురిపిస్తోంది. వివాదాస్పద భూముల్లో పాగా వేయడం, కస్టమర్లకు అంటగట్టి తప్పించుకోవడం షరా మామూలే. కొన్ని కంపెనీలు అయితే ప్రీలాంచ్ పేరుతో డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పేస్తాయి. దీనికి చక్కటి ఉదాహరణ సాహితీ ఇన్ఫ్రా. సామాన్యుల సొంతింటి కలను ఆసరాగా చేసుకుని ప్రీలాంచ్ పేరుతో డబ్బులు వసూలు చేసే కంపెనీలు చాలానే ఉన్నాయి. వాటిలో అన్విత బిల్డర్స్ ఒకటి. తాజాగా ఈ కంపెనీకి సంబంధించిన ఆఫీసులు, ఓనర్ల ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలకు దిగడంతో ఈ కంపెనీ వ్యవహారాలపై చర్చ జరుగుతోంది.అన్విత బిల్డర్స్ కార్యాలయాల్లో ఐటీ అధికారులు సుదీర్ఘ సోదాలు నిర్వహించారు ఐటీ అధికారులు. వచ్చిన ఆదాయానికి చెల్లించిన పన్నులకు మధ్య భారీగా తేడాలు ఉన్నట్టు గుర్తించారు. అంతేకాదు భారీగా పన్ను ఎగవేసినట్టు కూడా తేలింది. అన్విత బిల్డర్స్ కార్యాలయాల్లో భారీగా రికార్డులను సీజ్ చేశారు. జూబ్లీహిల్స్, రాయదుర్గం, చైతన్యపురి, మలక్పేట్, కొల్లూరులోని ఎండీ బొప్పన అచ్యుతరావు, డైరెక్టర్ బొప్పన అనూప్ ఇళ్లు, ఆఫీసుల్లో ఈ సోదాలు చేశారు అధికారులు. సింగపూర్, దుబాయ్లో ఇంటీరియర్ బిజినెస్ ద్వారా భారీగా ఆదాయాన్ని సంపాదించినట్టు గుర్తించారు అధికారులు. అసలు ఈ కంపెనీకి పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయన్న దానిపై యాజమాన్యం, డైరెక్టర్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. మనీలాండరింగ్కు పాల్పడినట్టు కూడా తేల్చినట్టు తెలుస్తోంది. బాచుపల్లి లో భువి రెసిడెన్సీ పేరుతో 2021లో ఓ చిన్న ప్రాజెక్ట్ చేపట్టగా, అది 2023లో పూర్తి చేసింది. తర్వాత కొల్లూరుపై కన్నేసింది. అన్వితా ఇవానా, అన్విత హై9 పేరుతో దశల వారీగా ప్రాజెక్టులు చేపట్టింది. అలాగే అన్విత అమరి, అన్విత కమర్షియల్ పేర్లతో మొత్తం 60 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టింది. ఇవన్నీ నిర్మాణ దశలోనే ఉన్నాయి.